అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:04 సంచిక :367 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 31 -ఆగస్టు - 2025

## అసెంబ్లీ సమావేశాలు రెండ్రోజులే జరుపుతారట!




- అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని విమర్శ
- వరదలపై చర్చకు వస్తే అధికార కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయం చేస్తోందని ఆగ్రహం
- సమావేశాలు 15 రోజుల పాటు నిర్వహించాలని బీఏసీలో కోరామన్న హరీశ్ రావు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై 50శాతం పరిమితి ఎత్తివేత

# కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు

- అసెంబ్లీ కమిటీ హాలులో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమావేశంలో చర్చ

హైదరాబాద్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై జీవో ఇవ్వాలని కేబినెట్? నిర్ణయించింది. పంచాయతీల్లో రిజర్వేషన్లు 50 శాతం పరిమితి ఎత్తివేస్తూ జీవో ఇవ్వాలని మరో నిర్ణయం తీసుకుంది.




గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ జీవో ఇవ్వాలని, ఆ జీవో ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేబినెట్?లో నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ కమిటీ హాలులో సీఎం రేవంత్? రెడ్డి అధ్యక్షతన కేబినెట్? భేటీ జరిగింది. కేబినెట్? భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి, పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. బీసీ రిజర్వేషన్లపై మంత్రివర్గంలో కీలక చర్చ జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి తెలిపారు. రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేస్తూ గతంలోనే గవర్నర్?కు ఆర్డినెన్స్? పంపించామన్నారు. రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో పెట్టి ఆమోదించే అంశంపై చర్చించామని పేర్కొన్నారు. గోశాలలకు సంబంధించి ఒక బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. నేషనల్? హైడ్రాలజీ ప్రాజెక్టు అంశంపై కూడా చర్చించామని చెప్పారు.

## అప్పుడే జూబ్లీహిల్స్ ఎన్నికలకు వెళ్లాలి.. కాంగ్రెస్ సర్కార్‌కు కిషన్ రెడ్డి సూచన




- అక్టోబర్ లేదా నవంబర్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగుతుందని
- ఆరు గ్యారంటీలు అమలు చేశాకే జూబ్లీహిల్స్ ఎన్నికలకు వెళ్లాలని సూచించారు.
- కాంగ్రెస్‌కి బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు.

# 50 ఆయుధాలకే పాక్? తోకముడిచింది'

ఆపరేషన్ సిందూర్ గురించి కీలక విషయాలు తెలిపిన ఎయిర్ చీఫ్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీ

ఢిల్లీ : పాకిస్థాన్ సైనిక లక్ష్యాలపై భారత వైమానిక దళం 50 కంటే తక్కువ ఆయుధాలు ప్రయోగించిందని వైస్? చీఫ్? ఎయిర్? మార్షల్? నర్మదేశ్వర్? తివారీ అన్నారు. దాంతో మే 10 నాటికి యుద్ధం ముగింపు పలకాల్సి వచ్చిందని పేర్కొన్నారు. మే 9, 10 తేదీల మధ్య? పాక్?పై జరిపిన దాడుల్లో భారత వైమానిక దళం పూర్తి అధిపత్యం సాధించగలిగిందని తెలిపారు. ఓ జాతీయ మీడియా సదస్సులో ఆపరేషన్? సిందూర్?కు మిగతా..2లో



# 170 గంటల పాటు భరతనాట్యం

కర్ణాటకలో రిమోనా రికార్డ్?ను బ్రెక్? చేసిన విదుషి దీక్ష

170గంటల పాటు భరతనాట్యం చేస్తూ ప్రపంచ రికార్డ్

ఇటీవల కర్ణాటకకు చెందిన భరతనాట్య కళాకారిణి రెమోనా ఎవీట్ పెరీరా 7 రోజులు వ్యవధిలో 170 గంటల పాటు నృత్యం చేసి ప్రపంచ రికార్డ్?లో స్థానం సంపాదించింది. ఎక్కువ గంటల పాటు నాట్యం చేసి 'గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో చోటు దక్కించుకుంది. తాజాగా ఆ రికార్డ్?ను బ్రెక్? చేసింది మంగళూరుకు చెందిన భరతనాట్య కళాకారిణి విదుషి దీక్ష. 170 గంటలకుపైగా నిరంతరాయంగా భరతనాట్యం చేసి గోల్డెన్ బుక్? ఆఫ్? వరల్డ్?లో చోటు దక్కించింది.

ప్రపంచ రికార్డ్?లో స్థానం సంపాదించిన దీక్షమిగతా..2లో



## చెన్నైలో ఉన్నప్పటి నుంచి కనకరత్నమ్మ గారు ఎంతో ఆప్యాయత చూపేవారు

- ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాతృమూర్తి
- కనకరత్నమ్మ కన్నుమూత
- ఆమె మృతి పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందన
- చెన్నై రోజుల నుంచే ఆ కుటుంబంతో
- తనకు అనుబంధం ఉందని వెల్లడి
- తమ వదిన సురేఖను తల్లిగా
- ఆదర్శంగా పెంచారని కొనియాడిన పవన్
- అల్లు అరవింద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి




## తిరుమలలో త్వరలో మరో భవనం అందుబాటులోకి..

2500 మంది భక్తులకు ఈజీగా వసతి




తిరుమల, ఆగస్టు 30: తిరుమలలో నూతనంగా నిర్మించిన యాత్రికుల వసతి సముదాయం-5 భవనాన్ని అదనపు ఈవో సీహెచ్.వెంకయ్య చౌదరితో కలిసి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు శనివారం పరిశీలించారు. భవనంలోని హాళ్లు, కళ్యాణ కట్ట, మరుగుదొడ్లు, అన్న ప్రసాద వితరణ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అనంతరం చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ అధికారులు అద్భుతంగా ఈ సముదాయాన్ని నిర్మించారని అభినందించారు.

## కుప్పానికి రెండేళ్ల ముందే

# కృష్ణా పుష్కరాలు వచ్చాయి

### ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత తనదని వెల్లడి

- కుప్పం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- రాయలసీమలో కరవు వస్తే పశువుల కోసం రైళ్లలో నీళ్లు తెప్పించి కాపాడుకున్నామని గుర్తు చేశారు.
- కుప్పం నియోజకవర్గానికి భారీగా పెట్టుబడులు రాబోతున్నాయని, వేలమందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తామని మాటిచ్చారు.




అమరావతి : కుప్పం నియోజకవర్గ ప్రజలకు ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయని సీఎం చంద్రబాబు అన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తన జల సంకల్పాన్ని దెబ్బతీయలేరని స్పష్టం చేశారు. హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా కుప్పంలోని పరమసముద్రం చెరువుకు కృష్ణా జలాలు చేరుకున్న సందర్భంగా జలహారతి ఇచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. దేశానికే అన్నదాతగా కృష్ణా, గోదావరి రైతులు తయారయ్యారని, గోదావరి జిల్లాల్లో ఎక్కడికెళ్లినా కాటన్‌దొర విగ్రహాలుంటాయని చెప్పారు.

## బీహార్‌లో రాహుల్ గాంధీకి నిరసన సెగ

- నల్ల జెండాలు చూపినవారికి మిఠాయిలు పంపిణీ
- ప్రధాని మోదీపై వ్యాఖ్యలకు బీజేవైఎం ఆగ్రహం
- ఓట్లు దొంగిలిస్తున్నారంటూ బీజేపీ, ఈసీపై ఆరోపణలు
- 'వోటర్ అధికార్ యాత్ర'లో రాహుల్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన రాజకీయ యాత్రలో ఓ అనూహ్య చర్యతో అందరినీ ఆశ్చర్యపరిచారు. బీహార్‌లో తనకు వ్యతిరేకంగా నల్ల జెండాలతో నిరసన తెలుపుతున్న వారికి ఆయన స్వయంగా మిఠాయిలు అందించారు. బీహార్‌లో 'వోటర్ అధికార్ యాత్ర' నిర్వహిస్తున్న రాహుల్ గాంధీకి భారతీయ జనతా




యువ మోర్చా (బీజేవైఎం) కార్యకర్తల నుంచి నిరసన ఎదురైంది. ఇటీవల రాహుల్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన తల్లిని ఉద్దేశించి కొందరు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ వారు నల్ల జెండాలు ప్రదర్శించారు. అయితే, నిరసనకారుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేయకుండా రాహుల్ గాంధీ వారి వద్దకు మిఠాయిలు పంపించి సానుకూల దృక్పథాన్ని ప్రదర్శించారు. ఈ నిరసనల మధ్యే రాహుల్ గాంధీ తన యాత్రను కొనసాగించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో పాటు ఎన్నికల సంఘం కూడా కలిసి దేశంలో ఓట్లను దొంగిలిస్తున్నాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.

## ట్రంప్ ఆరోగ్యంపై సామాజిక మాధ్యమాల్లో వదంతులు

- 'ట్రంప్ ఈజ్ డెడ్' హ్యాష్‌ట్యాగ్‌తో వేలల్లో పోస్టులు
- ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వ్యాఖ్యలతో పెరిగిన అనుమానాలు
- ట్రంప్ చాలా ఆరోగ్యంగా ఉన్నారని స్పష్టం చేసిన వాన్స్
- సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్న అధ్యక్షుడు ట్రంప్




ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై సామాజిక మాధ్యమాల్లో ఊహాగానాలు వెల్లువెత్తాయి. శనివారం 'ఎక్స్' వేదికగా 'ట్రంప్ ఈజ్ డెడ్' అనే హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లో ఉండటం కలకలం రేపింది.

## ఎస్‌సీవో శిఖరాగ్ర సదస్సు కోసం చైనాకు ప్రధాని మోదీ

- టియాన్జిన్ నగరానికి చేరుకున్న భారత ప్రధాని
- చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ప్రత్యేకంగా భేటీ
- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ చర్చలు జరపనున్న మోదీ
- అమెరికా సుంకాల నేపథ్యంలో పర్యటనకు పెరిగిన ప్రాధాన్యం



ఢిల్లీ : అమెరికాతో వాణిజ్య సంబంధాలు కాస్త బెడిసికొట్టిన కీలక తరుణంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటనకు వెళ్లారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన శనివారం చైనాలోని టియాన్జిన్ నగరానికి చేరుకున్నారు. ఏడేళ్ల విరామం తర్వాత చైనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీకి అక్కడి ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. ఇటీవల భారత్‌పై అమెరికా 50 శాతం మేర వాణిజ్య సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్నందుకు గానూ ఇందులో 25 శాతం సుంకాన్ని విధించింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ చైనా పర్యటనకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఏర్పడింది. మిగతా..2లో

### మొదటి పేజీ తరువాయి

## బీహార్‌లో రాహుల్ గాంధీకి నిరసన సెగ

బీహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా చేపట్టిన ఈ యాత్ర దేశవ్యాప్త ఉద్యమంగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రధానిపై అనుచిత వ్యాఖ్యల వీడియో వైరల్ కావడంతో బీజేపీ తీవ్రంగా స్పందించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై రాహుల్ స్పందిస్తూ, "సత్యం, అహింస గెలుస్తాయి... అసత్యం, హింస నిలబడవు" అని సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది దళితులు, మైనారిటీలు, మహిళలదని, కానీ మోదీ ప్రభుత్వం గెలుపు కోసం ఓట్లను దొంగిలిస్తోందని ఆయన ఆరోపించారు. బీహార్‌లో ఒక్క ఓటు కూడా దొంగతనానికి గురికాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## ఎస్‌సీవో శిఖరాగ్ర సదస్సు కోసం చైనాకు ప్రధాని మోదీ

ప్రపంచ దేశాలన్నీ ఈ పర్యటనను ఆసక్తిగా గమనిస్తున్నాయి. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోదీ ఈ పర్యటన చేపట్టారు. సదస్సు సందర్భంగా ఆయన జీ జిన్‌పింగ్‌తో పాటు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తోనూ విడిగా సమావేశం కానున్నారు. ఇతర దేశాల నేతలతోనూ ప్రధాని చర్చలు జరిపే అవకాశం ఉంది. జపాన్ పర్యటనను ముగించుకున్న వెంటనే ప్రధాని మోదీ నేరుగా చైనాకు బయల్దేరి వెళ్లారు.

## అసెంబ్లీ సమావేశాలు రెండ్రోజులే జరుపుతారట!

హైదరాబాద్: వరదలపై చర్చకు వస్తే అధికార కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయం చేస్తోందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని ఆయన విమర్శించారు. బీఏసీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రెండు రోజులే అసెంబ్లీ నడిపిస్తామని ప్రభుత్వం చెబుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు 15 రోజుల పాటు నిర్వహించాలని బీఏసీలో కోరామని హరీశ్ రావు తెలిపారు. వరద నష్టాలు, ఎరువుల కొరత, గురుకులాల్లో వందకు పైగా మరణాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్సుమెంట్ గురించి అసెంబ్లీలో చర్చించాలని కోరామని ఆయన అన్నారు.

## చెన్నైలో ఉన్నప్పటి నుంచి కనకరత్నమ్మ గారు ఎంతో ఆప్యాయత చూపేవారు

అమరావతి : ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ కుటుంబంలో విషాదం నెలకొంది. ఆయన మాతృమూర్తి, దివంగత ప్రముఖ నటుడు అల్లు రామలింగయ్య అర్ధాంగి అల్లు కనకరత్నమ్మ తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలియగానే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కనకరత్నమ్మ మృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్, అల్లు కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. చెన్నైలో ఉన్నప్పటి నుంచి కనకరత్నమ్మ ఎంతో ఆప్యాయత చూపేవారని ఆయన స్మరించుకున్నారు. ఆమె గొప్ప మాతృమూర్తి అని, తమ వదినమ్మ అయిన సురేఖ గారిని ఎంతో ప్రేమాభిమానాలతో తీర్చిదిద్దారని పవన్ కల్యాణ్ కొనియాడారు. చుట్టూ ఉన్నవారి పట్ల ప్రేమగా మెలగడం సురేఖ గారు తల్లి కనకరత్నమ్మ నుంచే నేర్చుకున్నారని ఆయన పేర్కొన్నారు. కనకరత్నమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ కష్ట సమయంలో అల్లు అరవింద్ గారికి, వారి కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

## ట్రంప్ ఆరోగ్యంపై సామాజిక మాధ్యమాల్లో వదంతులు

ఈ హ్యాష్‌ట్యాగ్‌తో వేలాది పోస్టులు వెలువడటంతో 79 ఏళ్ల ట్రంప్ ఆరోగ్య పరిస్థితిపై జరుగుతున్న ఊహాగానాలకు మరింత ఆజ్యం పోసినట్టయింది. ఈ వదంతులకు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు మరింత బలం చేకూర్చాయి. ఆగస్టు 27న ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, "ఒకవేళ ఏదైనా విషాదం సంభవిస్తే, బాధ్యతలు చేపట్టేందుకు నేను సిద్ధంగా ఉన్నాను" అని అన్నారు. అయితే, అదే సమయంలో అధ్యక్షుడు ట్రంప్ చాలా చురుగ్గా, ఆరోగ్యంగా ఉన్నారని కూడా ఆయన పేర్కొన్నారు. "ట్రంప్ రాత్రింబవళ్లు ఎంతో ఉత్సాహంగా పనిచేస్తారు. ఆయన ఆరోగ్యం చాలా బాగుంది" అని వాన్స్ వివరించారు. అయినప్పటికీ, ఆయన చేసిన "విషాదం" అనే వ్యాఖ్యను పట్టుకుని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం ఊపందుకుంది. కొన్ని నెలలుగా ట్రంప్ ఆరోగ్యంపై వివిధ రకాల వార్తలు వస్తున్నాయి. జూలైలో ఆయన చేతిపై గాయపు మచ్చలు, కాళ్ల వాపులతో కనిపించడం చర్చనీయాంశమైంది. ఇటీవలి కాలంలో మళ్లీ అలాంటి చిత్రాలే బయటకు రావడం, వాటిని మేకప్‌తో కప్పిపుచ్చే ప్రయత్నం చేశారన్న ఆరోపణలు రావడంతో అనుమానాలు బలపడ్డాయి. దీనికితోడు, ఆయన కొంతకాలంగా బహిరంగంగా కనిపించడం లేదనే ప్రచారం కూడా ఈ వదంతులకు కారణమైంది. అయితే, ఈ ప్రచారంలో వాస్తవం లేదని తెలుస్తోంది. ట్రంప్ సామాజిక మాధ్యమాల్లో చురుగ్గానే ఉన్నారు. ఆయన తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో శనివారం తెల్లవారుజామున 3:40 గంటలకు కూడా ఒక పోస్ట్ చేశారు. వాషింగ్టన్ కాలమానం ప్రకారం శుక్రవారం సాయంత్రం 6:40 గంటల సమయానికి ఆయన ఆ పోస్టు పెట్టారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై 50శాతం పరిమితి ఎత్తివేత - కేబినెట్? భేటీలో కీలక నిర్ణయాలు

బీసీ రిజర్వేషన్లపై మంత్రివర్గంలో కీలక చర్చ జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి వెల్లడించారు. రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేస్తూ గతంలోనే గవర్నర్?కు ఆర్డినెన్స్? పంపించామన్నారు. రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో పెట్టి ఆమోదించే అంశంపై చర్చించామని వివరించారు. భవిష్యత్తులో వరదల నియంత్రణం, అప్రమత్తతకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించామన్నారు. 2022-23 రబీ సీజన్? ధాన్యం సేకరణ, మిల్లింగ్?, టెండర్లలో అవకతవకలు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి బియ్యం అప్పగించని మిల్లర్లపై తీసుకునే చర్యలపై కూడా చర్చించామన్నారు. సహకార సంఘాల ఎన్నికలు ఆలస్యం అయ్యాయని అన్నారు. కామారెడ్డి, మెదక్? జిల్లాల్లో భారీ నష్టం : భారీ వర్షాల వల్ల కామారెడ్డి, మెదక్? జిల్లాల్లో భారీ నష్టం జరిగిందని మంత్రి పొంగులేటి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, రహదారుల నష్టం అధికంగా జరిగాయన్నారు. వరద నష్టాన్ని అంచనా వేసి పూర్తి వివరాలతో రావాలని అధికారులకు చెప్పామన్నారు. అధికారుల నివేదిక వచ్చాక ప్రజలకు న్యాయం చేయాలని మంత్రివర్గంలో చర్చించామని మంత్రి పొంగులేటి వివరాలను వెల్లడించారు. గవర్నర్? కోటా ఎమ్మెల్సీలు ఎంపిక : అలాగే గవర్నర్? కోటా ఎమ్మెల్సీల కింద కోదండరామ్, అజారుద్దీన్‌ను ఎంపిక చేయాలని కేబినెట్? నిర్ణయించింది. ఈ మేరకు మంత్రిమండలిలో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో సిఫార్సు చేసిన అమేర్? అలీఖాన్? స్థానంలో అజారుద్దీన్?కు చోటు కల్పించారు.

## అప్పుడే జూబ్లీహిల్స్ ఎన్నికలకు వెళ్లాలి.. కాంగ్రెస్ సర్కార్‌కు కిషన్ రెడ్డి సూచన

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తరహాలోనే రేవంత్ రెడ్డి పాలన సాగుతోందన్నారు. అక్టోబర్ లేదా నవంబర్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగనుందని చెప్పారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.. తప్పకుండా బీజేపీకే అవకాశం ఇవ్వాలని చూస్తున్నారని అన్నారు. బీసీల ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు లేదని అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేశాకే జూబ్లీహిల్స్ ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అసెంబ్లీలో రేపు మా స్టార్ బ్యాట్స్‌మెన్ నువ్వే! మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి మధ్య ఆసక్తికర సంభాషణ అంతకుముందు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కి బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. సీలింగ్ ఎత్తివేతపై అవగాహన లేకుండా ముందుకెళ్తోందని మండిపడ్డారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు పరిగణనలోకి తీసుకోలేదు. హైకోర్టు డెడ్‌లైన్‌తో హడావుడిగా నిర్ణయం తీసుకున్నారని ఎద్దేవా చేశారు. ఇది లీగల్‌గా నిలబడే అవకాశం లేదని రఘునందన్‌రావు అన్నారు.

ఎడారిని తలపిస్తున్న కన్నాపూర్ చెరువు

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు అవగాహన లేదని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శలు చేశారు. ప్రత్యేక జీవోలతో బీసీ రిజర్వేషన్లు సాధ్యం కాదని అన్నారు. లీగల్‌గా వచ్చే అడ్డంకులకు కాంగ్రెస్‌దే బాధ్యత అని చెప్పారు. ముస్లింలను జతచేసి బీసీ రిజర్వేషన్లంటే ఎలా సాధ్యం అని అనుమానం వ్యక్తం చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.


## తిరుమలలో త్వరలో మరో భవనం అందుబాటులోకి.. 2500 మంది భక్తులకు ఈజీగా వసతి

2018లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో బోర్డు ఆమోదం తెలిపిన ఈ ప్రాజెక్టు ద్వారా తిరుమలలో యాత్రికుల వసతి సమస్యకు కొంత మేర ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ప్రస్తుతం తిరుమలలో 45 వేలమందికి మాత్రమే వసతి సౌకర్యాలు ఉన్నాయని, కొత్తగా నిర్మించిన పీఏసీ%-%5లో 2,500 మంది యాత్రికులు సులభంగా వసతి పొందగలరని వివరించారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రానున్న బ్రహ్మోత్సవాల సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ సముదాయాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అదనపు ఈవో సీహెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ.. యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నూతన పీఏసీ భవనంలో అనేక ఆధునిక మార్పులు చేశామని పేర్కొన్నారు. 2,500 మందికి వసతి సౌకర్యం కల్పించినప్పటికీ, అవసరమైతే మరో 1,000 మంది యాత్రికులను కూడా సర్దుబాటు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. చంటి పిల్లల తల్లుల కోసం ప్రత్యేకంగా మిల్క్ ఫీడింగ్ గది ఏర్పాటు చేశామని చెప్పారు.

# కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి

### మొదటి పేజీ తరువాయి

కాటన్‌దొరను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటారంటే ఆయన చేసిన సేవనే కారణమని అన్నారు. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు మిగులు జలాలు రాయలసీమకు తరలించాలని సంకల్పించారని, రాయలసీమలో కరవు వస్తే పశువుల కోసం రైలులో నీళ్లు తెప్పించి కాపాడుకున్నామని గుర్తు చేశారు. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ ఎన్డీయే అని, సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసిన పార్టీ ఎన్డీయే అని తెలిపారు.



### కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి: సీఎం చంద్రబాబు

వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా: తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఇస్తున్నామని, మెగా డీఎస్సీ ద్వారా యువతకు ఉద్యోగాలిచ్చి మాట నిలబెట్టుకుంటున్నామని చంద్రబాబు తెలిపారు. ఈ ప్రభుత్వం అందరి ప్రభుత్వమన్న సీఎం, ప్రతిఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కుప్పం నియోజకవర్గానికి భారీగా పెట్టుబడులు రాబోతున్నాయని, వేలమందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తామని మాటిచ్చారు. తాను ఏ పని చేయాలన్నా వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తానన్న సీఎం, పవిత్రమైన సంకల్పం ఉంటే జయప్రదమవుతుందని చెప్పారు. రాయలసీమను రతనాలసీమగా చేసే బాధ్యత తనదని ముందే చెప్పానని, 2014-2019లో రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.12,500 కోట్లు ఖర్చుపెట్టామని అన్నారు. వైఎస్సార్సీపీ పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు ఖర్చుపెట్టారని, గేట్లతో సెట్టింగ్‌లు వేసి నీళు కూడా బయటనుంచి తీసుకొచ్చి నాటకాలాడిన ఘటనలు చూశామని ఎద్దేవా చేశారు. విమానం ఎక్కేలోపే నీళ్లన్నీ ఇంకిపోయిన పరిస్థితులను చూశామని, అసత్యాలు చెప్పడంలో వైఎస్సార్సీపీ దిట్ట అని మండిపడ్డారు. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఎన్డీయే పని అని, నీళ్లు వచ్చేసరికి వైఎస్సార్సీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారమని ధ్వజమెత్తారు. నీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం: ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత తనదని, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. కుప్పంలో 520 చెరువులు ఉన్నాయని, గొలుసుకట్టు చెరువులు ఉన్నాయని పేర్కొన్నారు. చెక్‌డ్యామ్‌ల ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉందన్న చంద్రబాబు, నీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం అని, చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధ్యమని అన్నారు. కృష్ణా జలాలు 730 కిలోమీటర్లు తీసుకొచ్చిన ఘనత టీడీపీది అని, ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ తెలుగుదేశం అని పేర్కొన్నారు. హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల 6 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుందని, 33 లక్షలమందికి తాగునీరు అందుబాటులో ఉంటుందని చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలకు కూడా నీళ్లొస్తాయని, ఫేజ్-1 కింద 2 లక్షల ఎకరాలకు, ఫేజ్-2 కింద 4 లక్షల ఎకరాలకు నీరందుతోందన్నారు. కర్నూలులో కృష్ణగిరి, పత్తికొండ రిజర్వాయర్లకు, అనంతపురంలో జీడిపల్లి రిజర్వాయర్‌కు, పెన్నాఅహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు నీళ్లు నింపామని గుర్తు చేశారు. ఇవాళ కుప్పానికి నీళ్లొచ్చాయన్న సీఎం, రాబోయే ఏడాదికి హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. నీళ్లు సద్వినియోగం చేసుకోవాలి : రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలిగితే నా జన్మ సార్థకమవుతుందని, పోలవరం - బనకచర్ల పూర్తయి వంశధార నుంచి పెన్నా నది వరకు అనుసంధానం చేయగలిగితే కరవనేదే ఉండదని పేర్కొన్నారు. నదుల అనుసంధానం ఉపయోగాన్ని తెలంగాణ నేతలు తెలుసుకోవాలన్న సీఎం, నీళ్లు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ నేతలకు సూచిస్తున్నానని చెప్పారు. నీళ్లు ఉన్నప్పుడు తెలియదని, అవి లేనప్పుడే వాటి విలువ తెలుస్తుందని అన్నారు. జలాశయాల్లో నీటి నిల్వ ఎంత ముఖ్యమో, భూమినే జలాశయంగా తయారు చేసుకోవడం అంతకంటే ముఖ్యమని వెల్లడించారు. పరమసముద్రం నిండు సముద్రంగా కనిపిస్తోంది: ఒక యజ్ఞం ద్వారా అభివృద్ధి కోసం ముందుకెళ్తున్నామన్న చంద్రబాబు, అభివృద్ధి యజ్ఞాన్ని భగ్నం చేయడానికి అన్నివిధాలా ప్రయత్నిస్తున్నారని, మీకు చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడండని సవాల్ విసిరారు. వైఎస్సార్సీపీ ఒక విషవృక్షంగా తయారైందన్న చంద్రబాబు, మనం ఏ మంచి పని చేస్తున్నా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. పరమసముద్రం నిండు సముద్రంగా కనిపిస్తోందని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తన సంకల్పాన్ని దెబ్బతీయలేరని చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమ అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేసుకున్నామని, హంద్రీనీవా, గాలేరు-నగరి పూర్తి చేసి అన్ని రిజర్వాయర్లకు నీళ్లిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ప్రశాంతమైన కుప్పంలో రప్పారప్పా రాజకీయాలు చేయాలని చూశారన్న చంద్రబాబు, ఇలాంటి రాజకీయాలు చేయాలనుకుంటే ప్రజలు ఎప్పటికీ క్షమించరని హెచ్చరించారు. పులివెందుల, ఒంటిమిట్టలో ఏమైందో అందరూ చూశారని, రాజకీయం అంటే సేవాభావం ఉండాలని, రౌడీయిజం కాదని హితవు పలికారు.

# 50 ఆయుధాలకే పాక్? తోకముడిచింది'

### మొదటి పేజీ తరువాయి

సంబంధించి సరికొత్త విషయాలను ఆయన పంచుకున్నారు. ఆపరేషన్? సిందూర్? సమయంలో కీలక పాత్ర పోషించిన సీనియర్? ఐఏఎఫ్? అధికారి నర్మదేశ్వర్? తివారీ పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన పరిణామాల గురించి వివరించారు. అత్యంత కచ్చితత్వంతో పాకిస్థాన్?లోని ఉగ్రస్థావరాలపై భారత వైమానిక దళాలు విరుచుకుపడ్డాయని ఆయన తెలిపారు. దీంతో దాయాది దేశం కాళ్లబేరానికి వచ్చిందన్నారు. అందుకు భారత వైమానిక దళం 50 కంటే తక్కువ ఆయుధాలనే ప్రయోగించిందని వెల్లడించారు.

### 'ఆపరేషన్? సిందూర్?తో పాక్?కు? గట్టి సందేశం పంపాం'

యుద్ధాన్ని ప్రారంభించడం సులభమే కాని ముగించడం అంత సులువైన పని కాదని ఎయిర్ చీఫ్? నర్మదేశ్వర్? తివారీ తెలిపారు. యుద్ధాన్ని దృష్టిలో పెట్టుకొని బలగాలను సంసిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలోనైనా ఎదుర్కొనేలా ప్రణాళికలు రచించామని తెలిపారు. ఆపరేషన్? సమయంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలు పాక్? లక్ష్యాలను 1971 యుద్ధంలో కూడా ఛేదించలేదని అన్నారు. తాము ప్రతి ఆయుధాన్ని లెక్కించామని, అది తమ ప్రణాళికదారుల సామర్థ్యాన్ని తెలుపుతోందని వివరించారు. ఆపరేషన్? సిందూర్?తో పాక్?కు? గట్టి సందేశం పంపామని అన్నారు. ఈ ఆపరేషన్?లో హతమైన ఉగ్రవాదులకు ప్రభుత్వం అంత్యక్రియలు నిర్వహించిన దృశ్యాలను ఈ సందర్భంగా ఆయన ప్రదర్శించారు. పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడికి బదులుగా ఏప్రిల్? 29న ఉగ్ర స్థావరాలను షార్ట్?లిస్ట్? చేసుకున్నామని తెలిపారు. కాగా ఏప్రిల్? 22న పహల్గాం?లో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి భారత్? భగ్గుమంది. ప్రతిస్పందనగా పాక్? నియంత్రణలో ఉన్న ఉగ్రస్థావరాలే లక్ష్యంగా విరుచుకుపడింది. మే 7న ప్రారంభించిన వైమానిక దాడులకు ఆపరేషన్? సిందూర్ అని నామకరణం చేసింది. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ దాడులు తీవ్ర ఘర్షణలకు దారితీశాయి. మే 10న సైనిక చర్యలు ఆపడంపై ఒక అవగాహన ఒప్పందంతో కాల్పుల విరమణ జరిగింది. సుదూర ప్రాంతాల్లో ఉన్న లక్ష్యాలను ఛేదించడంలో భారత వైమానిక దళం? అత్యంత కచ్చితత్వం ప్రదర్శించిందన్నారు. శత్రు లక్ష్యాలను ఛేదించడానికి ఇటువంటి దీర్ఘ- శ్రేణి మిస్సైళ్లను ఉపయోగించడం



ప్రమాదకరమని, కానీ ఇండియన్? ఎయిర్?ఫోర్స్? ఈ మిషన్?ను పరిపూర్ణతతో అమలు చేసిందని ఆయన తెలిపారు. ఈ మిషన్?ను అమలు చేసిన వారు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. ఈ విజయం వెనుక చాలా మంది శ్రమ ఉందని తెలిపారు. అయితే ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై భారత్? దాడులు నిర్వహించిన తర్వాత పరిస్థితిని తీవ్రతరం చేయకూడదని భారత్? పాక్?కు తెలియజేసింది. కానీ పాక్? సైన్యం భారత్?పై ప్రతీకార దాడులు చేయడంతో? దాయాది దేశానికి భారత్ గట్టిగా బదులిచ్చింది.

# 170 గంటల పాటు భరతనాట్యం

### మొదటి పేజీ తరువాయి

విదుషి దీక్ష ఆగస్టు 21 మధ్యాహ్నం 3:30 గంటలకు నాట్యం చేయడం ప్రారంభించింది. తొమ్మిది రోజుల్లో 216 గంటల పాటు నాట్యం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఆగస్టు 28 సాయంత్రం 5:30గంటలకు 170 గంటలు మార్క్?ను దాటిందని నిర్వాహకులు తెలిపారు. మణిపాల్?కు చెందిన రత్న సంజీవ కళామండలి ఆధ్వర్యంలో ఆగస్టు 30వ తేదీ వరకు 216 గంటల పాటు నిరంతరాయంగా నృత్యం చేయనుంది విదుషి దీక్ష.

### 170గంటల పూర్తి చేసిన విదుషి దీక్ష భరతనాట్యం చేస్తున్న విదుషి దీక్ష

విదుషి దీక్ష అసాధారణ ప్రతిభను, పట్టుదలను గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్? ఆసియా హెడ్ డాక్టర్ మనీశ్ విష్ణోయ్ అభినందించారు. ఓ చిన్న గ్రామం, సాధారణ కుటుంబం నుంచి వచ్చిన అమ్మాయి గొప్ప ఘనతను సాధించిందని తెలిపారు. పట్టుదలతో ప్రపంచ రికార్డ్?లో చోటు సంపాదించి చరిత్ర సృష్టించిందని అన్నారు. 170 గంటల రికార్డును బ్రేక్ చేసిన దీక్ష ఇప్పుడు 216 గంటల లక్ష్యం దిశగా నృత్యాన్ని కొనసాగిస్తోందన్నారు.



### నిరంతరాయంగా భరతనాట్యం చేస్తున్న దీక్ష రెమోనా ఎవెట్ గోల్డెన్ బుక్ రికార్డ్

ఇటీవల రెమోనా ఎవెట్ పెరీరా కూడా 170 గంటల పాటు నిరంతరాయంగా భరతనాట్యం ప్రదర్శించడం ద్వారా చరిత్ర సృష్టించింది. ఆమె మంగళూరులోని సెయింట్ అలోసియస్ విశ్వవిద్యాలయంలో బీఏ చివరి సంవత్సరం చదువుతోంది. ఈ భరతనాట్య ప్రదర్శనను 2025 జులై 21న ఉదయం 10.30 గంటలకు సెయింట్ అలోసియస్ కళాశాలలోని రాబర్ట్ సెక్వేరా ఆడిటోరియంలో గణేశుడి స్తుతితో ప్రారంభించింది. జులై 28న మధ్యాహ్నం 12 గంటలకు దుర్గాదేవి స్తుతితో ముగించింది. ఈ ఏడు రోజుల్లో రెమోనా ప్రతి మూడు గంటలకొకసారి 15 నిమిషాల విరామం తీసుకునేది. ఈ విరామ సమయంలో భోజనం చేసేది. అయితే, రెమోనా తల్లి గ్లాడిస్ పెరీరా ఏడు రోజుల పాటు తన కూతురికి అండగా ఉంటూ మద్దతు ఇచ్చింది. ఈ రికార్డును బద్దలు కొట్టడానికి రెమోనా రెండేళ్లు సిద్ధమైంది. రోజూ ఉదయం 6 నుంచి 7.30 గంటల వరకు, అలాగే సాయంత్రం 6- రాత్రి 9 గంటల వరకు రోజుకు 5-6 గంటలు సాధన చేసింది. అంతకుముందు 2023లో మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన 16 ఏళ్ల శ్రుష్టి సుధీర్ జగ్?పత్ 127 గంటల పాటు కథక్ నృత్యం చేసి ఈ ప్రపంచ రికార్డు నమోదు చేశారు. ఈ రికార్డును రెమోనా బద్దలు కొట్టింది. తాజాగా విదుషి దీక్ష ఆ రికార్డ్ బ్రేక్ చేసింది.

# వరదనూ వదలని బురద రాజకీయం

2023, జూలై నెల. తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వరంగల్‌లోనూ వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. అదే నెల 26వ తేదీ అర్ధరాత్రి. మేఘ విస్ఫోటనం జరిగింది. మొగులు పగిలింది. ఏడాదిపాటు కురవాల్సిన వాన ఆ ఒక్క రాత్రే ఆకాశానికి చిల్లులు పడినట్టుగా కురిసింది. మోరంచ వాగు ఉగ్రరూపం దాల్చింది. అర్ధరాత్రి పల్లె గాఢ నిద్రలో ఉండగా, పక్కనే ఉన్న మోరంచపల్లి మీద మోరంచ వాగు విరుచుకుపడింది. క్షణాల్లోనే ఊరిని వరద ముంచెత్తింది. ఇంట్లోకి జొరబడి మంచాలను ముద్దాడితే కానీ, వారికి తెలియలేదు మోరంచ మహోగ్రరూపం. తేరుకున్న ఆ గ్రామ ప్రజలు వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చారు. చూస్తుండగానే మోరంచ అందర్నీ తనలో కలిపేసుకుంటున్నది. విషయం తెలుసుకున్న అధికార యంత్రాంగం ఆ ఊరికి చేరుకున్నది. కానీ, ఆ వరద ఉధృతిలో ముందుకు వెళ్లలేని పరిస్థితి. హుటాహుటిన రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం చేరవేశారు. అత్యవసర పరిస్థితిని తెలుసుకున్న కేసీఆర్ రాత్రికిరాత్రే పదుల సంఖ్యలో బోట్లు, రెండు హెలికాప్టర్లను అక్కడికి పంపించారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర, అప్పటి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాలను అప్రమత్తం చేశారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక పోలీసులను ఆగమేఘాలపై అక్కడికి పంపించారు. ప్రాణాలకు తెగించి మరీ వరదలో కొట్టుకుపోతున్న, నీళ్లల్లో చిక్కుకున్న, చెట్టు, పుట్టలను పట్టుకొని వేలాడుతున్న వెయ్యి మందికి పైగా ప్రజలను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. వారందరినీ పునరావాస కేంద్రాలకు తరలించారు. అక్కడే వారికి మూడు పూటలా భోజనం ఏర్పాటు చేయించారు. మరుసటి రోజు ఉదయం వరద ఉధృతి తగ్గాక జిల్లా మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ అక్కడే మకాం వేశారు. కొట్టుకుపోయిన రోడ్లను 48 గంటల్లోగా బాగు చేసి రాకపోకలకు మార్గం సుగమం చేశారు. కరెంట్ స్తంభాలను నిలబెట్టి విద్యుత్తు సరఫరా పునరుద్ధరించారు. ఫైరింజన్లు తెప్పించి ఇండ్లల్లో పేరుకుపోయిన బురదను శుభ్రం చేయించారు. ఆ తర్వాత ప్రభుత్వం తరఫున ప్రతి ఇంటికి రూ.10 వేల తక్షణ సాయాన్ని కేసీఆర్ సర్కార్ అందించింది. ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, మూడు



నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, బట్టలు, ఇతర వసతులు కల్పించి సొంతిళ్లకు పంపించింది. వైద్య శిబిరం ఏర్పాటు చేసి, అందరికీ వైద్యం అందించింది. ఇదీ నాడు వరదలు వచ్చినప్పుడు కేసీఆర్ సర్కార్ స్పందించిన తీరు. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ ఏం చేస్తున్నది? గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలు నీటమునిగాయి. మరీ ముఖ్యంగా ఉత్తర తెలంగాణ అతలాకుతలమవుతున్నది. కామారెడ్డి, మెదక్,సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలు గజగజ వణుకుతున్నాయి. జిల్లాలు జిల్లాలే నీటమునిగాయి. రోడ్లు కొట్టుకుపోయాయి. వంతెనలు తెగిపోయాయి. ఎక్కడికక్కడ రాకపోకలు నిలిచిపోయాయి. కామారెడ్డిలో మొదటి అంతస్తు వరకు వరద ముంచెత్తింది. ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ గడిపారు. నీరోను మించిపోయిన సీఎం రేవంత్‌రెడ్డికి ఇవేమీ పట్టవు. జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లోనే కాలక్షేపం చేసిన ఆయన ప్రజలను వరదకు వదిలేశారు. చస్తే చావండి అన్నట్టుగా వ్యవహరించారు. రాష్ట్రంలో గత వారం రోజులనుంచి వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయి. కానీ, మతిలేని సర్కార్ మొద్దు నిద్ర వీడలేదు. కనీసం ఒక్కసారైనా సమీక్షించలేదు. 2 కిలోమీటర్ల దూరానికి కూడా హెలికాప్టర్లు వాడే ప్రజాప్రభుత్వంలోని మంత్రులకు వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు మాత్రం హెలికాప్టర్లు దొరకలేదు. హెలికాప్టర్లు సమయానికి అందుబాటులో ఉంచి ఉంటే నలుగురి నిండు ప్రాణాలు బలయ్యేవి కావు. మరో ఆరుగురు గల్లంతయ్యేవారు కాదు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు మూటలు ముట్టజెప్పే 'ముఖ్య'నేత ఈ సారి ఏకంగా రాష్ట్ర సర్కారు వాడే హెలికాప్టర్‌ను బీహార్ ఎన్నికల కోసం వాళ్ల కాళ్ల కాడ పెట్టారు. అందుకే రాష్ట్రంలో వరద బాధితులను రక్షించేందుకు గాలిమోటరు గాల్లో ఎగరలేదు. రాష్ట్రం వరదల్లో మునుగుతుం టే, ముఖ్యమంత్రికి మాత్రం కమీషన్ల మూసీ సుం దరీకరణపై మనసు మళ్లింది. స్పోర్ట్స్ పాలసీ ముద్దయ్యింది. నెల రోజుల క్రితం కూడా హైదరాబాద్ ను వరద ముంచెత్తుతుంటే, ప్రక్షాళన పేరిట మూ సీలోనే ఆయన మునిగితేలిన విషయం తెలిసిందే. వరదలో మునిగిన ప్రాంతాలను సీఎం మాత్రమే కాదు, కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా పట్టించుకోలేదు. ఏ ఒక్కరూ ఆ ప్రాంతాల దరిదాపుల్లోకి పోలేదు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదు. వరద ముంపు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించలేదు. ఇలా అన్నింటా ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. కానీ, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కేటీఆర్ మాత్రం తన బాధ్యతను మర్చిపోలేదు. వరదల సమయంలో ఎలా వ్యవహరించాలో, ఏ విధంగా బాధితులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చాలో తెలిసిన ఆయన మరోసారి ప్రజలు ఆదుకున్నారు. వరద గురించి తెలుసుకున్న ఆయన వెంటనే బీఆర్ఎస్ శ్రేణులను అప్రమత్తం చేశారు. సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆయన కూడా స్వయంగా సిరిసిల్ల జిల్లాతో పాటు వివిధ ముంపు ప్రాంతాలను సందర్శించారు. బాధితులను పరామర్శించారు. వరద మిగిల్చిన నష్టాన్ని ప్రభుత్వానికి తెలిసేలా చేశారు. గతంలో వర్షాలకు గోదావరి తీవ్ర ఉగ్రరూపం దాల్చడంతో చెన్నూరు దగ్గర ఇద్దరు వ్యక్తులు వరదలో ఇరుకున్న విషయం తెలుసుకున్న నాటి చెన్నూరు శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ వెంటనే స్పందించి, ఆర్మీ హెలికాప్టర్‌ను తెప్పించి వారిని కాపాడారు. గతంలో ఎప్పుడూ వర్ష సూచన ఉన్న కూడా హైదరాబాద్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి స్వయంగా అర్ధరాత్రి వరకు పరిస్థితిని సమీక్షించే వారు. దానికి ప్రత్యక్ష సాక్షిని నేనే. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు మనోధైర్యం

## నష్టపోయిన రైతుల కు ఆదుకోవాలని తాసిల్దార్ కు వినతి



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని శనివారం పెద్ద శంకరంపేట్ మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.. భారీ వర్షానికి మండల పరిధిలో ఆయా గ్రామాలలో కూలిన ఇంళ్లకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని పేర్కొన్నారు. భారీ వర్షానికి చెడిపోయిన రహదారులను వెంటనే మరమ్మతులు చేయించాలని.. కల్వర్టుల మరమ్మతులు కూడా చేపట్టాలని పేర్కొన్నారు.. వర్షాలకు నష్టపోయిన వారందరిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు సుధాకర్ భూషణం. రాజమళ్ళ సాయిలు కృష్ణ అనిల్ రాజు సాయిలు ఆయా గ్రామాల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పంచమ సిద్ధి లింగేశ్వర స్వామి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత కృష్ణ :** మహా తపస్వి పేద ప్రజల ఆర్యాధ దైవం శ్రీ పంచమ సిద్ధి లింగేశ్వర స్వామి విరక్త మఠం నెరడగం స్వామి వారి 35 వ జన్మదిన వేడుకలను కృష్ణా మండలంలోని ప్రభుత్వం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు అనంతరం కృష్ణా మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ పంచమ సిద్ధి లింగేశ్వర స్వామి ఎంతో మంది పేద విద్యార్థులు వారి మఠంలో విద్యను అందిస్తున్నారని అలాగే నిత్యం అన్నదాన కార్ర్యమాన్ని ఏర్పాటుతో పాటు పేద ప్రజల ఆరాధ్య దైవంగా భావించే పంచమ సిద్ధి లింగేశ్వర స్వామి జన్మదిన వేడుకలను జరుపుకుంటునందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు అనంతరం విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి విద్యార్థులకు జ్ఞాపకార్థం నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కృష్ణా మాజీ సర్పంచ్ మహాదేవప్ప విరేష్ మల్లారెడ్డి రాజు నాగరాజ్ బలప్ప భీమ్ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

## విఘ్నాలు తొలగించే సిద్ధి వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### 32వ వార్డు మాజీ కౌన్సిలర్ జహీర్‌జి





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** గణనాథుడు ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని 32వ వార్డు మాజీ కౌన్సిలర్ జహీర్ అన్నారు. శనివారం 32వ వార్డుల్లో రాక్ స్టార్ యూత్ కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు. విఘ్నాలు తొలగించే విగ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. కోరిన కోరికలు తీర్చే గణపతి, విజ్ఞాతిపతి అయినా ఆ లంబోదరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో పకృతి వైపరీత్యాలు తొలగి సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగరాజు, జె నాగరాజు, అహ్మద్ అలీ, రమేష్, గిరి, సాయి, చక్రి , కాజా, విగ్రహదాత వాయిలా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### కోడి శివ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి అని 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోడి శివ అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణం 25వ వార్డులో వినాయకుని విగ్రహం వద్ద రాడికల్స్ యూత్ ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని, ఐక్యత, భక్తి శ్రద్ధలతో నవరాత్రి వేడుకలు జరుపుకోవాలని అన్నారు. విఘ్నేశ్వరుడు అన్నివేళలా మనల్ని కాపాడాలని, విజయానికి మార్గం చూపాలని ప్రార్థించారు. పండుగ వేళ ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి అని ఆశాభావం వ్యక్తం చేశారు. వినాయకుడి పూజలు మన జీవితాల్లో శాంతిని, ఆనందాన్ని తీసుకురావాలి, ప్రతి ఇంట్లో ప్రేమ, ఐక్యత చిగురించాలన్నారు. ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యం, ఆయుష్షుతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాడికల్స్ యూత్ కమిటీ సభ్యులు పెండ్యాల పని కుమార్ ముదిరాజ్, శబరి, ప్రశాంత్, నరేష్, పవన్, కళ్యాణ్, మహేష్, విజయ్, కోడి నరసమ్మ, వెంకమ్మ, శ్వేత, సంధ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావుని కలిసిన జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల!!



**అక్షర విజేత ,శివంపేట :** భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు గారిని బీజేపీ మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల హైదరాబాద్ లో కలిశారు. అనంతరం అశోక్ సాదుల మాట్లాడుతూ ,మెదక్ జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కు మెదక్ ఎంపీ రఘునందన్ రావు కు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేసేందుకు నీవంతు కృషి చేయాలని, అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గెలిచి భారతీయ జనతాపార్టీ జెండాను ఎగరవేయాలని అశోక సాదుల కు విజ్ఞప్తి చేశారు.

# మౌలిక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### సిపిఎం కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పట్టణంలో మౌలిక సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా వైఫల్యం చెందారని సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాస్ సాయికుమార్ విమర్శించారు. శనివారం సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏడవ వార్డులో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు రోజురోజుకు పేరుకు పోతున్నాయి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలన్నారు. పట్టణంలోని ఉన్న భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఇవ్వాలన్నారు. రాజకీయాలకతీతంగా పట్టణ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. సూర్యాపేట పట్టణంలోని వన్ టౌన్ పరిధిలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే అర్హులైన పేదలకు పంచి పెట్టాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో రోడ్లను విచ్చరివిడిగా తవ్వారని వాటిపై వెంటనే సిసి రోడ్లు నిర్మించాలన్నారు. శాస్త్రీయ పద్ధతులలో వార్డుల విభజన జరిపి మున్సిపాలిటీలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు సిపిఎం శాఖ కార్యదర్శి రాచూరి జానకి రాములు, సహాయ కార్యదర్శి దున్న ప్రమోద్, నాయకులు రాచూరి భవాని, గోపాల్ రావు, చౌగాని లక్ష్మయ్య, సోమ గాని బాలాజీ, కావలి శ్రీను, రాచూరి నర్సయ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే యూరియా సరఫరా చేసి రైతులను అదుకోవాలి

### మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసి అదుకోవాలని మేడిపల్లి సహకారసంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ యూరియా కోసం రైతులు రోజు సహకార సంఘం కార్యాలయం చుట్టు తిరిగుతున్నారని అన్నారు. వచ్చిన యూరియా గంటలోపె అయి పోతుందన్నారు. యారియా కోసం వచ్చిన రైతులు గత్యతరం లేక వేనుదిరిగి పోతున్నారని పెర్కోన్నారు. రైతులందరికి సరిపడా యూరియాను సరఫరా చేయాలన్నారు. రైతులు లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి పత్తి, వరి తదితర వంటలను వేశారు. సిజన్లో యూరియా వేయక పోతే రైతు నష్టపోయే అవకాశం ఉంది దీనిని అర్థం చేసుకోని ప్రభుత్వం రైతులకు సరివడా యూరియాను సరఫరా చేయాలన్నారు. కోరత లేకుండా చూడాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసుల సహాయంతో వీర్యాన్ని పంపిణీ చేయాల్సిన పరిస్థితి నెలకొన్నారు. ప్రభుత్వం రైతులకు న్యాయం చేయడంలో విఫలమైందనే విమర్శలు వినవస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో యూరియా సరఫరా చేయడంలో విఫలమయ్యారని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులకు సరిపడ యూరియా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు ప్రభుత్వంపై తిరగబడే పరిస్థితి నెలకొంటుందని తెలిపారు.



# లంబాడీలపై ముఖ్యమంత్రి కపట ప్రేమ..

### లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే హక్కు ఎవరికీ లేదు

### కలిసిమెలిసి అన్నదమ్ములుగా ఉన్న గిరిజనుల మధ్య చిచ్చు పెడితే సహించేది లేదు... సేవాలాల్ సేన

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సేవాలాల్ వెంకన్న నాయక్ డిమాండ్



**అక్షరవిజేత మహబూబాబాద్ :** మానుకోట జిల్లా కేంద్రంలో ఓసి క్లబ్లో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సేవాలాల్ సేన విలేకరుల సమావేశంలో సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సేవాలాల్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ 1976లో సక్రమమైన మార్గంలోనే రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 ద్వారా షెడ్యూల్ ట్రైబ్ జాబితాలో బంజారా లంబాడాలను చేర్చడం జరిగిందని దీనిని కావాలని రాజకీయ స్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,మాజీ ఎంపీ సోయం బాబురావు అలాగే లంబాడీల పై కపట ప్రేమ చూపిస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఉసిగొలిపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా చొరవ తీసుకొని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కావాలని వీరితోని హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగింది. ఈ పిటిషన్ను తోసిపుచ్చడంతో వీరు సుప్రీంకోర్టుకి ఆపీలు చేయడం జరిగింది. సుప్రీంకోర్టు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు ఇచ్చింది నేను అడుగుతున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి లగచర్లలో లంబాడీలు లడాయికి దిగినప్పటి నుంచి అప్పటినుంచి లంబాడీలపై కక్ష కట్టినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రపూరితంగానే ఈ విధమైనటువంటి చర్యలు చేపడుతున్నారని,వెంటనే మానుకోకపోతే లంబాడీల సత్తా ఏంటో చూపిస్తామని సేవాలాల్ సేనగా డిమాండ్ చేస్తా ఉన్నాం. ఖబర్దార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లంబాడీలపై మీకున్న ప్రేమ ఏంటో ఈ సమాజానికి అర్థమవుతుంది. అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి ఉన్నటువంటి గిరిజనుల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఇట్టి విషయాన్ని లంబాడి జాతిలో పుట్టిన జాతి రిజర్వేషన్ అనుభవిస్తున్న ఉద్యోగులు,మేధావులు,అన్ని సంఘాలు మరియు ముఖ్యంగా అన్ని రాజకీయ పార్టీలలో ఉన్నటువంటి లంబాడ సోదరులు,ఎంపీ,ఎమ్మెల్యేలు,ముక్తకంఠం తోని దీనిని ఖండించాలి రాజకీయం కాదు జాతి ముఖ్యం జాతిలో పుట్టిన ప్రతి బిడ్డ ఖండించాలి,ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న లంబాడీలపై కుట్ర చేయాలని చూస్తే లంబాడీల సత్తా ఏంటో చూపిస్తామని అలాగే కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏంటో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అలాగే బీజేపీ,బిఆర్ఎస్ ఇతర పార్టీలో ఉన్నటువంటి నా లంబాడా సోదరులకు విజ్ఞప్తి చేస్తా ఉన్నాం మీరు పార్టీని కాకుండా జాతి ముఖ్యం జాతికి అన్యాయం జరిగితే ఎక్కడికక్కడ ఖండించండి లేకపోతే మీరు ఎటువంటి రాజకీయాలకు పూనుకున్న రాజకీయ పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరిస్తా ఉన్నాం. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ నాయకులు ధరావత్ మోతిలాల్ నాయక్,రాష్ట్ర కార్యదర్శి జరుపుల బాలు నాయక్,సేవాలాల్ కళాకారుల సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు దేవేందర్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి బాదావత్ రాంబాబు నాయక్,జిల్లా కార్యదర్శి బానోతు నరేందర్ నాయక్,సోషల్ మీడియా ఇంచార్జి బోడ సుమన్ నాయక్,మానుకోట పట్టణ అధ్యక్షులు ధరావత్ శ్రీను నాయక్,మానుకోట మండల అధ్యక్షులు డాక్టర్ బోడ రమేష్ నాయక్,గూగులోత్ నికిత,అంకిత,తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రోత్సవాలలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ మహా అన్నదానం







**అక్షరవిజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో వినాయక చతుర్థి నవరాత్రి వేడుకల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని కార్పెంటర్ కాలనీలో యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గణపతి వద్ద పూజా కార్యక్రమాలను కోటగుళ్ల పరిరక్షణ కమిటీఅధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎల్ భాస్కర్, భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, బి ఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, బైరగాని కుమారస్వామి గౌడ్ తదితరులు ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యులు,నాగపురి శ్రీనివాస్ గౌడ్, రౌతు కిషోర్,తోట నవీన్ కుమార్ ,కొయ్యల గౌతమ్ గౌడ్, బాలాజీ నవీన్, నాగరాజు, గొర్రె ఎల్లన్న, పెద్ది ప్రశాంత్ కాంబత్తుల ప్రభాకర్ యువసేన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

### డివైఎఫ్ఐ కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో రియాజ్ అలీ వినతి




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది ఆ ఇసుక మాఫియా ను అరికట్టాలని డిమాండ్ చేశారు అనుమతులు లేకుండా తీసుకెళ్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేయాలని అక్రమంగా ఇసుక మాఫియా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అదే విధంగా ఇందిరమ్మ ఇంటి పేరుతో పదుల సంఖ్యలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఈ ఇసుక అక్రమ రవాణా చేసి పేద ప్రజల దగ్గరి నుండి వేల రూపాయలు తీసుకొని అమ్మతున్నారని ప్రజల అవసరాలను ఆసరా చేసుకొని ఇసుక మాఫియాగా ఏర్పడి దోచుకుంటున్నారని అన్నారు ఈ ఇసుక అక్రమ రవాణా పై మైనింగ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో అసిఫాబాద్ ఎమ్మార్వో రియాజ్ అలీ వినతి పత్రం అందజేయడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్

## మర్యాదపూర్వకంగా అధికారులను కలిసిన మధిర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్







**అక్షరవిజేత, మధిర :** మధిర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ శనివారం రోజు మధిర ప్రభుత్వం అధికారులు తాసిల్దార్ రాంబాబు,పట్టణ పోలీస్ స్టేషన్ టౌన్ ఎస్ హెచ్ ఓ డి. రమేష్,రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.మధులను మర్యాద పూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా అధికారులు నూతన ప్రెస్ క్లబ్ అద్యక్ష కార్యదర్శిలకు జి వి, అరుణ్ ల తో పాటు నూతన కమిటీ సభ్యులందరికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యంగా ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని ముఖ్యంగా గంజాయి రవాణా లాంటి వాటిని అరికట్టేందుకు జర్నలిస్టులు మీ వంతుగా సహకరించాలని సిఐలు సూచించారు. మీ ప్రెస్ క్లబ్ కు మా వంతు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస రావు, కోశాధికారులు కాకరపర్తి శ్రీనివాసరావు, యడవల్లి శ్రీధర్, ప్రచార(సహాయ)కార్యదర్శి అర్జున్, ఉపాధ్యక్షులు వంగూరు గోపి, లిక్కి రవీందర్,సహాయ కార్యదర్శిసుధీర్ ,బాణాలరామకృష్ణ, శ్రీనివాసరావు(వాసు) మహంకాళి శ్రీనివాసరావు, ,చారు గుండ్ల నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీని సందర్శించిన కలెక్టర్






## వరద ఉద్ధృతిపై ప్రాజెక్టు అధికారులతో సమీక్ష

## దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ను శనివారం జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి సందర్శించారు. ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద ఎత్తున ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని పరిశీలించారు. రిజర్వాయర్లో నీటిమట్టాన్ని పరిశీలించి ప్రాజెక్టు కు చెందిన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎగువన గల గైక్వాడ్, విష్ణుపురి ప్రాజెక్టులు, బాలేగాం, బాబ్లీ బ్యారేజీలతో పాటు నిజాంసాగర్, గడ్డెన్నవాగు, కౌలాస్ నాల, లెండి ప్రాజెక్టుల మిగులు జలాలు గోదావరి, మంజీర ద్వారా వచ్చి చేరుతుండటంతో ఎస్సారెస్పీకి వరద ప్రవాహం పోటెత్తుతోందని అన్నారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియాలతో పాటు దిగువన గల లోతట్టు గ్రామాల పరిస్థితి గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటి మట్టం 1091.00 అడుగులు, 80.5 టీఎంసిలకు గాను, ప్రస్తుతం 1084.5 అడుగులు, 58.357 టీఎంసిల వద్ద నీరు నిలువ ఉందని తెలిపారు. పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఎగువ ప్రాంతాల నుండి శనివారం మధ్యాహ్నం సమయానికి 4.90 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందన్నారు. దీంతో 39 ఫ్లడ్ గేట్లతో పాటు వరద కాలువ, కాకతీయ, సరస్వతీ, లక్ష్మి మెయిన్ కెనాల్స్ ద్వారా దిగువకు 6 లక్షల క్యూసెక్కుల నీటిని వదులుతున్నామని కలెక్టర్ వివరించారు. వరద ఉధృతి వల్ల రిజర్వాయర్ ఎగువ భాగంలోని కందకుర్తి, హున్సా, కొప్పర్గా, హంగర్గా తదితర గ్రామాలను వరద నీరు చుట్టుముట్టిన నేపథ్యంలో బ్యాక్ వాటర్ ను తగ్గించేందుకు ఎస్సారెస్పీ ద్వారా పెద్ద ఎత్తున 6 లక్షల క్యూసెక్కుల పైచిలుకు నీటిని దిగువ గోదావరి లోకి విడుదల చేయడం జరుగుతోందని కలెక్టర్ వెల్లడించారు. అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేసి క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు వరద తీవ్రతను సమీక్షిస్తున్నామని అన్నారు. ప్రస్తుత లెవెల్ వద్ద నీటి నిల్వలను మెయింటైన్ చేస్తూ, ఎగువ నుండి వస్తున్న ఇన్ ఫ్లోకు అనుగుణంగా వరద జలాలను దిగువకు విడుదల చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎస్సారెస్పీ దిగువ ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేట, ఈత సరదా కోసం ఎవరు కూడా గోదావరి పరీవాహక ప్రాంతం వైపు వెళ్లకూడదని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా కొడిచెర్ల, చాకిరియాల్, సావెల్, తడపాకల్, దొంచంద, గుమ్మిర్యాల్ గ్రామాల వద్ద ఎవరు కూడా గోదావరి వైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేయాలని, ప్రాణ నష్టం వంటి అవాంఛనీయ ఘటనలు సంభవించకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అప్రమత్తతతో కూడిన చర్యలు చేపడుతోందని, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. లో లెవల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా, రోడ్ల పై నుండి వరద జలాలు ప్రవహిస్తున్న మార్గాలలో ప్రతి చోట అధికారులు, సిబ్బందిని అందుబాటులో ఉంచి, పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత గ్రామాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ అధికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ ప్రజ్ఞాన్ మాల్వియా, ఎస్సారెస్పీ, ఇరిగేషన్ అధికారులు శ్రీనివాస్, రామారావు, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# కొత్తపల్లి-యూసఫ్ పేట బ్రిడ్జి వద్ద అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలి

## ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజు కు విజ్ఞప్తి చేసిన మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి



**అక్షరవిజేత, పాపన్నపేట :** మెదక్ నియోజకవర్గం పాపన్నపేట మండలం పరిధిలోని కొత్తపల్లి-యూసఫ్ పేట- బొడ్మట్ పల్లి ప్రధాన రహదారి లో ఉన్న బ్రిడ్జి వద్ద అసంపూర్తిగా ఉన్న రోడ్డుకు నిధులను మంజూరు చేసి మరమ్మత్తులను పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజు కు మెదక్ మాజీ శాసనసభ్యులు పట్లోళ్ల శశిధర్ రెడ్డి విజ్ఞాపన పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో రోడ్లు మరియు భవనాల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజు ను కలిసి కొత్తపల్లి-యూసుఫ్ పెట రెండు గ్రామాల మధ్య ఉన్నటువంటి రోడ్డు ఇన్ కంప్లీట్ గా గత మూడు సంవత్సరాలుగా ఉందని తెలిపారు. ఈ రోడ్డుపై దాదాపుగా 5 మండలాల ప్రజలు తమ జిల్లా హెడ్ క్వార్టర్ ఐన మెదక్ పట్టణానికి చేరుకోవడానికి పెద్ద శంకరంపేట, అల్లాదుర్గం, రేగోడు, టేక్మాల్, పాపన్నపేట ప్రజలు రోజు కనీసం 5 వేల మంది ఈ రోడ్డు గుండానే వెళ్లవలసి వస్తుందన్నారు. ఎంతో మంది వాహన చోదకులు గుంతలలో పడి నడుములు సైతం విరిగాయని, ఈ రోడ్డుపై వెళ్లాలంటే ప్రజలు నరకయాతన పడుతున్నారని, గత మూడేళ్ళుగా మరమ్మతులకు నోచుకోలేకపోతుందని, ఇలాంటి అద్వాన స్థితిలో రోడ్డు ఉందని, ప్రయాణికుల సౌకర్యార్థం తక్షణమే స్పందించి నిధులను మంజూరు చేసి మరమ్మత్తులను చేయించాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజుకు విజ్ఞప్తి చేసి వివరించినట్లు శశిధర్ రెడ్డి తెలిపారు.

# ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలోని సాయి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు దీకొండ సంజీవ్ కుమార్ ను తెలంగాణ రాష్ట్ర సెవక్తథా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసరెడ్డి జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ సంవత్ కుమార్లు జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా ఘనంగా సర్యానించారు ఈ సందర్భంగా ముందుగా హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ ఫోటోకి పూలమాలలు వేసి జ్యోతిని వెలిగించారు వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు నుండి విద్యాసంస్థలో పనిచేస్తూ విద్యార్థులకు ఎనలేని విద్యను అందిస్తూ విద్యార్థులను క్రీడాభివృద్ధిలో ప్రోత్సహిస్తూ వస్తున్నారని అన్నారు ఎంతోమంది విద్యార్థులను ఆటలు పాటల పోటీలతో జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో వెళ్లి ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు ఎస్ వి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి ఎంతోమంది విద్యార్థులు ఉ సాధ్యాయులగా డాక్టర్లుగా సింగరేణి అధికారులుగా తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్లో తదితర ఉద్యోగాలలో ఎంతోమంది విద్యార్థులు ఈ పాఠశాల నుండి ఉద్యోగాలు సంపాదించడం గర్వకారణం అని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ పాఠశాల నుండి విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల వైపు దృష్టి మల్లించి ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులను జిల్లా రాష్ట్ర స్థాయిలో తీసుకెళ్తామని ఈ సందర్భంగా సాయి విద్యాలయం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు దీకొండ సంజీవ్ కుమార్ అన్నారు

# మంపుకు గురైన పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయనిర్మల




**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలంలో ముంపుకు గురైన పంటలను ఆరెపల్లి, ఎల్లాపూర్ గ్రామాల్లో శనివారం పరిశీలించినట్లు మెదక్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు (ఏడిఏ) విజయనిర్మల, మండల వ్యవసాయాధికారి నాగమాధురి లు తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో, మంజీర తీరంలోని పలు ప్రాంతాల్లో పంటలు మునిగాయన్నారు. తమ సిబ్బందితో కలసి, ఆయా గ్రామాల్లో నష్టపోయిన పంటల వివరాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. ముంపుకు గురియై నీరు నిల్వ ఉన్న పొలాల్లో తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, ఏఇఓలు జనార్ధన్,అభిలాష్,ఆసిఫ్, రైతులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై 1న ఎంప్లాయీస్ జెఏసి ధర్నా నిరసనలు

## కలెక్టర్ కు జెఏసి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తమ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల సమస్యలపై 1న ఎంప్లాయిస్ జెఏసి చేపట్టబోయే నిరసన, ధర్నాకార్యక్రమాలు చేపట్టడం జరుగతుందని జెఏసి ఎంప్లాయిస్ జెఏసి నిజామాబాద్ జిల్లా పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి విపతిపత్రం అందజేసినట్లు జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, కో చైర్మన్లు ఎల్.రమణ రెడ్డి, ధర్మేందర్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కార్యాలయం వారి ఛాంబర్ లో ఎంప్లాయిస్ జెఏసి నిజామాబాద్ జిల్లా పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి, ఉద్యోగుల సమస్యలపై. ఎంప్లాయిస్ జెఏసి రాష్ట్ర కమిటీ విడుదల చేసిన కార్యాచరణకు అనుగుణంగా సెప్టెంబర్ 1 నుండి జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉద్యమ కార్యచరణ నిరసన కార్యక్రమాల వివరాలను తెలియజేసి, వినతిపత్రం అందజేసిన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, కో చైర్మన్లు ఎల్.రమణ రెడ్డి, ధర్మేందర్,వైస్ చైర్మన్లు నేతికుంట శేఖర్, ప్రశాంత్, రమణాచారి, జమీల్ ఉల్లా, ఫైనాన్స్ సెక్రటరీ జాకీర్ హుస్సేన్, కార్యవర్గ సభ్యులు చిట్టి నారాయణరెడ్డి, పోల శ్రీనివాస్, జాఫర్ హుస్సేన్, మాణిక్యం, మంగమ్మ, శ్రీవేణి, గీతారెడ్డి, సునీల్, స్వామి, శ్రీనివాస్, రమేష్ తదితరులు హాజరైనారు.

# గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపాల సందర్శన






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గణేష్ నవరాత్రుల సందర్భంగా నియోజకవర్గంలోని పలు మండపాలను సందర్శించారు. వార్డు 4 లోని ఎల్ఐసి కాలనీ, వార్డు 3 మడ్‌ఫోర్డ్, వార్డు 1 బాపూజీ నగర్, కంసారి బజార్, వార్డు 6 సీతారామపురం, హనుమాన్ నగర్, వార్డు 5 మారేడ్‌పల్లి మండపాలను సందర్శించి స్వామి వారి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం మండపాల వద్ద నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, అరుణ్ యాదవ్, శరత్, విద్దు తదితరులు పాల్గొన్నారు.

# భూ సర్వే ప్రక్రియను సక్రమంగా చేపట్టేందుకు శిక్షణను పొందాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్






**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** భూ సర్వే ప్రక్రియను సక్రమంగా చేపట్టేందుకు ఖచ్చితమైన అవగాహనకై శిక్షణను పొందాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శనివారం మద్గుల్ చిట్టంపల్లి లోని డిపిఆర్సి భవనంలో ఆగస్టు 18 నుండీ రెండవ విడత 50 రోజుల పని దినాల్లో లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణనిచ్చే కార్యక్రమానికి అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ విచ్చేసి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టానికి అనుగుణంగా భూముల సర్వే నిమిత్తం శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవికతను పరిశీలించి సర్వే నివేదికను అందజేయాల్సి ఉంటుందని దీనికి కచ్చితమైన శిక్షణను పొందాలని ఆయన తెలిపారు.రెండవ విడతలో వికారాబాద్ జిల్లాలో 107 మంది లైసెన్స్ సర్వేయర్లకు భూ భారతి చట్టంలో సర్వే నంబర్ల వారిగా సర్వేలు నిర్వహించి రైతుల ఇబ్బందిని తొలగించేందుకు గాను లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, ఎలాంటి తప్పిదాలకు తావునీయకుండా శిక్షణ పొందాలని ఆయన సూచించారు. శిక్షణ సమయంలో స్పష్టమైన అవగాహన కలిగి ఉండేలా అవగాహన కల్పించుకోవాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న సర్వేయర్లు భూభారతి చట్టంలోని భూ సర్వేలు నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాలకు సంబంధించిన భూముల జోలికి వెళ్లకుండా, ప్రభుత్వ భూములను కూడా గుర్తించాల్సిన అవసరం ఉంటుందని ఆయన తెలిపారు.శిక్షణ కార్యక్రమంలో కార్యక్రమంలో డిఆర్ఓ మంగీలాల్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామిరెడ్డి, డివిజన్ సర్వేయర్లు పాల్గొన్నారు.

# సద్గురు పూలాజీ బాబా 101వ జయంతిలో పాల్గొన్న ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామంలోని పరమహంస సద్గురు పూలాజీ బాబా 101వ జయంతి ఉత్సవంలో పాల్గొని పూలాజీ బాబా సిద్ధమహా యోగ పీఠాన్ని దర్శించుకున్నారు బాబా ఆశీస్సులు తీసుకున్న అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ బాబా చూపిన బాటలో నడుస్తూ మద్యానికి మరియు మాంసనికి దూరంగా ఉండి నీతితో నిజాయతి తో కుల మత వర్గ బేదాలు లేకుండా అందరితో కలిసి ముందుకు సాగి ఉన్నత విద్యలో ముందుకు సాగాలని బాబా ఆలయ ప్రాంగణాన్ని అభివృద్ధి కృషి చేస్తాని అన్నారు అలాగే అధ్యాత్మికంగా బాబా సూచించిన మార్గంలో నడవాలని భక్తులకు సూచించారు ఈ కార్యక్రమం లో పూలాజీ బాబా సంస్థాన్ అధ్యక్షులు ఇంగ్లే కేశవ్ దాదా ఉప అధ్యక్షులు వామన్ డుక్రె సుభాష్ రాథోడ్ రమేష్ సుద్దాల శ్రీనివాస్ దండుగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు

# చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు ఆనుకుని దిగువన గల పోచంపాడ్ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ కేంద్రంలో చేప పిల్లల ఉత్పత్తి కోసం చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గంబూషియా చేప పిల్లలను పెంచుతున్న ఫిష్ పాండ్స్ ను సందర్శించారు. గంబూషియా చేప పిల్లలను పెద్ద సంఖ్యలో పెంచాలని, దోమలు వృద్ధి చెందకుండా మురుగు నీటి కాల్వలు, నిలువ నీటి గుంతలలో ఈ చేప పిల్లలను వదలాలని కలెక్టర్ సూచించారు. ముందుగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అన్ని వార్డులలో మురుగు కాలువలలో గంబూషియా చేప పిల్లలను వదలాలని, అనంతరం బోధన్ భీమ్గల్ మున్సిపాలిటీలలో కూడా వదిలేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా, పూర్తి లక్ష్యం మేరకు నాణ్యమైన చేప పిల్లల ఉత్పత్తి జరిగేలా చూడాలని, ఉత్పత్తి కేంద్రంలో పైప్ లైన్ లు, ఇతర మరమ్మత్తు పనులు వెంటనే చేయించాలని జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయ ప్రసాద్ కు కలెక్టర్ సూచించారు.

# ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలి

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం రెజిమెంటల్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, బూట్లు అందజేసారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మీడియా తో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మట్టిలో మాణిక్యాల వంటివారని, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చెప్పారు. డబ్బులు లేక విద్య ఆపవద్దని,నేను కూడా పేదరికం నుంచి వచ్చి ఈ స్థాయికి చేరుకున్నాని, లక్ష్యం బలంగా ఉంటే ఎవరైనా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని, అందుకు నేనే ప్రత్యక్ష ఉదాహరణ అని, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదువుకొని మనకు పాఠాలు బోధిస్తారని,వారి మార్గదర్శకత్వంలో చక్కగా విద్యాబుద్ధులు నేర్చుకుని జీవితంలో మంచి స్థితికి చేరుకోవాలని, చదువు కోసం,పాఠశాలలో మౌలిక వసతుల కోసం ఎప్పుడైనా నన్ను కలవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరీ శంకర్, బద్రీనాథ్ యాదవ్, నాగేష్ యాదవ్, సంతోష్ యాదవ్, అరవింద్ యాదవ్,వెంకట్రాజు, శేఖర్ ముదిరాజ్,శ్రీనాథ్, నందికంటి రవి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విన్నవించిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని అసెంబ్లీలోని కార్యాలయంలో కలిశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటిలాగే ఇకముందు కూడా సహకరించాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి అందజేసిన వినతిపత్రంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పలు అభ్యర్థనలు చేశారు: నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాళ్లకు అవసరమైన నిధులు కేటాయించి పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. పేదలకు సొంతింటి కల నెరవేరేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలి. మారేడ్‌పల్లిలోని న్యూ క్లబ్ స్థలం ప్రస్తుతం లీజ్ హోల్డ్‌లో ఉన్నందున, దానిని ఫ్రీ హోల్డ్ చేయాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తానని తెలిపారు.

# పట్టుదలతో చదివితే దేన్నైనా సాధించగలం

ఎస్ఐలు సంతోష్ రెడ్డి, ఎస్సై తేజస్విని.



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల లో శనివారం రోజున కేజిఆర్ ఫంక్షన్ హాల్ లో శ్రీ చైతన్య జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రెషర్స్ పార్టీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంతోష్ రెడ్డి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పట్టుదల నిరంతర కృషితో మాత్రమే తమ లక్ష్యాలను సాధించుకోవాలని గొప్ప సంకల్పాలు కలిగి వాటిని కష్టపడి సాధించుకోవాలని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని కళాశాలకు తల్లిదండ్రులకు సొంత గ్రామానికి మంచి పేరు ప్రాముఖ్యతను తీసుకురావాలని కోరడం జరిగింది. ఎస్సై తేజ శ్రీ మాట్లాడుతూ క్రమశిక్షణలో మంచి ప్రణాళికలో భావి జీవితాలకు ఆనందంగా తీర్చిదిద్దుకోవాలని పేర్కొన్నారు. రాబోయే రోజులలో యువత దేశానికి ఎంతగానో అవసరం ఉందన్నారు. రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ అయ్యవారి గోపాలచారి మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థులకు సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థులకు చెక్కులను అందజేశారు. విద్యార్థులు ఆధ్యాత్మిక జీవనం పథంలో నడుస్తూ మంచి నైతిక విలువలను ఎంచుకోవాలన్నారు మంచి భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని కోరడం జరిగింది. చైతన్య కళాశాల ప్రిన్సిపల్ శేఖర్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉత్తమ మార్కులు సాధించాలని కోరడం జరిగింది. శ్రీ చైతన్య కళాశాలలో ప్రత్యేకమైన విద్యా బోధనలతో విద్యార్థులను మంచి స్థాయికి తీసుకెళ్లడమే మా లక్ష్యం అన్నారు. అనంతరం ఉత్తమ విద్యార్థులను అభినందించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సంస్కృతి కార్యక్రమాలు ఆటపాటలతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మనోహర్ రెడ్డి,శ్రీకాంత్,రఘుపతి రెడ్డి, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

# జోగన్ పల్లి లో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ







**అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి: :** కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో శనివారం రోజున వినాయక నవరోత్సవాల భాగంగా ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని వద్ద కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరయ్యారు.అనంతరం వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ , కోరుట్ల పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేష్, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేలు రాజ్ కుమార్, ఆదర్శ యూత్ సభ్యులు, మహిళలు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని పొట్టి అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసిన సైదు గంగాధర్.

# పదవి విరమణ పొందిన పోలీసు సిబ్బందికి సిపి ఘనంగా సత్కారం








**అక్రర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లాలో పోలీసు శాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి ఈనెల ఆగస్టులో పదవి విరమణ చేసిన పోలీసు సిబ్బందిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య కమిషనరేట్ కార్యాలయంలో పూలమాల, శాలువలతో ఘనంగా సత్కరించారు. శనివారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విడ్కోలు కార్యక్రమంలో ఈనెలలో పదవీ విరమణ పొందుతున్న పలువురు పోలీసు ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులకు సిపి శాలువలు, పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన వారిలో డి.ఎల్లయ్య గౌడ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ (వి.ఆర్, నిజామాబాద్) పోలీస్ శాఖలో (43) సం.ల సర్వీసు పూర్తి చేసి పదవి విరమణ" పొందినారు. టి. నర్సింలు ,సబ్ ఇన్స్పెక్టర్, సి.సి.ఆర్.బి నిజామాబాద్ పోలీస్ శాఖలో (42) సం.ల సర్వీసు పూర్తి చేసి " పదవి విరమణ " పొందినారు. ఎల్.యాకుబ్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్: 855, టాస్క్ ఫోర్స్, నిజామాబాద్, పోలీస్ శాఖలో ( 33 ) సం.ల సర్వీసు పూర్తి చేసి పదవి విరమణ పొందినారు. వీరికి శాలువలతో సత్కరించి" పదవి విరమణ శుభాకాంక్షలు సర్టిఫికేటు(జ్ఞాపికలతో) ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి, ఎలాంటిరిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గోప్పవిషయమని ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని, మీరు డిపార్టుమెంట్ లో చేసిన సేవలు ఎంతో ఘనసీయమని పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయపడుతామని, మీరు మీ కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తు భాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోళ్లు కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్, తిరుపతి, ఆఫీస్ సూపర్డెంట్ లు శంకర్, బషీర్ అహ్మద్, షకీల్ పాషా, పదవి విరమణ వారి కుటుంబ సభ్యులు హాజరుకావడం జరిగింది.

# సమాజంలో ఐక్యత, సామరస్యానికి వినాయక చవితి ఉత్సవాలు దోహదం

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..

కాప్రా ప్రెస్ క్లబ్ వినాయక మండపంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు..



**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కీసర మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని కాప్రా ప్రెస్ క్లబ్ వినాయక మండపంలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డిలు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గణనాథుని ఆశీస్సులు అందరికీ కలగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయి. గణనాథుడు విద్య, విజయాలకు ప్రతీక. ఇలాంటి వేడుకలు జరపడం ద్వారా సమాజంలో సత్సంకల్పాలు పెరుగుతాయి. జర్నలిస్టులు సమాజానికి అద్దం లాంటివారు. ప్రజల సమస్యలను నిష్పక్షపాతంగా ప్రతిబింబిస్తూ, ప్రజాస్వామ్య బలపరుస్తూ ముందుకు సాగుతున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి, కుమారస్వామి ప్రెస్ క్లబ్ సభ్యులు చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీ స్ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, బేలిదే అశోక్, పటేల్ నర్సింహులు, ముత్యం ముఖేష్, రామచంద్ర మూర్తి,డి.శ్రీనివాసరావు, గంగి కృష్ణ, ఓ.నర్సింహ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెబ్బెనలో జాతీయ క్రీడా దినోత్సవం

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సెపక్ తక్రా ఆధ్వర్యంలో శుక్రవారం రోజు సాయి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లోజాతీయ దినోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా హాకీ మంత్రికుడు ద్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రా సెపక్ తక్రా మరియు ఉమ్మడి ఆదిలాబాద్ సెపక్ తక్రా క్రీడా ఆధ్వర్యంలో రెబ్బెన మండలం లోసాయి విద్యాలయం హై స్కూల్ తరుపున మరియు సెపక్ తక్రా క్రీడా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిగా తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ రెడ్డి మరియు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పోగ్రామ్ నిర్వహించడం జరిగింది ముందుగా క్రీడాజ్యోతిని వెలిగించారు తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హాకీ దిగ్గజం ద్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా సెపక్ తక్రా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా క్రీడా ను ముందుకు తీసుకొని పోయి క్రీడాకారులు అందరికి ఉద్యోగం పరంగా ఉన్నత చదువులకు స్పోర్ట్స్ కోటాలో సిటు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము ఈ సెపక్ తక్రా క్రీడా వరల్డ్ నేషనల్ గేమ్ లో వున్నది. ఈ సంవత్సరం ఇండియా వరల్డ్ ఛాంపియన్ షిప్ సాదించడం ఈ గేమ్ కు ఎంతో తోడ్పడింది అన్ని రాష్ట్రాల్లో ఈ క్రీడా స్పోర్ట్స్ కోటాలో 2% పర్సంటెజీ జాబ్స్ లో వున్నది మన తెలంగాణ రాష్ట్ర ములో లేదు కాబట్టి ఈ క్రీడా కు స్పోర్ట్స్ కోట లో జాబ్స్ ఇచ్చి, ఉన్నత చదువులకు స్పోర్ట్స్ కోట లో సిటు ఇవ్వాలని తెలంగాణ గవర్నమెంట్ ను కోరుకుంటున్నాను ఈ నేషనల్ స్పోర్ట్స్ డే ద్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా సాయి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జిల్లా లెవెల్ లో ఘనంగా ర్యాలీ నిర్వహించడం మరియు క్రీడాకారులను సన్మానం చెయ్యడం అతిథులను సన్మానం చెయ్యడం గొప్ప విషయం ఈ సెపక్ తక్రా క్రీడా ను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో ముందు కు తీసుకు పోవడం వంతు ప్రెస్ మిత్రులు పాత్ర ఎంతో వున్నది. ఈ క్రీడా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో దాదాపుగా 25 సంవత్సరాలనుండి 200 మంది జాతీయ స్థాయిలో విద్యార్థులు రెబ్బెన మండలం లో గోలేటి గ్రామం నుండి ఆడారు. ఇద్దరు అంతర్జాతీయ స్థాయిలో పి. శిరీష జి. అనిల్ గౌడ్ ఆడారు తెలంగాణ రాష్ట్ర ములో ఒక గ్రామం నుండి 200 మంది జాతీయ స్థాయిలో ఆడడం ఎంతో గర్వకారణం ఎంతో మంది ఉన్నంత చదువులకు ఈ సెపక్ తక్రా క్రీడా ఉపయోగ పడ్డది ఈ సెపక్ తక్రా క్రీడాకారులు ఎంతో మంది పోలీస్ ఉద్యోగం చేస్తున్నారు వాళ్ళు ఈ సెపక్ తక్రా క్రీడాలో స్పోర్ట్స్ కోటాలో మెడల్ సాధించడం ఈ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు ఎంతో గర్వకారణం కాబట్టి ముమ్మందు ఈ క్రీడా



కు గొప్ప అవకాశాలు ఉన్నాయి రాష్ట్ర స్థాయిలో ఈ క్రీడా ను గొప్ప స్థాయి లో నిలపెట్టా అని అన్నారు ఈ కార్యక్రమం లో కొమురం భీమ్ జిల్లా చెస్ అధ్యక్షులు ఎస్. సంపత్ కుమార్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సెపక్ తక్రా ఆర్గనైజేషన్ సెక్రటరీ కె. మల్లేష్ సాయి విద్యాలయం ప్రిన్సిపాల్ దీకొండ సంజీవ్ కుమార్ అంతర్జాతీయ క్రీడాకారుడు జి. అనిల్ కుమార్ గౌడ్ జాతీయ స్థాయి సీనియర్ క్రీడాకారులు ఏ. రాజేందర్ సింగరేణి అసిస్టెంట్ మేనేజర్ దీకొండ ఉపాధ్యాయుడు సాయితేజ ఉపాధ్యాయులు బొడ్డు శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి నూతన భవనం నిర్మించాలి

వికారాబాద్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

దామెర కిరణ్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, అక్బర్ జిల్లా కార్యదర్శి






**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** భారత విద్యార్థి పరిరక్షణ ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోని జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దామెర కిరణ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హాజరై మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ విద్యాభ్యాసం చేయాల్సిన పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా 600 మంది విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరు తరగతి గదులు మాత్రమే ఉన్నాయని అన్నారు. ఎట్లా ఈ విద్యార్థులు విద్యాబోధన చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ఇంటర్ విద్యార్థులకు ఇప్పటివరకు పుస్తకాలు రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం లేకపోవడంతో విద్యార్థులకు క్లాసుల నిర్వాహన సరిగా జరగడంలేదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలతో బాధపడుతున్నారని వారు అన్నారు. మెస్ కాస్మోటిక్ చార్జీలు రాకపోవడం వల్ల విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారం అందడం లేదని వారు అన్నారు. పాఠశాలల్లో అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం భోజనం రుచికరంగా ఉండడం లేదని విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారమైన గుడ్డు అందించడం లేదని వారు అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తేజ ఇస్మాయిల్, గౌస్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల భవనాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి: కిషన్ రెడ్డి









**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** రాంగోపాల్ పేట్ డివిజన్ లోని ప్రభుత్వ పాఠశాలలో మూత్రశాలలు కడిగే ఆధునిక యంత్రాన్ని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ కు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలలో పనితీరు మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలకు సొంత భవనాలు నిర్మాణం చేసినట్లు పేర్కొన్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను తిరిగి పునరుద్ధరించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.పాఠశాలలో మూత్రశాలలు ఉన్నప్పటికీ శుభ్రపరిచే వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలలలో శానిటేషన్ విభాగాన్ని మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని కోరిన కిషన్ రెడ్డి విద్యావ్యవస్థ కోసం కేటాయించిన బడ్జెట్ ను ప్రభుత్వం తగ్గించడం సరికాదని గతంలో మాదిరిగానే విద్య కోసం బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# శాంతియుతంగా వేడుకలను జరుపుకోవాలి

పూజా కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల ఎస్ఐ శిరీష

శాంతియుతంగా వేడుకలను జరుపుకోవాలి



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల పట్టణంలోని న్యూ జర్నలిస్ట్ కాలనీ లో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల ఎస్ఐ శిరీష. ఈ సందర్భంగా పూజారి సురేష్ పంతులు ఆశీర్వచనాలు అందించారు. సందర్భంగా మహిళలు ఎస్ఐ శిరీషని సన్మానించారు. శిరీష మాట్లాడుతూ.భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలి, శాంతియుతంగా వేడుకలను జరుపుకోవాలని వినాయకుడి మహిమను వివరిస్తూ భక్తి మార్గాన్ని చాటి చెప్పారు. గణనాథుని ఆరాధనతో జ్ఞానం, శాంతి లభిస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరి జీవితంలో వినాయకుని ఆశీర్వాదం అవసరమని అన్నారు. భక్తి, జ్ఞానం, ఆధ్యాత్మికతతో నిండిన కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# హైతాబాద్ అమెజాన్ కంపెనీలో కార్మికుడు మృతి పట్టించుకోని యాజమాన్యం

అమెజాన్ కంపెనీలో కార్మికుడి మృతి

అమెజాన్ కంపెనీ ఎదుట ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు.

కార్మికుడు మృతి చెందిన సరి స్పందించని అమెజాన్ కంపెనీ యాజమాన్యం.



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్ మండలం, రుద్రారం గ్రామానికి చెందిన అల్లరి శేఖర్ (34). శుక్రవారం నాడు అర్ధరాత్రి సుమారు 11:30 గంటలకు డ్రైవింగ్ చేస్తుండగా ఆకస్మాత్తుగా స్పృహ కోల్పోయి అక్కడికక్కడే మృతి. అమెజాన్ కంపెనీలో పని చేస్తున్నటువంటి అల్లాడ శేఖర్ అమెజాన్ కంపెనీలో డ్రైవింగ్ చేస్తుండగా స్పృహ కోల్పోయి చనిపోయిన పట్టించుకోని యాజమాన్యం, అమెజాన్ కంపెనీ ఎదుట ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు మృతుడు శేఖర్ భార్య ముగ్గురు ఆడబిడ్డలు ఉన్నారు. వారికి న్యాయం చేయాలని కంపెనీ ఎదుట ఆందోళన అమెజాన్ కంపెనీలోని పనిచేస్తున్నటువంటి శేఖర్ చనిపోయిన యాజమాన్యానికి పట్టింపు లేదా పట్టించుకోరా అని నిలదీసి అడుగుతున్న కుటుంబ సభ్యులు గ్రామస్తులు అడ్డుకుంటున్న షాబాద్ పోలీసులు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఫిర్యాదుకు స్పందించి గుంతలు పూడ్చిన మున్సిపల్ అధికారులు

జవహర్ నగర్ కమిషనర్ వసంతకి కి కృతజ్ఞతలు తెలిపిన బిజెపి నాయకులు..



**అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధి లోని బాలాజీ నగర్ ప్రధాన రహదారిగుంతలుగా ఏర్పడుతుందని, మేము తెలియజేయగా వెంటనే స్పందించిన అధికారులకు, జవహర్నగర్ కమిషనర్ ఎన్ వసంత మేడంకి రోడ్డుకు గుంతలు పూడ్చుతున్నందుకు నందుకు ధన్యవాదాలుకానీ ఇంకా చాలా చోట్లగుంతల ను పూడ్చాల్సిన అవసరం ఉన్నది వర్షం వచ్చి అనేక రహదారులు, గల్లీ రోడ్ల దగ్గర రోడ్డు కోసుకు పోయి వాహదారులకు,ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉన్నది.వినాయక నిమజ్జనం దగ్గర పడుతుంది కావున వెంటనే ఆ మిగిలిన పని చేయాలని కోరుకుంటున్నాం.కార్యక్రమంలో ముత్యం సుజాత రాష్ట్ర ఎస్సీ మోర్చా సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, స్థానికులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి అధినేత భగవానుడు బలరాముడు




**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో గల కందవాడ గ్రామ భారతీయ కిసాన్ సంఘం కందవాడలో జెండా ఆవిష్కరణ జరిగింది ఈకార్యక్రమనికి జిల్లా కార్యవర్గ సభ్యులు గడిగ సత్యనారాయణ రెడ్డి మరియు కుమ్మెర వీరేశం మరియు గుండాల పెంటా రెడ్డి పాల్గొన్నారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బలరాముని పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నాడు భాద్రపద శుద్ధి షష్టి రోజున రైతు దినోత్సవం పండుగను జరుపుకున్నామని ఊరిలో ఉన్న రైతులందరూ బలరాముడు వ్యవసాయానికి అధినేత భగవానుడు బలరాముడు బలరాముని భుజంపై నాగలి గుర్తు ఉంటుంది కనుక పూర్వము బలరాముని వంశ పెద్దలు పండించిన పంటను ముసలములోని దంచి తినేవారు అంటే రోకలి ఈ సంపదను పోసిస్తే రక్షించేవారు బలరాముని వంశస్థులు గోదారిత వ్యవసాయం ఇట్టి పంటలను పండించిన వాడు సంపదను పెంచుకొని వారు అందుకని బలరాముని పుట్టినరోజు జరుపుకుంటారాని ఈ పండుగను పురస్కరించుకొని గ్రామంలో జండా ఆవిష్కరణ జరిగిందిని జిల్లా కార్యవర్గ సభ్యులు గడిగ సత్యనారాయణ రెడ్డి మరియు కుమ్మెర వీరేశం గారు మరియు గుండాల పెంటా రెడ్డి గారు మరియు కందాడ గ్రామంలో ఉన్న రైతులు అందరూ పాల్గొన్నారు కందవాడ కిసాన్ సంఘం కార్యదర్శి కే విశ్వనాథం మరియు మెంబర్లు గుర్రాల బలవంత రెడ్డి కేశపల్లి రాంరెడ్డి దశరథరెడ్డి కమ్మరి శివకుమార్ మాజీ ఎంపిటిసి రవీందర్ యాదవ్ కురువ మల్లేష్ బుచ్చిరెడ్డి బల్వంత్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి మురంగి హనుమంత్ రెడ్డి కురువ శంకరయ్య కురువ సత్యనారాయణ సేరి సత్యనారాయణ రెడ్డి మల్లారి లక్ష్మీనారాయణ రెడ్డి గౌండ్ల సత్తయ్య మరియు గ్రామ పెద్దలు మరియు గ్రామంలో ఉన్న రైతు సోదరులందరూ చాకలి మల్లేష్ రైతులంతా పాల్గొని ఈ జండా ఆవిష్కరణ విజయవంతం చేసినారు అందరికీ బలరాముని కృపాకటాక్షం రైతులందరికీ ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాము

# ఆపత్కాలంలో నిరాశ్రయులకు అండగా ఎంపీ అర్వింద్ ధర్మపురి






## అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ద్వారా వరద బాధితులకు నిత్యావసర కిట్ల పంపిణీ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో ఎంపి అర్వింద్ ధర్మపురి ఆపత్కాలంలో అండగా నిలిచి ఆపద్బంధువులుగా నిలిచారు. గత రెండు మూడు రోజులుగా భారీ వర్షాల కారణంగా నిరాశ్రయులైన ప్రజలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి తన ఫౌండేషన్ ద్వారా అండగా నిలిచారు. భారీ వర్షాలతో అనేక మంది నివాసాలలో వరద నీరు ఇళ్లలో చేరి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం విదితమే. ముఖ్యంగా సిరికొండ, ధర్పల్లి, ఇందల్ వాయి మండలాల్లో వర్షాలు, వరదల కారణంగా తీవ్ర నష్టం జరిగింది. అయితే, నిరాశ్రయులైన ప్రజలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి తన ఫౌండేషన్ ద్వారా అండగా నిలిచారు. వర్షాలు, వరదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు 500 నిత్యావసర కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, మండలాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తల చేతుల మీదుగా నిరాశ్రయులైన ప్రజలకు నిత్యావసర కిట్లను అందించారు. ఇలాంటి కష్టకాలంలో తమను ఆదుకొని అండగా నిలిచిన ఎంపీ అర్వింద్ ధర్మపురికి ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

సంజీవ్ కుమార్ అడ్వకేట్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రతి ఒక్కరూ తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని అడ్వకేట్ సంజీవ్ కుమార్ అన్నారు. శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ మండల పరిధిలోని పీలారం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవంను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంజీవ్ కుమార్ అడ్వకేట్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలో పౌర హక్కులను పొందుపరిచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పౌరులు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని, ఇతరుల హక్కులకు భంగం కలిగించరాదని అన్నారు. పౌరులు తమ హక్కులను సక్రమంగా సద్వినియోగం చేసుకున్నప్పుడే వృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, వార్డెన్ పి రామ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ షకీల్, గోపాల్, సిహెచ్ రమేష్, అంగన్వాడి టీచర్ శోభ, ఆర్ ఐ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి




**అక్షర విజేత, ఏర్గట్ల :** ఏర్గట్ల మండల కేంద్రంలోని పలు కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనాల మోహన్ రెడ్డి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఇటీవల మరణించిన సున్నపు ఇస్తారి కుటుంబాన్ని, పిలెట్ల వెంకటేష్ వాళ్ళ అమ్మ ఆరోగ్యం బాలేక మరణించినందున వారి కుటుంబాన్ని, రేండ్ల మారుతి వాళ్ళట్ అమ్మ ఇటీవల మరణించినందున వారి కుటుంబాన్ని అలాగే చేపూరి భూమేశ్వర్ ఇటీవల హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోయినందున వారి కుటుంబాన్ని, మేడేరపు ముత్యం వల్ల నాన్నగారు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. నవ తెలంగాణ రిపోర్టర్ అనిల్ కు ఇటీవల యాక్సిడెంట్ అయినందున ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏర్గట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమ దేవరెడ్డి, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అడెం గంగా ప్రసాద్, ఏర్గట్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్ , మాజీ జెడ్పిటిసి గుల్లె రాజేశ్వర్, జిల్లా జనరల్ సెక్రెటరీ రవి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రేండ్ల రాజారెడ్డి, ఎండి మునీర్, సున్నపు అంజయ్య, కరెంటు శ్రీను, జోగు చిన్నయ్య, రొక్కెడ సంజీవ్, తుపాకుల శ్రీనివాస్ గౌడ్, దొబ్బల మహేష్, ఇబ్రహీం పట్నం పెద్ద ముతెన్న, నరసయ్య నాయుడు నడిపి పోశెట్టి, జుంగల సర్పంచ్ పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను వెంటనే అప్పగించాలి

ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు

జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను పరిశీలించిన జర్నలిస్టుల బృందం





**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.02 ఎకరాల ఇళ్ల స్థలాలను ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు అప్పగించాలని, క్యాబినెట్ ఆమోదం పొంది, జీవో జారీ చేసి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇంతవరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించలేకపోవడం బాధాకరమని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం లోని ఎస్ ఆర్ గార్డెన్ సమీపంలోని ఎన్ఎస్ పి కాల్వకట్టపై జర్నలిస్టులకు 23.02 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల ఆస్థలంలోని కొంత భాగంలో అధికారులు ఫెన్సింగ్ చేసి మొక్కలను నాటారు. కొందరు అక్రమార్కులు గుట్టు చప్పుడు కాకుండా విలువైన గ్రావెల్స్ ను తరలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జర్నలిస్టుల బృందం శనివారం జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలను పరిశీలించారు. అనేక అడ్డంకులు సృష్టిస్తూ జర్నలిస్టుల స్థలాలను సైతం ఇతరులకు కట్టబెట్టే వ్యవహారాన్ని తక్షణమే విరమించుకోవాలని, కాలయాపన చేయకుండా స్థానిక సంస్థలు ఎన్నికల కంటే ముందే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలను అప్పగించాలని రమేష్ బాబు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి జర్నలిస్టులు అంతా ఐక్యంగా కలిసి ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సాక్షి సబ్ ఎడిటర్ అచ్చిరెడ్డి, నమస్తే తెలంగాణ సబ్ ఎడిటర్లు సముద్రాల శ్రీధర్, ఎస్ కే జానీ, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, జర్నలిస్టు నేతలు పి. పానకాలరావు, ఉల్లోజు రమేష్, వెంకటరెడ్డి, ఐ న్యూస్ బ్యూరో కే .నాగేశ్వరరావు, మోహన్, గోవింద్, అప్పారావు, ఎస్ డి యాదగిరి, రోజా, ప్రైమ్ 9 సాయి, పులి శ్రీను, పెంటి వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్

# నార్సింగి- పెద్దశంకరపేట రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు




**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలం నార్సింగి-పెద్దశంకరంపేట రోడ్డుకు ఆర్ అండ్ బి అధికారులు శనివారం తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు మంగళవారం నార్సింగి-ఆర్కెల శివారులో కల్వర్టు వద్ద పెద్ద గొయ్యి ఏర్పడింది. దీంతో నార్సింగి నుండి ఆవలి వైపు వెళ్లేందుకు మట్టిపోసి గుంతను పూడ్చేశారు.

# స్వాతిని హత్య చేసిన నరరూప రాక్షసునికి వెంటనే ఉరిశిక్ష విధించాలి

బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** నిందితుడు మహేందర్ రెడ్డిని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కేసును విచారణ జరిపించి అతడికి ఉరి శిక్ష విధించాలని బీసీ సంఘం రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండల పరిధిలోని కామారెడ్డి గూడాలో ఇటీవల స్వాతి యాదవ్ ను అదే గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డి అనే నరరూప రాక్షసుడు ప్రేమ పేరుతో ఆమెకు మాయమాటలు చెప్పి లొంగపరచుకొని రెండు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకొని ఈనెల 23వ తేదీన తల,కాళు ్ల,చేతులు నరికి అతి గోరంగా హత్య చేసి మూసిలో పడవేసాడు.ఈ విషయమై బిసి ఐక్యవేదిక తరపున, వికారాబాద్ జిల్లా నాయకులతో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరహంతకుడికి ఫాస్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి ఉరిశిక్ష పడేంత వరకూ బీసీ ఐక్య వేదిక కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ఉంటుందని ఆయన అన్నారు. వీరితోపాటు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కే సాయన్న ముదిరాజ్, గొర్రెల మేకల పెంపకం దారుల వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, పూడూరు మండల్ మాజీ ఎంపీపీ మల్లేష్,బీసీ సంఘం జిల్లా కన్వీనర్ శంకర్ యాదవ్, దేవనోనిగూడెం మాజీ సర్పంచ్ నారాయణ యాదవ్, సిరిగాయిపల్లి మాజీ సర్పంచ్ వెంకట దాసు,వికారాబాద్ బీసీ సంఘం నియోజకవర్గ కన్వీనర్ శ్రీశైలం యాదవ్,బీసీ సంఘం ధారూర్ మండల కన్వీనర్ సుధాకర్ యాదవ్,బీసీ సంఘం వికారాబాద్ మండల కన్వీనర్ యాదగిరి యాదవ్,సంపత్ యాదవ్, మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ.

విజయవంతంగా జరిగిన 148 సెర్ప్ ఉద్యోగుల బదిలీ

సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్.






**అక్షర విజేత ఖమ్మం:-** కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. భవనంలో శనివారం జరిగిన సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఖమ్మం జిల్లాలో సెర్ప్ ఉద్యోగుల బదిలీలు విజయవంతంగా పూర్తి చేసామని అన్నారు. జిల్లాలో 94 మంది యల్ 2, పది మంది యల్ 1, 44 మంది యం.యస్.సి.సి మొత్తం 148 మంది సెర్ప్ ఉద్యోగులను వారు కోరుకున్న స్థానంలో సీనియారిటీ బట్టి కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేయడం జరిగిందని అన్నారు. సెర్ప్ ఉద్యోగులు నూతన స్థానంలో ఉత్సాహంతో పనిచేసి వారికి కేటాయించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. సన్యాసయ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిణి ఆర్. జయశ్రీ, డిపిఎం, ఏపీఎంలు, సెర్ఫ్ ఉద్యోగులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో, మానవత్వ కోణంలో అధికారులు పనిచేయాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** అంకిత భావంతో, మానవత్వ కోనంలో అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శనివారం ప్రభుత్వ కళాశాలు, పాఠశాల భవనాల మరమ్మత్తు పనుల పురోగతిపై కళాశాల ప్రిన్సిపాల్ లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సెప్టెంబర్ 30 తేదీ లోపు మరమత్తు పనులు పూర్తి చేయాలన్నారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు అనే ఉద్దేశంతో భవనాల మరమ్మతుల నిమిత్తం నిధులు మంజూరు చేసినప్పటికీ, పనులు వేగవంతం కాకపోవడం గల కారణాలను కలెక్టర్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు కళాశాలల్లో మరమ్మత్తు పనులతో పాటు పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. భవనాల పైకప్పులో లీకేజీలు ఉన్నట్లయితే సత్వరమే మరమ్మతులు చేపట్టాలని అధికారుల సూచించారు. జిల్లాలో పూర్తిగా శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల మరమ్మత్తులకు అంచనాలతో నివేదిక రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అధికారులు పాఠశాల తనిఖీలకు వెళ్ళినప్పుడు భవనాల స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిశీలించి తదనుగుణంగా పనులకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముంపుకు గురైన పసుపు పంట పరిశీలించిన జిల్లా ఉద్యానవన అధికారి



**అక్షర విజేత, ఏర్గట్ల :** ఏర్గట్ల మండల కేంద్రంలో గోదావరి పరివాహక గ్రామాలైన దొంచంద, గుమ్మిర్యాల్ లో శ్రీరామ్ సాగర్ వరద వల్ల ముంపుకు గురైన పసుపు తోటలను జిల్లా ఉద్యాన అధికారి బండారి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వరద వల్ల పసుపు తోటలు పూర్తిగా మునిగిపోయాయని ప్రాథమిక అంచనాలను ప్రభుత్వానికి సమర్పించమని సూచించారు. వరద నీరు పూర్తిగా తొలగిపోయిన తర్వాత వెంటనే ఎకరాకు 50 కిలోల వేప పిండిని వెదజల్లుకొని మెటల్కిల్, మాన్కోజేబ్ మందును లీటరు నీటికి 2 గ్రాముల చొప్పున కలుపుకొని మొదలు బాగా తడిచేలా పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భన లో తాడ్ల రాంపూర్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగారెడ్డి, పసుపు పరిశోధన స్థానం శాస్త్రవేత్త మహేందర్, మండల తహశీల్దారు మల్లయ్య, మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్, డివిజనల్ ఉద్యాన అధికారి రుద్ర వినాయక్, దేవరెడ్డి ఎ.ఈ.ఓ సచిన్, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మంకాల కర్ణాకర్ కు బహిరంగ క్షమాపణ

ఏఎంసి వైస్ చైర్మన్ పై ఇచ్చిన ఫిర్యాదు వెనక్కి తీసుకున్న దండుగల కృష్ణ.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో గత కొన్ని రోజులుగా మట్టి తరలిస్తున్న దండుగుల కృష్ణ ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్ పై శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన దానికి క్షమాపణ చెప్పడం జరిగింది. మంకాల కర్ణాకర్ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విషయంపై దండుగల కృష్ణ శనివారం వివరణ ఇస్తూ తను చేసిందంతా అసత్య ఆరోపణలని, తన ఫిర్యాదుని వెనక్కి తీసుకోవడం జరిగింది. వుదయం పత్రిక విలేకరిని అని చెప్పుకునే హనుమంతు యాదగిరి ప్రోత్బలంతో ఆరోపణలు చేశానని వివరణ ఇచ్చారు. తాను ఉద్దేశపూర్వకంగా చేయలేదని, ఇలాంటి అసత్య ఆరోపణలు ఇంకెప్పుడూ చేయనని అందరికి సమక్షంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్ కు బహిరంగ క్షమాపణ కోరుతున్నానని తెలిపారు. ఆయన ప్రతిష్టకు ఎలాంటి భంగం కలిగిన దానికి పూర్తి బాధ్యత నాదేనని హామీ ఇచ్చారు.

# పంట నష్టం జరిగిన ప్రాంతాలను పరిశీలించిన బీజేపీ నాయకులు




**అక్షర విజేత, ఏర్గట్ల :** ఏర్గట్ల మండల కేంద్రంలో పెద్ద వాగు పక్కన ఉన్న పలు గ్రామాల రైతులు, వరద ఉధృతి ఎక్కువగా ఉండటం వల్ల పంటలు తీవ్రంగా నష్టపోవడం జరిగింది, నష్టం జరిగిన ప్రాంతాలను బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షుడు జిల్లా అధ్యక్షులు తిరుపతి, బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ నిమ్మల శ్రీనివాస్, ఏర్గట్ల బీజీపీ మండల ప్రెసిడెంట్ నాయకుడు గంగాధర్, రైతు సంఘ నాయకులు పంటలు పరిశీలించి నష్టపోయిన రైతులతో మాట్లాడి నష్ట తీవ్రతను ప్రాథమికంగా అంచనా వేసి, సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన నష్టపరిహారం ఎకరానికి 50వేల చొప్పున చెల్లించగలరని విన్నవించడం జరిగింది.

# విద్యార్థులకు చెస్ బోర్డ్స్ పంపిణి



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులను చదరంగంక్రీడ పై ఆసక్తి పెంచాలనే ఉద్దేశ్యంతో పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరమ్ అధ్యక్షులు రవిప్రకాష్ మండల విద్యాధికారి నిజాముద్దీన్ తో కలిసి అన్ని పాఠశాలలకు చెస్ బోర్డు లను పంపిణి చేయడం జరిగింది, అని ఈ కార్యక్రమం లో విద్యాధికారి మాట్లాడుతూ మీరు మా విద్యార్థులను చదరంగం క్రీడ వైపు అడుగులు వేయించాలనే తపనతో మా మండలానికి వచ్చి చెస్ బోర్డు లను అందించడం చాలా సంతోషం అని, మండలం లోని ఉపాధ్యాయులు ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సాయించాలని తెలుపుతూ, క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కుస్నీ, ముడుమాల విద్యార్థులను, వారిని ప్రోత్సాయించిన పి ఈ టి ఉపాధ్యాయులు సౌమ్య, మీనాకుమారిలను అభినందించారు, అలాగే అధ్యక్షులు రవిప్రకాష్ గారు మాట్లాడుతూ మీ కోసం మేము అమెరికా నుండి రావడం, ముంబై నుండి చెస్ బోర్డ్ లను తీసుకొని రావడం జరిగిందని తెలుపుతూ మీరంతా చదువుతో పాటు క్రీడలలో రాణించాలని తెలిపారు,కార్యక్రమం లో ఉమ్మడి పాలమూరు కోర్డినేటర్ మహిపాల్ రెడ్డి, ప్రతినిధి శ్రీకాంత్ శ్యామ్ కృష్ణా తదితరులు పాల్గొన్నారు

# జమలాపురం ఆలయంలో భక్తులు పూజలు



**అక్షర విజేత ఎర్రురుపాలెం:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.స్వామివారికి ప్రాతః కాల అర్చనలు సర్వాంగ అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు.స్వామివారి అమ్మవార్లను పల్లకిలో మేళతాళాలతో ఊరేగిస్తూ నిత్య కళ్యాణం జరిపించారు. మహిళలు స్వామివారికి పొంగలి పొంగించి నివేదించారు. భక్తులకు అన్నపూర్ణ సత్రంలో అన్నదానం కావించారు. కార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి,ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, మురళీమోహన్ శర్మ, ఆలయ పర్యవేక్షకురాలు కే విజయ్ కుమారి, ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అన్నం పరబ్రహ్మా స్వరూపం



**అక్షర విజేత ఎర్రుపాలెం :** దాతల సహకారంతో జమలాపురంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నారు.ఆంధ్ర వాసులైన ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం వేములపల్లి గ్రామానికి చెందిన జనిగొర్ల లక్ష్మణరావు,గంగమ్మ దంపతులు వితరణతో తెలంగాణ రాష్ట్ర లోని ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవ సమితి సభ్యుల సహకారంతో శనివారం మహా అన్నదానం గావించారు.దాతలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.సమితి సభ్యులు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదాన మహా గొప్పదని, దయార్థ హృదయులు,దాతలు ముందుకు వచ్చి మీ పేర్లను ప్రకటించిన యెడల ప్రతి శనివారం మీ పేరు మీద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని సమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు బొబ్బకృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు గిరిజ లక్ష్మీ, ఉపాధ్యక్షులు యిమ్మడి ఈశ్వరచంద్ర విద్యాసాగర్, కార్యదర్శి ఎల్వి నారాయణరెడ్డి,సహాయ కార్యదర్శి చింతా కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ,కాకుమాను లీలా కృష్ణ,మాజీ ఈవో ఏ విష్ణుమూర్తి,సేవ సమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# మంజీరా నది పరివాహక ప్రాంత

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

లక్ష క్యూసెక్కుల నీరు సింగూరు ప్రాజెక్టుకు చేరే అవకాశం

మహారాష్ట్రలోని లాతూర్ కర్ణాటకలోని సాయిగాం నుండి లక్ష క్యూసెక్కుల నీరు భారీగా వరద నీరు

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**అక్షరవిజేత,పాపన్నపేట :** మహారాష్ట్రలోని లాతూర్, కర్ణాటకలోని సాయిగాం నుంచి భారీ వర్షాలు వరద నీరు సుమారు లక్ష క్యూసెక్కులు సింగూరు ప్రాజెక్టుకు చేరుతున్నందున సింగూర్ నుండి లక్ష క్యూసెక్కుల నీరు మంజీరా కు విడుదల చేయాల్సి ఉన్నందున మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. పెద్ద ఎత్తున వరద నీరు చేరడం వల్ల వరద ఉధృతి ఎక్కువగా ఉంటుందని, ప్రజలు ఎవరూ కూడా ఆ ప్రాంతాలకు వెళ్లకుండా అధికారులు అప్రమత్తం చేయాలని ఆదేశించారు. పశువుల కాపరులు, జాలర్లు చేపల వేటకు వెళ్ళనియొద్దని, అప్రమత్తతే ఆయుధంగా ప్రజలు గుర్తించి అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

# మోడీ తల్లిని రాహుల్ గాంధీ దూషించడాన్ని ఖండిస్తున్నాం





**అక్షర విజేత రఘునాథపల్లి :** మోడీ తల్లిని రాహుల్ గాంధీ దూషించడాన్ని ఖండిస్తూ బిజెపి రఘునాథపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి రఘునాథపల్లి మండల అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీకి ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ దిగజారుడు మాటలు మాట్లాడుతుందన్నారు.ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణం చేసుకోలేక పోతుందన్నారు. బీహార్ ఎన్నికలలో ఓడిపోతున్నామనే భయంతో సభా వేదికపై మోడీ తల్లిని రాహుల్ గాంధీ దూషించాడని,రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ రాజకీయాలు అట్టడుగు స్థాయికి పడిపోయాయని అన్నారు.వెంటనే రాహుల్ గాంధీ మోడీకి మరియు అతని తల్లికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కావటి ముత్యాలు,జిల్లా కార్యదర్శులు వల్లాల వెంకటేష్, చౌదరిపల్లి సతీష్, సీనియర్ నాయకులు వల్లపు తిరుమల్ ప్రసాద్, ద్యావర రాజు, మల్కాపురం శ్రీకాంత్, బోళ్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయంబర్స్ మెంట్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి.. మద్దాల

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి,

విద్య శాఖ మంత్రిని నియమించాలి,

పెద్ద ఎత్తున విద్యార్థులతో ర్యాలీ,తహశీల్దార్ కార్యాలయం ముట్టడి వినతి పత్రం అందజేత,

ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్,మద్దాల ప్రభాకరరావు,





**అక్షర విజేత ఎర్రుపాలెం:** గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చి దిద్దుతామని ఎన్నికల హామీలో ఆనాడు చెప్పి ఈనాడు ఇచ్చిన మాటను కాంగ్రెస్ పార్టీ తప్పిందని విమర్శించారు. ఎర్రుపాలె%శీ% మండల ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాలల నుండి సుమారు 400 మంది విద్యార్థులతో రెండు కిలోమీటర్ల దూరం భారీ ర్యాలీతో విద్యార్థులు శనివారం తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన గా వచ్చి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పొనుకుల సుధాకర్,మద్దాల ప్రభాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి ఇరవై నెలలు గడిచిన ఇచ్చిన వాగ్దానాల అమలు దిశగా ఎటువంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు.20 నెలల కాలంలో విద్యారంగం పూర్తిగా తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కూడా నియమించుకోకపోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. విద్య శాఖ మంత్రి లేకపోవడంతో విద్యారంగా సమస్యలతో కొనరిల్లుతుందన్నారు.విద్యా కమిషన్‌ను నియమించి తూతూ మంత్రంగా సమీక్షలు నిర్వహించి ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందని మండిపడ్డారు.ప్రత్యేక చట్టం తీసుకొచ్చి ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల ఫీజులను నియంత్రిస్తామని చెప్పి చేతకాక చావ చచ్చి చూస్తూ ఉండిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు రాష్ట్రంలో కార్పొరేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మారుస్తు పేద ప్రజలను దోపిడీ చేస్తున్న పాఠశాలలు కళాశాలలపై తగు చర్యలు చేపట్టకపోగా వారి దోపిడీకి పరోక్షంగా సహకరిస్తుండటం శోచనీయమన్నారు. తొలి ఏడాదిలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని మ్యానిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఆ హామీని తుంగలో తొక్కిందన్నారు. విద్యారంగానికి 7.75 శాతం నిధులను మాత్రమే కేటాయించి బడ్జెట్ పెంచకుండా తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్‌గా ఎలా మారుస్తారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రతి మండలంలో అధునాతన సౌకర్యాలతో కూడిన ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాలలను నెలకొల్పుతామని హామీ ఇచ్చి కొన్ని నియోజకవర్గాల లో పాఠశాలల నిర్మాణానికి భూమి పూజ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మండలానికి ఒక పాఠశాలను ఏర్పాటు చేస్తామని చెప్పి నేడు కొన్ని చోట్ల ప్రచార ఆర్భాటంతో భూమి పూజలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కొడంగల్,మధిర నియోజకవర్గాల పరిధిలో ఇంటిగ్రేటెడ్ గురుకులాలను పైలట్ ప్రాజెక్టులుగా ప్రారంభించి, ఈ తరహాలోనే అన్ని మండలాలలో విద్యాసంస్థలను బలోపేతం చేస్తామని పాలకులు చెప్పారు తప్ప ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఉన్న గురుకులాలనే ఇంటిగ్రేటెడ్ గురుకులాలుగా పేరు మారుస్తుండటం సిగ్గు చేటని విమర్శించారు. రాష్ట్రంలోని 662 గురుకులాలు అద్దె భవనాలలో నడుస్తున్నాయని,వాటికి సొంత భవనాలు నిర్మించకపోగా అద్దె చెల్లించకపోవడంతో కొన్నిచోట్ల యజమానులు తాళాలు వేసిన ఉదంతాలను గుర్తు చేశారు.స్కాలర్‌షిప్‌లు పెంచుతామని చెప్పిన మాట మర్చిపోయారని స్కాలర్షిప్ లపై ఆధారపడి 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు చదువుతున్నారన్నారు. 8 వేల కోట్ల రూపాయల మేర బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థుల చదువులు అగమ్యగోచరంగా మారాయన్నారు. విద్యాసంస్థల్లో ఉన్న ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేస్తామన్న హామీ కూడా అటెక్కిందన్నారు. విద్యార్థులకు ఇస్తామన్న 5 లక్షల విద్యా భరోసా కార్డు ప్రస్తావనే లేకుండా పోయిందని ఉచిత ఇంటర్నెట్, ఫైబర్ నెట్ ఏర్పాటుపై చర్చే జరపకపోవడం విద్యా రంగంపై ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి ఉందో కనిపిస్తుందన్నారు. మూతబడిన పాఠశాలలను తిరిగి తెరుస్తామని చెప్పి అందుకు భిన్నంగా పాఠశాలలను మూసివేయడం శోచనీయమన్నారు.జీరో పాఠశాల పేరుతో పాఠశాలలు శాశ్వతంగా మూసివేసే కుట్రలు పన్నుతున్నారని ధ్వజమెత్తారు.ప్రతి గ్రామంలో ప్రైమరీ పాఠశాల రెవెన్యూ గ్రామా లలో అప్పర్ (ప్రైమరీ పాఠశాల, హైస్కూల్, మండలానికి ఒక జూనియర్ కళాశాల, నియోజకవర్గానికో డిగ్రీ కళాశాల, జిల్లా కేంద్రాలలో పీజీ కళాశాలల ఏర్పాటు చేస్తామన్న వాగ్దానం ఏమైపోయిందని ప్రశ్నించారు.ఆంగ్ల మీడి యం అమలుచేస్తామన్న హామీని రేవంత్ సర్కార్ మర్చిపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన నూతన విద్య విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వ%శీ% పరోక్షంగా అమలుచేస్తుదన్నారు. పాఠశాలల కాంప్లెక్స్‌ల తరహాలో ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల ఏర్పాటు, ప్రాథమిక విద్యలో అంగన్వాడీల విలీనం, అప్పర్ ప్రైమరీ పాఠశాలల మూసివేత, స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు తదితర అంశాలను పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతుందన్నారు. స్కిల్ వర్సిటీకి పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రను చైర్మన్‌గా నియమించడం, అదానీ, కృష్ణారెడ్డి లాంటివారి నుంచి వందల కోట్లు విరాళాలు తీసుకోవడాన్ని చూస్తుంటే కార్పొరేట్ శక్తులకు విద్యను అప్పుజెప్పే కుట్రలు జరుగుతున్నట్టు అనిపిస్తున్నదని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో యూనివర్సిటీల ఏర్పాటు ప్రక్రియ కార్యరూపం దాల్చలేదన్నారు. విద్యారంగం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ఇచ్చిన 24 హామీల్లో ఒక్కటి కూడా అమలుకాకపోవడం దారుణమన్నారు. భవిష్యత్తు ప్రణాళికలు లేకపోవడం, విద్యాశాఖకు కనీసం మంత్రిని కూడా నియమించకపోవడం ఆందోళనకరమని ఆగ్రహించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని నిలిపివేయడం మూర?పు ఆలోచనన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అమలుకావడం లేదన్నారు. ప్రజాపాలన అని పదే పదే చెప్పుకొనే కాంగ్రెస్ సర్కార్ విద్యారంగానికి ఎలాంటి భరోసా ఇవ్వలేకపోతుందని దుయ్యబట్టారు. రాష్ట్రాభివృద్ధిలో అత్యంత ప్రాధాన్యం ఉన్న ఈ రంగాన్ని హస్తం సర్కార్ విస్మరించిందన్నారు. ఇలాగే కొనసాగితే రాబోయే రోజులలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదన్నారు. అనంతరం తాసిల్దార్ మన్నే ఉషా శారదకు వినతలతో కూడిన వినతి పత్రం అందజేశారు దానికి ఆమె సానుకూలంగా స్పందిస్తూ పై అధికారులకు నివేదిక పంపుతానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మర్రి సాయికుమార్, ముంగి గోపీచంద్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరాంజనేయులు,ఏలిజల గోపినాథ్, రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య , ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ధనుష్,వినయ్,శిరీష, నందిని,మౌనిక,సగ్గుర్తి సంజీవరావు,గామాసు జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ







**అక్షర విజేత ఖమ్మం:-** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయం నందు నగరంలోని 16 వ డివిజన్ లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహ పథకం కింద ఇళ్ల పట్టాలను నగర మేయర్ పూనుకులు నీరజ ఉపమేయర్ ఫాతిమా జోహార రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ యుగంధర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ, పేదలకు గృహ స్వప్నం సాకారం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్హుడికి ఇల్లు అందే వరకు పథకం కొనసాగుతుందని తెలిపారు. లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి కి. డాక్టర్ యుగంధర్ కి.మేయర్ కి. ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏఎంసి చైర్మన్ హనుమంతరావు 16 డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 46 వ డివిజన్ లో ఘనంగా కుంకుమ పూజా కార్యక్రమం



**అక్షర విజేత ఖమ్మం:-** 46 వ డివిజన్ లోని జూబ్లీ పుర ఏరియా లో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ వారి 22వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల అనిత లక్ష్మణ్ దంపతులు. నవరాత్రీ వేడుకలలో భాగంగా బొజ్జ గణపయ్య ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ఆహుతుల కి కన్నుల పండువలా ఉండేలా అలంకరించారు. మండపంలోనీ గణనాథునికి భారీ గజమాలను ఆ దంపతుల చేతుల మీదుగా నిర్వాహకులు ఆవిష్కరింపచేశారు . అనంతరం వేద మంత్రోచ్చరణాలతో ప్రారంభమైన కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొని పెద్ద సంఖ్యలో విచ్చేసిన మహిళలకు పూజా సామాగ్రిని అందజేసారు. ఈ సందర్భంగా బాణాల అనిత మాట్లాడుతూ అత్యంత భక్తి ప్రపత్తులతో,నియమ నిష్ఠలతో కమిటీ వారు నిర్వహించే నవరాత్రి వేడుకల వల్ల ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటున్నారని పోయిన సంవత్సరం వచ్చిన వరద ఉధృతిని సైతం తట్టుకుని ఈ సంవత్సరం ఇంత భారీగా కార్యక్రమాన్నీ ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు ధన్య వాదాలు తెలియ



చేశారు,విచ్చేసిన భక్త మహాశయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 46 డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు జ్ఞాన్వెల్ రాజా, కమిటీ సభ్యులు బడికే నరసింహ, సుధగాని మల్లికార్జున్, శనిగరం ఉపేందర్, మారుపాక సందీప్, రాజ నరేష్, యాకుబ్ పాషా, లివిన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకుని కోసం దరఖాస్తులకు ఆహ్వానం




**అక్షర విజేత గజ్వేల్ :** స్థానిక గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. అనిత అబ్రహం ఒక ప్రకటనలో తెలిపారు.

**కళాశాలలో కంప్యూటర్స్ సైన్స్ అప్లికేషన్స్ - 1,** సబ్జెక్టును బోధించుటకు అర్హులైన అభ్యర్థులు 02.09.2025 సాయంత్రం 5.00 గంటల లోగా కళాశాల కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో ఎస్సీ ఎస్టీలైతే 50 శాతంతో బీసీ ఓసీలైతే 55 శాతంతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలని సూచించారు. అలాగే యూజీసీ ఎన్ ఈ టి , ఎస్ ఈ టి ,పి హెచ్.డి. పూర్తిచేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.కళాశాల లో ఇంటర్వ్యూ, డెమో క్లాసు ద్వారా ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. పై సంబంధిత సబ్జెక్టు కు ఇంటర్వ్యూ 03/09/2025 ఉదయం 11 గంటలకు గజ్వేల్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు.

# అన్నదాన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు

తోటరామారావు



**అక్షర విజేత ఖమ్మం:-** 48వ డివిజన్ వెంకటేశ్వర నగర్ లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా గణేష్ ఉత్సవ కమిటీవారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తోట రామారావు పాల్గొని మండపంలో ఉన్న వినాయకుని దర్శించుకుని ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన కొబ్బరికాయ కొట్టి పూలమాలతో స్వామి వారి ఆశీస్సులు పొంది అన్న వితరణ కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్నప్రసాదాలు అందించడం జరిగింది. తదనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పండగ అంటే వినాయక చవితి అని ఈ పండగని పురస్కరించుకొని వాడవాడలో అనేక ఉత్సవ కమిటీలు వినాయక మండపాలు ఏర్పాటు చేసుకొని భక్తులకు ఆ స్వామి వారి దైవదర్శనాన్ని కలిగిస్తూ మహిళలు భక్తి పర్వంతో చేసే కుంకుమ పూజ, పిల్లలకు సరస్వతీ పూజ ఆ స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించే దిశగా భక్తులకు అన్న దాన కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని. ఇటువంటి కార్యక్రమంలో నేను పాల్గొనటం చాలా సంతోషకరంగా ఉందని స్వామివారి కృపాకటాక్షముతో మనమంతా ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# సమాజానికి కరుణ ప్రేమ సేవ తత్పరతను వారసత్వంగా వదిలి , తరలిన గియాసొద్దీన్ బాబు ఖాన్







**అక్షర విజేత ఖమ్మం:-** సమాజానికి కరుణ ప్రేమ సేవ తత్పరతను తన వారసత్వంగా వదిలేసి , శాశ్వతంగా గియాసుద్దీన్ బాబు ఖాన్ తరలి వెళ్ళిపోయారు. పరోప కారార్థం ఇదం శరీరం అనే పెద్దల ఉవాచన ను అక్షరాల తన జీవితంలో ఆచరించిన మహానుభావుడు గియాసుద్దీన్ బాబు ఖాన్ . ఇటీవల ఆయన మృతి చెందారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ పరోపకారి , వ్యాపారవేత్త గియాసుద్దీన్ బాబుఖాన్ భౌతికకాయానికి బంజారా హిల్స్‌లోని మసీద్-ఎ-బాఖీలో సోమవారం (ఆగస్టు 25, 2025) అంత్యక్రియలు నిర్వహించారు. పౌరులు, పరోపకారులు, కమ్యూనిటీ నాయకులు, ఆయన చేపట్టిన ఛారిటీ కార్యక్రమాల లబ్ధిదారులు.... వేల సంఖ్యలో తరలివచ్చి గియాసుద్దీన్ బాబుఖాన్‌కు నివాళులర్పించారు. “గియాసుద్దీన్ బాబుఖాన్ మరణం హైదరాబాద్‌కు తీరని లోటు. పేదలకు విద్య అందించడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయం” అని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ట్వీట్ చేశారు. హైదరాబాద్‌లోని సుప్రసిద్ధ కుటుంబాల్లో ఒకటైన బాబుఖాన్ కుటుంబంలో జన్మించిన గియాసుద్దీన్, తాను వారసత్వంగా పొందిన సేవా భావాన్ని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా దానిని మించిపోయారు. ఆయన తండ్రి, ఖాన్ బహదూర్ అబ్దుల్ కరీం బాబుఖాన్ తల్లి షెహజాది బేగం, హైదరాబాద్ కీర్తిని మరింత గుర్తింపు ఇముడించడంలో సహాయపడిన వంశానికి చెందినవారు. 1993లో, ఆయన హైదరాబాద్ జకాత్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించారు, ఇది వేలాది కుటుంబాల చదువులకు అనంతరం ఉపాధి అవకాశాల పుట్టగా మారింది. మారుమూల గ్రామాల్లోని పాఠశాలల ద్వారా, పట్టణ మురికివాడల్లోని ఆంగ్ల మాధ్యమ సంస్థల ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల ద్వారా, ట్రస్ట్ విద్యకు అందుబాటు లేని పిల్లల కోసం నీడగా, ఆసరాగా, ఆశగా నిలిచింది. దీని సోదర సంస్థ అయిన ఫీడ్ వేలాది మంది విద్యార్థులకు అవకాశాలను కల్పించింది, వారు ఈ రోజు గియాసుద్దీన్ సృష్టించిన అవకాశాల వల్లే తమ కు జీవితంలో విజయం లభించిందని చెబుతారు. ఆయన వేలాది పేద విద్యార్థులు, ప్రతిభావంతులు ఉన్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించి, ఉన్నత విద్యను కొనసాగించే అవకాశం కల్పించారు. తన 32 ఏళ్ల దాతృత్వ సేవల్లో ఆయన లక్షలాది పేదలకు ఆర్థిక సహాయం చేశారు. అతని దృష్టిలో, ఛారిటీ అనేది సామాజిక సాధికారత అంశం. గియాసుద్దీన్ ఛారిటీని కేవలం సహాయంగా చూడలేదు ; ఆయన దానిని సాధికారతగా చూశారు. ఆయన పేదలను మాత్రమే కాకుండా, ఎక్కువగా పట్టించుకోని వారిని కూడా పట్టించుకున్నారు: వితంతువులు, అనాథలు, గొంతులేని కుటుంబాలు. ఆయన మార్గదర్శకత్వంలో తమ జీవితాలను తీర్చిదిద్దుకున్నారు.ట్రస్ట్ ఒక వితంతు పునర్వివాహ కార్యక్రమాన్ని ప్రారంభించి, మహిళలు గౌరవంగా తమ జీవితాలను తిరిగి నిర్మించుకోవడానికి సహాయపడింది. ప్రభుత్వ-సహాయక వివాహ పథకం “షాదీ ముబారక్”ను సూచించినది కూడా గియాసుద్దీనే, ఇది కూడా ఆయన కార్యక్రమాల నుండి ప్రేరణ పొందింది. ఆయన ఒక బిల్డర్ కూడా. బాబుఖాన్ ప్రాపర్టీస్ అండ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా, ఆయన దక్కన్ టవర్స్ బాబుఖాన్ ఎస్టేట్ వంటి ప్రాజెక్టులతో హైదరాబాద్ స్కైలైన్‌ను మార్చే తన కుటుంబ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి మద్దతుగా డ్యామ్‌లు, వంతెనలు, పరిశ్రమల నిర్మాణానికి కూడా సహకరించారు. ఆయన గురించి ప్రజలను అడిగితే, వారు ముందుగా భవనాలు లేదా సంస్థల గురించి మాట్లాడరు. ఆయన వినే విధానం, ఆయన చూపే శ్రద్ధ , పలకరించే విధానం, ఆయన ప్రతి విద్యార్థి, వితంతువు, లేదా తన వద్దకు వచ్చిన ప్రతి కుటుంబాన్ని ఒక వ్యక్తిగా, గౌరవానికి అర్హుడిగా..... కరుణతో ప్రేమతో సేవా తత్పరతతో మసలే ... ఇది విధానాల పై మాట్లాడుతారు. ఆయన కరుణను ఆచరణలో చూపారు. ఆయన సంతానం గియాసుద్దీన్‌కు ఆయన భార్య, షుజాత్ బాబుఖాన్, పిల్లలు మోహ్సిన్, అస్రా, మన్సూర్, ముస్తఫా %-% ఉన్నారు, వీరిలో ప్రతి ఒక్కరూ వ్యాపారంలో , సేవలో ఆయన దార్శనికతను ముందుకు తీసుకువెళుతున్నారు. ఆయన తన బేగంపేటలోని గొప్ప బంగ్లాను ఛారిటీకి అంకితం చేస్తానని ప్రకటించారు. ఆయన వేరే ఇంటికి మారిన రోజు నుండి ఆ ఇంటికి అద్దె చెల్లించడం కొనసాగించారు. ఇది ఆయన వ్యక్తిత్వాన్ని .... అనేక సుగుణాలలో ఇది ఒకటి. ఇంకా లెక్కలేనన్ని ఉన్నాయి, కానీ ఆయన అనేక సహాయ , సామాజిక పునరావాస ప్రాజెక్టులు నిరుపేదలపై లేదా ప్రకృతి వైపరీత్యాలు ,మత ఘర్షణల వల్ల ప్రభావితమైన వారిపై చూపిన నిర్మాణాత్మక ప్రభావం సాటిలేనిది. సంపద తరచుగా దాచుకునే ఈ ప్రపంచంలో, నిజమైన సంపద ఇవ్వడంలో ఉందని ఆయన ఆచరణలో చూపారు. ఆయన జీవితం దాతృత్వపు పందిరి, దాని నీడలో లెక్కలేనన్ని జీవితాలు ఆశ్రయాన్ని పొందాయి. ఆయన లేని లోటు తీవ్రంగా ఉంటుంది, కానీ ఆయన మూలాలు సంస్థలలో, కమ్యూనిటీలలో, ఆయన జీవితాలను తాకిన ప్రతి ఒక్కరి హృదయాలలో లోతుగా పాతుకుపోయాయి. హైదరాబాద్ జకాత్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ .... గియాసుద్దీన్ బాబుఖాన్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యకలాపాలు ఊపందుకున్నాయి. సేవల పరిధి విస్తరించింది. పేద, అర్హులైన, ప్రతిభావంతులైన విద్యార్థులను ఆయన వెతికి పట్టుకుని వారి ప్రతిభను ప్రోత్సహించారు. ఎలాగైతే ఒక రాయిని చెక్కి వజ్రంగా మార్చుతారో, అదేవిధంగా ఆయన విద్యార్థులను తీర్చిదిద్దారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పల్లెపల్లెల్లో గుడిసెల్లో, మురికివాడల్లో, వర్షంలో కారుతున్న పెంకుటిళ్ళలో నివసించే ప్రతిభావంతులైన పిల్లలకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చి ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కల్పించిన ఘనత గియాసుద్దీన్ బాబుఖాన్ కు దక్కుతుంది. దీనితో వారి తల్లిదండ్రులు కలలో కూడా ఊహించని వారి కలలు నెరవేరాయి. ఎంబీబీఎస్, ఇంజనీరింగ్, ఎంబీఏ మరియు ఇతర వృత్తి విద్యా కోర్సుల్లో చేరాలనుకునే ప్రతిభావంతులైన విద్యార్థులకు గియాస్ సాహిబ్ ట్రస్ట్ సహాయం చేసింది. ఈ విద్యార్థులలో చాలామంది ఇప్పుడు సమాజానికి ఆస్తిగా మారారు. వారిలో కొందరు ఇంజనీరింగ్ కోర్సులో నాలుగు సంవత్సరాలు స్కాలర్‌షిప్ పొంది, తర్వాత సొంత విద్యా సంస్థలను స్థాపించారు. ఈ పిల్లల పురోగతి, విజయాన్ని చూసి గియాస్ సాహిబ్ తన సొంత పిల్లలు విజయం సాధించినంతగా సంతోషపడేవారు. అనాథలు ,వితంతువుల పట్ల ఆయనకు ఉన్న సానుభూతి, వారి కోసం ఆయన పడిన తపన నిజమైన ముస్లిం లక్షణాలు. అనాథ పిల్లలు గియాస్ సాహిబ్‌ను చూస్తే, తమకు దూరమైన తండ్రి తిరిగి వచ్చినట్లుగా సంతోషపడేవారు. యువ వితంతువుల వివాహాలను ప్రోత్సహించడం అనేది నిరాశ్రయులైన మహిళలకు పునరావాసం కల్పించడమే కాకుండా సమాజాన్ని చెడు మార్గం నుండి కాపాడటానికి ఒక గొప్ప పోరాటం.హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఆయన స్థాపించారు. ఇది నిస్సందేహంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అసాధారణ విద్యా ప్రాంగణం. ఇక్కడి నుంచి ఇంటర్ చదివిన విద్యార్థులు చాలామంది డాక్టర్లు మరియు ఇంజనీర్లు అయ్యారు. గియాస్ సాహిబ్ హైదరాబాద్ జకాత్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్, జీబీకే ట్రస్ట్ , ఫీడ్ తరపున చాలా పాఠశాలలను స్థాపించారు. చాలా పాఠశాలలకు ఆర్థిక సహాయం అందించారు. వాటిలో చాలావరకు రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఆయన స్ఫూర్తితోనే తెలంగాణలో మైనారిటీల రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపించబడ్డాయి. వైఎస్ఆర్ గియాసుద్దీన్ బాబుఖాన్‌కు ‘ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్’ ప్రభుత్వ అవార్డును ఇచ్చి సత్కరించారు. అంతేకాకుండా, 2014లో తెలంగాణ ప్రభుత్వం మౌలానా అబుల్ కలాం ఆజాద్ నేషనల్ అవార్డును కూడా ప్రదానం చేసింది.

# మంజీర వరద పెరిగే అవకాశం

**అప్రమత్తంగా ఉండాలి**

**ఏడుపాయలలో మంజీర ప్రవాహాన్ని**

**పరిశీలించిన కలెక్టర్**





**అక్షరవిజేత,పాపన్నపేట :** మంజీర వరద పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. లక్ష క్యూసెక్కుల నీరు సింగూరు నుండి మంజీరాకు విడుదలతో వరద ప్రవాహ పెరిగే అవకాశం ఉన్నందున మంజీరా నది పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శనివారం పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారి ఆలయం ముందు, వనదుర్గా ప్రాజెక్టు, పరిసర ప్రాంతాల వరద నీటి ప్రవాహ ఉధృతిని సంబంధిత పాపన్నపేట తహసీల్దార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగాఉండాలని,మహారాష్ట్రలోని లాతూర్ కర్ణాటకలోని సాయిగాం నుండి లక్ష క్యూసెక్కుల నీరు భారీగా వరద నీరు సింగూర్ కు చేరుకుంటుందన్నారు. సింగూర్ నుండి మంజీరా ప్రాజెక్టుకు లక్ష క్యూసెక్కుల నీరు విడుదల చేయాల్సి ఉన్నందున ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయం, ఎల్లాపూర్ పేరూరు బ్రిడ్జి ఈరోజు రాత్రి వరకు వరద తాకిడికి గురవుతుందని, మంజీరా పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్, రెవిన్యూ, మున్సిపాలిటీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.పశువుల కాపరులు, జాలర్లు చేపల వేటకు వెళ్ళనియొద్దని, అప్రమత్తతే ఆయుధంగా ప్రజలు గుర్తించి అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట తహసీల్దార్ సతీష్ కుమార్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ శరత్, సంబంధిత రెవెన్యూ సిబ్బంది, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, శ్యామ్, అర్చకులు శంకర్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో నష్టాలను మిగిల్చిన భారీ వర్షం.....

## వరద బాధిత ప్రాంతాలలో పర్యటించిన డీసీసీ అధ్యక్షుడు...





**అక్షరవిజేత మామడ:**నిర్మల్ జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలతో పలు మండలాల్లో పంట పొలాలు నీట మునిగాయి. శనివారం డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు నిర్మల్ నియోజకవర్గంలోని లక్ష్మణచందా మండలం మునిపల్లి, చింతల్ చాంద గ్రామాల్లో పర్యటించారు. రైతులతో మాట్లాడారు. రైతులు ఎంతో కష్టపడి సాగు వేసిన వరి, మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ ఇతర పంటలు భారీ వర్షాలతో పూర్తిగా దెబ్బతిన్నాయని, వందల ఎకరాల్లో వరద నీరు చేరి పాడైపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలతో కరెంట్ సమస్యలు, రవాణా అంతరాయం, గ్రామీణ రహదారులు దెబ్బతినడం, గృహాలు కూలిపోవడం, పలు చెరువులు పొంగిపోవడం వంటి సమస్యలు ఏర్పడ్డాయని అన్నారు. శ్రీహరి రావు జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు తో మాట్లాడి స్థానిక పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్, ఇతర అధికారులతో మాట్లాడి తక్షణమే పంటల నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల కష్టం వృథా కాకుండా ప్రభుత్వం తక్షణమే నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందిస్తుందని అన్నారు. సంబంధిత అధికార యంత్రాంగం పంటల పరిస్థితి పరిశీలించి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మునిపెల్లి గ్రామంలో మహిళలతో మాట్లాడారు. ఉప్పొంగి ప్రవేశించిన గోదావరిలో చిక్కుకొని బయటకు వచ్చిన పశువుల కాపరి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఇందులో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమరెడ్డి అబ్దుల్ ఆది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒడ్నాల రాజేశ్వర్,మధుకర్ రెడ్డి, వేణుగోపాల్, సాగర్ రెడ్డి, భుజంగా శ్రీనివాస్ రెడ్డి,ఆత్మ చైర్మన్ రామ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, నరేష్ రెడ్డి, కాలగిరి గంగారెడ్డి, బూరాజ్,శ్రీనివాస్, మహేందర్, నిమ్మ సాయన్న, లింగారెడ్డి గంగాధర్ గౌడ్, జీషాన్ అలీ, సామ వికాస్ రెడ్డి, అమృత్ తదితరులు ఉన్నారు,



# ఓటర్ పోలింగ్ కేంద్రాల పై అన్ని పార్టీల నాయకులతో సమావేశం

**అక్షర విజేత ,గణపురం:** గణపురం మండలం మండల పరిషత్ కార్యాలయంలో గణపురం మండల ఎంపీడీవో ఎల్. భాస్కర్ ఆధ్వర్యంలో రెండవ ఆర్డినరీ ఎన్నికలు గ్రామ పంచాయితీలలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో భాగంగా తయారు చేసిన ఓటర్ల లిస్ట్ పోలింగ్ కేంద్రాల పై అన్ని పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు వివిధ అంశాలపై అడిగిన విషయాలపై వివరించారు. పోలింగ్ స్టేషన్ వారిగా ఓటర్ల వివరాలు గల స్టేట్మెంట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎల్ భాస్కర్ అన్నిపార్టీలప్రజాప్రతినిధులకుఅందజేయడం జరిగింది.

# ఓటర్ జాబితాలో తప్పులు, అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి: డీపీవో శ్రీనివాస్



**అక్షరవిజేత మామడ :** గ్రామ పంచాయతీల ఓటర్ జాబితా ఇప్పటికే ప్రదర్శించామని ఏదైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని మామడ డీపీవో శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అన్నీ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. ఈ జాబితాపై అభ్యంతరాలు శనివారం స్వీకరించి తుది జాబితాను వచ్చే నెల 2న ఫొటోలతో అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఇందులో ఎంపీడీవో సుశీల్ రెడ్డి, ఆయా పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలి

**తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ కార్యదక్షత అభినందనీయం.**

**కమిటీ సభ్యులను సేవా కార్యక్రమాల వైపు నడిపించడం అమోఘం.**

**హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్,మరియు ఫౌండర్ బొడ్డపాటి దాసు.**

**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బిల్లుపాడులో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ.**





**అక్షర విజేత తల్లాడ:-** సమాజంలో ప్రతి ఒక్కరు సేవా భావంతో ఉండాలని హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్,ఫౌండర్ బొడ్డపాటి దాసు,తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ అన్నారు.శనివారం తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో హ్యూమన్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ తెళ్ళూరి చిన్న ఏసు కుమార్తె తేజశ్రీ పుట్టినరోజు సందర్భంగా ముఖ్యఅతిథి తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ విచ్చేసి 20 మందికి పైగా వృద్ధులు, వికలాంగులు,నిరుపేదలకు వితరణ చేసిన దుప్పట్లను హ్యూమన్ రైట్స్,తల్లాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.22 సంవత్సరాలుగా తేజశ్రీ పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు సేవలందించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోదుగు జయరాజు,గౌరవాధ్యక్షులు ఎండి ముస్తఫా,గౌరవ సలహాదారు మునుకూరి అప్పిరెడ్డి,ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శి గొర్ల శ్రీనివాసరావు,హ్యూమన్ రైట్స్ నేషనల్ ఉమెన్స్ వింగ్ యనమల రుక్మిణి,తెళ్లూరి నాగమణి,భాను తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2,3,4 తేదిలలో మండల స్థాయి ఎస్.జి.ఎఫ్ పోటీలు

**అక్షర విజేత:చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లో సెప్టెంబర్ 2,3,4 తేదీలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జి ఎఫ్) పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల ఎస్.జి.ఎఫ్ అధ్యక్షులు పావని,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇర్షద్,కన్వీనర్ కనకం సమ్మయ్యలు తెలిపారు. రెండవ తేదీన అండర్ 14, అండర్ 17 విభాగాలలో బాలురకు ఖోఖో,కబడ్డీ, వాలీబాల్,అథ్లెటిక్స్, అంశాలలో,మూడవ తేదీన బాలికలకు,కబడ్డీ, వాలీబాల్,అథ్లెటిక్స్ ఖోఖోఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో ప్రతిభ చాటిన క్రీడాకారులను జిల్లా స్థాయిలో పాల్గొనే మండల జట్టుకు ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ప్రతి గేమ్ కి ఐదుగురు పోటీల్లో పాల్గొనుటకు ఆసక్తిగల పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు జారీ చేసిన బోనఫైడ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకురావలన్నారు అలాగే ఆధార్ కార్డు జిరాక్స్ తో రావాలని సూచించారు.

# 5 తులాల బంగారంతో పాటు వినాయకుని నిమర్జనం

**చాకచక్యంగా శ్రమించి బంగారం వేలికి తీసిన మున్సిపల్ సిబ్బంది.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తుర్కయంజాల్ మాసబ్ చెరువు వద్ద హస్తినాపూర్ నివాసితులు అయినా గిరిజ కుటుంబ సభ్యులతో వచ్చి విగ్రహానికి ఉన్న 5తులాల బంగారం చూసుకోకుండా శనివారం పొరపాటున వారే నిమజ్జనం చేశారు. పొరపాటు జరిగిన విషయం తెలుసుకొని మున్సిపాలిటీ నోడల్ అధికారులు బి.వినయ్ కుమార్, జి.శ్రీధర్ రెడ్డి కి సమాచారం ఇవ్వగా సిబ్బంది వెంటనే స్పందించి జెసిబి డ్రైవర్ సహాయంతో చాకచక్యంతో విగ్రహాలని బయటికి తీసి అందులో విగ్రహానికి ఉన్న 5 తులాల బంగారాన్ని తీసి వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. దీనికివారు సంతోషించి మున్సిపల్ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా గణేశ్ నవరాత్రులు





**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132వ డివిజన్‌లో గణేశ్ నవరాత్రులలో భాగంగా నాలుగవ రోజు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఎంసీఎంఏ సొసైటీ శ్రీ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కమిటీ ప్రెసిడెంట్ బలరాం, జనరల్ సెక్రటరీ బాల్రాజ్, కోశాధికారి పరమేష్, కమిటీ సభ్యులు, యువత సభ్యుల సమన్వయంతో ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి.మహానగర ఉత్సవ కమిటీకి చెందిన కుమార్ పర్యవేక్షణలో ప్రతిసంవత్సరం నిర్వహించే గణపతి ప్రతిష్టా మరియు పూజా కార్యక్రమం ఈసారి కూడా భక్తిశ్రద్ధలతో సాగింది. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యక్ష పూజా కార్యక్రమంలో పాల్గొని మంగళహారతి చేశారు.ఈ సందర్భంగా వినాయకుని స్మరించుకుంటూ, సమాజంలో ఉన్న సకల విఘ్నాలు తొలిగి అందరిపై కృప కటాక్షాలు ఉండాలని భక్తులు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో సంపత్ మాధవ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, నాగేష్ రెడ్డి, బాపు లక్ష్మణ్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 11కేవీ బుద్ధారం ఫీడర్ లో కొత్త బ్రేకర్ ఏర్పాటు



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని11 కెవి బుద్ధారం ఫీడర్ కు నూతనంగా బ్రేకర్ ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్చూర్ నాయక్ శనివారం తెలిపారు.ఈ బ్రేకర్ అమర్చడం వల్ల నగరంపల్లి, బుద్ధారం వినియోగదారులకు విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించడం జరుగుతుందని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్చూర్ నాయక్ తెలిపారు. ఆయన చేతుల మీదుగా కొత్త బ్రేకర్ ను ఛార్జ్ చేశారు.వారి వెంట డిఇ పాపి రెడ్డి ,ఏ డి ఈ ప్రొటెక్షన్ ప్రశాంత్ రెడ్డి, ఏఈ వెంకటరమణ సబ్ ఇంజనీర్ రజినీకాంత్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారుల దినోత్సవం సందర్భంగా విజేతలకు బహుమతులు

### సూరారం ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే పద్మ



**అక్షర విజేత,మహదేవపూర్:** క్రీడాకారుల దినోత్సవం సందర్భంగా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని ఎస్సీ కాలనీ ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే పద్మ ఆధ్వర్యంలో పిల్లలకు శనివారం ఆటల పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా.ఆమె మాట్లాడుతూ.తన అద్భుతమైన ఆటతీరుతో కోట్లాదిమంది దేశ ప్రజల మనస్సు గెలుచుకున్న హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్పోర్ట్స్ డ్రెస్సులు విజేతలకు పంపిణీ చేశారు యువత చదువుతోపాటు కాస్త క్రీడల్లో రాణించాలని మంచిగా చదివి తల్లిదండ్రులకు రాష్ట్రానికి ఈ దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయలు జి లక్ష్మణ్ పి శ్రావణ్ కుమార్ కె ప్రసన్న మరియు విద్యార్థులు ఉన్నారు.

## కర్బుజా కాయ మీద గణపతి చిత్రం వేసిన రామకోటి రామరాజు

### వినాయక నవరాత్రుల్లో అపురూపం చిత్రం ఆవిష్కరణ

### అద్భుత కళకు భక్తుల అభినందనల వెల్లువ



**అక్షర విజేత గజ్వేల్ :** వినాయక నవరాత్రోత్సాల్లో కళను ఉపయోగించి ఎన్నో విధాలుగా ఎన్నో రకాల చిత్రాను చిత్రించి భక్తిని చాటుకుంటున్నారు. అదే విధంగా శనివారం రోజు ఓ భక్తుడు కర్బుజా కాయ మీద అద్భుతంగా గణపతి చిత్రాన్ని అపురూపంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ప్రత్యేక పూజా నిర్వహించి తన అపారమైన భక్తిని చాటుకున్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవ స్థాపక అధ్యక్షులు భక్తిరత్న, కళారత్న సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అనే భక్తుడు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ అన్ని విఘ్నాలు తొలగించే విగ్నేశ్వరుణ్ణి నవరాత్రులు పూజించి ముక్తిని పొందుతారన్నారు. నాలో ఉన్న ఆధ్యాత్మిక కళతో ఎన్నో రకాల భగవంతుని చిత్రాలు చిత్రించానన్నారు. భగవంతుణ్ణి స్మరించుకుంటూ కర్బుజా కాయ మీద గణపతిని చిత్రించానన్నారు. ప్రకృతిలో లభించే ప్రతి దాన్ని ఉపయోగించి వినాయకుణ్ణి తయారు చేసుకోవచ్చని రామకోటి రామరాజు అనే యువ భక్తుడు. నిరూపించారు.

## ఏదులాపురం మున్సిపాలిటీలో 46 కుటుంబాలకు సాయం





**అక్షర విజేత ఏదులాపురం మున్సిపాలిటీ :-** పరిధిలో జూలై 16 నుంచి ఆగస్టు 29 మధ్య మరణించిన 46 కుటుంబాలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున శనివారం ఆర్థిక సాయం అందజేశారు. జలగం నగర్, గుర్రాలపాడు, వెంకటగిరి, గుదిమళ్ళ, తెల్దారుపల్లి, మద్దులపల్లి, బారుగూడెం, ఏదులాపురం, రెడ్డిపల్లి, రాజీవ్ గృహకల్ప, టీఎన్జీవోస్ కాలనీ, ఇందిరమ్మకాలనీ, పెద్దతండా, నాయుడుపేట, ముత్తగూడెం ప్రాంతాల్లోని కుటుంబాలకు ఈ సహాయం చేరింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అలాగే మంత్రి పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోప్ స్కిప్పింగ్ లో శ్రీబిందు, శ్రీసింధులకు జాతీయ అవార్డు

### బాలికలను సన్మానించిన క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** నగరంలోని పికెట్ స్కూల్ లో జరిగిన 54వ జాతీయ స్థాయి అండర్ 19 రోప్ స్కిప్పింగ్ లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం మంతన్ గౌరెల్లి గ్రామానికి చెందిన అక్కా, చెల్లెళ్ళు సత్తా చాటారు. 25 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో శ్రీబిందు, శ్రీసింధులు జాతీయ స్థాయి అవార్డు సాధించారు. ఈ సందర్భంగా వారిని తెలంగాణ రాష్ట్ర క్రీడశాఖమంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిలు సన్మానించారు. మునుముందు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, బలరాం రెడ్డి, శరత్ బాబు, బాలికల తల్లిదండ్రులు డా.జ్యోతి, జైపాల్ నాయక్ లు పాల్గొన్నారు.

# సిపిఎం, సిఐటియు నాయకులను ముందస్తు అరెస్టు

### ప్రజా సమస్యల పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి లేదు.

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ అన్నారు. వర్షాకాలం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో శనివారం సిపిఎం నాయకులను ముందస్తు అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామేలు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి లేదని ఎద్దేవ చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతారని ఇలాంటి అక్రమ అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదు. రైతు భరోసా కింద ఇచ్చే పెట్టుబడి సాయం రైతులకు పూర్తి స్థాయిలో ఇవ్వడం లేదు. గ్యాస్ సబ్సిడీ, మహిళ సాధికారిత పథకాలు అమలుకు నోచుకోవడం లేదు. గ్రామాల్లో సర్పంచులు లేక సమస్యలు పేరుకుపోతున్నాయి. ప్రత్యేక అధికారులు గ్రామాలను పర్యవేక్షించడం లేదు. రామోజీ ఫిలిం సిటీ ఆధీనంలో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను త్వరగా తేల్చాలని డిమాండ్ చేశారు. 2007లో దండు మైలారం సర్వే నెంబర్ 174 లో 106 మంది పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇచ్చిన వారికి ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. కప్పపహాడ్ గ్రామంలో 98 ఎకరాలు మిగులు భూమిని సాగు చేసుకున్న ప్రజలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు, సిపిఎం నాయకులు స్వప్న, అరుణ, యాదగిరి, దశరథ, రామోజీ ఫిలిం సిటీ ఇళ్ల స్థలాల బాధితులు బాలరాజ్, పుష్ప, కాంతమ్మ, బాలమణి, మణెమ్మ, భారతమ్మ తదితరులు ఉన్నారు

# ప్రధాని మోదీ మాతృమూర్తి పై అసభ్యకర భాష , దూషణలు కాంగ్రెస్ కుసంస్కారానికి నిదర్శనం

### రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి

### బిజెపి మండల అధ్యక్షుడు మొగిలి మహేష్



**అక్షర విజేత, చొప్పదండి :** చొప్పదండి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో చొప్పదండి మండలంలోని ఆర్నకొండ గ్రామంలో రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ లో పాల్గొన్న సభా వేదికపై నుంచి ప్రధాని మోదీ మాతృమూర్తిని దూషిస్తూ , అసభ్యకర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ కుసంస్కారానికి నిదర్శనమని బీజేపీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ అన్నారు. ప్రధాని మోదీ తల్లిపై కాంగ్రెస్ వ్యాఖ్యలను నిరసిస్తూ మండల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న. .. మొగిలి మహేష్ . మాట్లాడుతూ ప్రధాని మోదీ తల్లి గురించి అసభ్యకర వ్యాఖ్యలు , దూషణలతో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాల స్థాయికి చేరుకుందన్నారు. ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేస్తున్న పనికిమాలిన రాజకీయాలను చూసి దేశవ్యాప్తంగా ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. మోదీ తల్లి పై రాహుల్ గాంధీ బీహార్లో నిర్వహించిన సభా వేదికగా ప్రధాని మోదీ తల్లిపై దూషణలు తలెత్తినందున ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని మహేష్ డిమాండ్ చేశారు. మోడీ తల్లి పేదరికంలో నుంచి వచ్చిన విలువలు నేర్పారని, అందువల్లే మోదీ ప్రధాని స్థాయికి చేరుకున్నారన్నారు. ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతుందని మహేష్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాజీ మండలాధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి ,మొగిలి సారయ్య, మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, పెద్ది వీరేశం, ఎడ్ల సురేష్, దామెర మధుసూదన్ రెడ్డి, సాదుల రమేష్, కుక్కల అంజయ్య, గుండె వెంకటేష్ గసికంటి రవి , గొల్లపల్లి మునీందర్, కదారి హనుమంతు, మడ్డి పరశురాములు, దీకొండ అశోక్, యముండ్ల బక్కయ్య, ఇరుకుల్ల బాబు, జక్కుల జనార్ధన్, జంపయ్య తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ కార్యదర్శి పై చర్యలు సరే.కానీ స్పెషల్ ఆఫీసర్ రామ్ రెడ్డి పై చర్యలేవి

### పంచాయతీ కార్యదర్శి దళితుడు కాబట్టి చర్యలు తీసుకున్నారా.రామ్ రెడ్డి రెడ్డి కులం కాబట్టి చర్యలు తీసుకోలేదా .

### అధికారులపై చర్యలు తీసుకునే విషయంలో కులవ్యక్షత పాటిస్తున్న జిల్లా కలెక్టర్.

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసానిపల్లి రాజు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో విష జ్వరాల వల్ల ప్రజలు గత రెండు నెలలుగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. డెంగ్యూ జ్వరం వల్ల కేవలం10 రోజుల్లో ముగ్గురు యువకులు మరణించడం జరిగింది. ఇట్టి విషయంలో జిల్లా కలెక్టర్ మరియు అడిషనల్ కలెక్టర్ జిల్లా ఉన్నతాధికారులతో గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. పారిశుద్ధ లోపం వల్ల గ్రామంలో విష జ్వరాలకు విజృంభిస్తున్న తరుణంలో పారిశుద్ధం సరిగ్గా జరగలేదని పంచాయతీ కార్యదర్శి శైలేష్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శి పైన చర్యలు సరే.కానీ దీనికి ప్రధాన బాధ్యుడైన స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ రామ్ రెడ్డి పైన చర్యలు ఎందుకు తీసుకోలేదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పోసానిపల్లి రాజు ప్రశ్నించారు. గ్రామ కార్యదర్శి దళితుడు కాబట్టి చర్యలు తీసుకున్నారు. స్పెషల్ ఆఫీసర్ రామ్ రెడ్డి రెడ్డి కులానికి సంబంధినవాడు కాబట్టే రామ్ రెడ్డి పైన చర్యలు కలెక్టర్ తీసుకోలేదా అని ప్రశ్నించారు. గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న జగదేవపూర్ మండలానికి బాస్ అయినా ఎంపీడీవో రాంరెడ్డి స్పెషల్ ఆఫీసర్ రెండు నెలలుగా విష జ్వరలతోటి గ్రామంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసి కూడా పై అధికారులకు ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా తిమ్మాపూర్ గ్రామానికి శానిటేషన్ కీ కావలసిన నిధులు మంజూరు చేయమని జిల్లా కలెక్టర్ కి ప్రపోజల్ పంపకుండా గ్రామంలో పారిశుద్ధం పనులు నవ నామమాత్రంగా చేపించి చేతులు దులిపెసుకున్న స్పెషల్ ఆఫీసర్ అయిన రామ్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి. ఒకవేళ సస్పెండ్ చేయకపోతే కలెక్టర్ కుల వివక్షత పాటిస్తున్నట్టే స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ప్రధాన బాధ్యుడు అయినా స్పెషల్ ఆఫీసర్ పైన చర్యలు తీసుకోకుండా కిందిస్థాయి ఆఫీసర్ అయిన గ్రామ కార్యదర్శి పైన చర్యలు తీసేసుకొని చేతులు దులుపుకుందామని చూస్తున్నారా అని ప్రశ్నించారు. కలెక్టర్ వెంటనే సమగ్ర విచారణ జరిపి గ్రామ కార్యదర్శికి ఎంత బాధ్యత ఉందో అంతకంటే ఎక్కువ బాధ్యత స్పెషల్ ఆఫీసర్ పైన ఉంటుంది కాబట్టి రామ్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంలో రామ్ రెడ్డి పైన చర్యలు తీసుకోకుంటే పోరాటం తప్పదని స్పష్టం చేశారు.

# నవాబుపేట లో ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఇంటికి కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత:చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నవాబుపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతరలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు, అంగన్వాడీలు స్కూల్, కిచెన్ షెడ్లు,అదనపు భవనాలు, సీసీ రోడ్లు గ్రామ మంచినీటి సౌకర్యానికి అవసరమైన గ్రామ పేద ప్రజలకు ఆరోగ్య పరమైన సహాయాలు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఎల్ఓసిలు, పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సమీక్ష సమావేశాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ నరేందర్ సింగ్,పచ్చిమట్ల జగన్,అందె సురేష్,ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందె మేకల పరశు రాములు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి షాబోద్దీన్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కాంతాల మహిపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ రాణా ప్రతాప్ హుస్నాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి కుతుబుద్దీన్,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి గ్రామ శాఖల అధ్యక్షులు కాశవేణి శివ కుమార్,వంగ కనకయ్య, వంటకాల సంపత్ రెడ్డి, పీచు మల్లారెడ్డి, గాదాపాక సునీల్, సందబోయిన సంపత్, ఎలగందుల లక్ష్మణ్ ,సంపత్ యాదవ్ తాజా మాజీ ప్రతినిధులు శ్రీమూర్తి రమేష్,సుద్దాల ప్రవీణ్,గ్రామ ఉపాధ్యక్షుడు కొక్కిస శ్రీనివాస్ మండల సీనియర్ నాయకులు పోలు శ్రీనివాస్ ఖాతా తిరుపతి, సాంబారీ బాబు, జైపాల్ రెడ్డి,కొండల్ రెడ్డి, ఠాగూర్ దిలీప్ సింగ్, గుళ్ళ రాజు, యాదగిరి మండల యువజన నాయకులు వర్కోలు సంతోష్ ,గొట్టే రఘుబాబు, జిల్లెల్ల రమేష్, బోయిని ప్రశాంత్, మేకల రాజేందర్, కాషాపాక సంపత్ ,బోయిని చింటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా ఉద్యోగం విరమణ అభినందన సమావేశం



**అక్షర విజేత, చొప్పదండి :** చొప్పదండి పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల చొప్పదండిలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఇనుగుర్తి సత్యనారాయణ ఉద్యోగ విరమణ అభినందన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంఈఓ పి. మోహన్, ఇప్పనపల్లి సాంబయ్య , కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డిలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సత్యనారాయణ సేవలు అభినందనీయం అని వారు క్రమశిక్షణ, కష్టపడే మనస్తత్వం, సహనం వల్లనే ఇంతటి ఘనతను సాధించి అందరి అభిమానాన్ని చూరగొన్నారని కొని యాడారు. సాంబయ్య మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్ల ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని వృత్తిపట్ల అంకితభావంతో కృషిచేసిన ఉపాధ్యాయులు విద్యార్థుల హృదయాలలో చిరస్థాయిగా నిలచిపోతారని అన్నారు. పద్మాకర్ రెడ్డి ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని వీరి మార్గ నిర్దేశనం నేటి తరానికి ఎంతైనా అవసరమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు సత్యనారాయణ ఎనలేని సేవలు అందించారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని సత్యనారాయణ ని ఘనంగా సన్మానించారు.

## గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా

### మార్గ దర్శి యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా అన్నారు. జిల్లా కేంద్రంలోని నల్లాల బావి వద్ద మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో 25వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన గణేశుడు విగ్రహ వద్ద శనివారం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుల మతాలకతీతంగా గణపతి నవరాత్రి ఉత్సవాలతోపాటు నిమజ్జనంను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేక అలంకరణను ఏర్పాటు చేయటం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో మార్గదర్శి యూత్ గౌరవ అధ్యక్షుడు నేరెళ్ల మధు గౌడ్, అధ్యక్షులు సలిగంటి శ్రీనివాస్, గోపగాని గిరి,కె,సూరయ్య, నేరెళ్ల నరేష్ మిథున్, ఎతిన్, రామినేని శ్రీనివాస్, కారింగుల వేణు, రాజేష్,పోలగాని ఉపేందర్, గుణగంటి మధు తదితరులు పాల్గొన్నారు.

# బైండోవర్ నిబంధనలకు కట్టుబడి ఉండాలి





**సమస్యలు సృష్టించిన, ప్రోత్సహించిన, సహకరించిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు.**

**అసాంఘిక కార్యక్రమాలు, గంజాయి వినియోగం, రవాణాకు సంబంధించి సమాచారాన్ని పోలీసు వారికి అందించాలి.**

**నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**

**ఇన్స్పెక్టర్ వెంకటయ్య**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పాత నేరస్తులకు, హిస్టరీ షీట్స్ కలిగిన వ్యక్తులకు, గంజాయి కేసులో ఉన్న నిందితులకు చట్టపరిధిలో నడుచుకోవాలని అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ సూర్యాపేట సబ్ డివిజనల్ పరిధిలో పోలీస్ స్టేషన్ ల నందు నమోదు కాబడిన పాత నేరస్తులకు, హిస్టరీ షీట్స్ కలిగిన వ్యక్తులకు, గంజాయి కేసుల్లో ఉన్న నిందితులకు ఈరోజు సూర్యాపేట పట్టణంలో రవి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు సూర్యాపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ చట్టాల గురించి, వ్యక్తిగత ప్రవర్తనల గురించి, ప్రవర్తనలో మార్పుల గురించి, చట్ట పరిధిలో నడుచుకోవడం మొదలగు అంశాల గురించి అవగాహన కల్పించారు. అలవాటుగా సమస్యలు సృష్టించే వారిని, నేరాలకు పాల్పడే వారిని, గంజాయి రవాణా వినియోగం చేసే వారిని హెచ్చరించారు. అలవాటుగా అదే రకమైన నేరానికి పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపుతామని తెలిపారు. ఇలాంటి వ్యక్తులను ముందస్తుగా కౌన్సెలింగ్ నిర్వహిస్తాము, బైండోవర్ చేయడం జరుగుతున్నది, బైండోవర్ అనేది మళ్లీ నేరానికి పాల్పడను అని ఇచ్చే హామీ, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే అలాంటివారిని పూచి నగదును జమ చేయిస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో పట్టణాల్లో శాంతియుత వాతావరణం కోసం పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందని ఎవరైనా వ్యక్తులు ఇతరులను ఇబ్బందులకు గురి చేయడం సమస్యలు సృష్టించడం సమస్యలు సృష్టించే వారిని ప్రోత్సహించడం సహకరించడం లాంటివి చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్లో నందు ఒకసారి నేర ప్రవర్తన కలిగిన వ్యక్తిగా నమోదు చేయబడితే భవిష్యత్తులో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఉద్యోగాలు పొందే విషయంలో, విదేశాలకు వెళ్లే క్రమంలో ఇబ్బందులు ఎదురవుతాయని గుర్తు చేశారు. గంజాయి మత్తులో భవిష్యత్తును కోల్పోతున్న యువతను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని గుర్తు చేశారు. గంజాయి మాదకద్రవ్యాల వల్ల యువశక్తి నిర్వీర్యం అవుతున్నదని యువత ఇలాంటి వాటి నుండి దూరంగా ఉండాలని ఎస్పి కోరారు. చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తిగా పోలీస్ స్టేషన్ నందు రికార్డులో నమోదైన వ్యక్తి 10 సంవత్సరాల కాలంలో ఎలాంటి నేరానికి పాల్పడకుండా ఉన్నట్లయితే అలాంటి వ్యక్తుల యొక్క పేర్లను తొలగించడానికి పోలీస్ శాఖ ప్రయత్నం చేస్తుందని హామీ ఇచ్చారు. ఒక వ్యక్తిని మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేయడం అనేది నేరమని తెలిపారు, సంప్రదాయమైన ఉత్సవాలను ప్రజలందరూ మతాలకతీతంగా కలిసిమెలిసి జరుపుకోవాలని ఎక్కడ కూడా ఇతరులను ఇబ్బందులకు గురి చేయకుండా సంతోషకరంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని కోరారు. చట్టాలపై ప్రతి పౌరుడు కనీస అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు మాదకద్రవ్యాలు చాలా తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని వీటి అనర్ధాల గురించి ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలీస్ రికార్డ్స్ నందు నమోదైన పాత నేరస్తులపై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు. నందు సూర్యాపేట డివిజన్ పరిధిలో పోలీస్ స్టేషన్లో నందు పాత నేరస్తులుగా ఉన్న గంజాయి రవాణా వినియోగం కేసులో ఉన్న సుమారు 200 మంది హాజరయ్యారు. సమావేశం నందు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, రాజశేఖర్, నాగేశ్వరరావు, నరసింహారావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డివిజన్ పరిధి ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్ సేవలు భేష్







**ప్రశంసించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలతో నిజామాబాద్ జిల్లాలో వరద ప్రభావానికి లోనైన ప్రాంతాలలో ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు అందించిన సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అభినందించారు. జాతీయ, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు కనబరచిన తెగువ, కృషి కారణంగా జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణనష్టం వంటి సంఘటనలు చోటుచేసుకోకుండా నివారించగలిగామని అన్నారు. వరదల వల్ల జల దిగ్బంధంలో చిక్కుకుపోయిన ఆయా గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో విపత్తు ప్రతిస్పందన దళాలు సాహసోపేతమైన కృషిని కనబర్చాయని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు ఆధునిక పరికరాలతో రక్షణ చర్యలు చేపట్టాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో బోట్ల సహాయంతో పాటు ట్రాక్టర్లు, జేసీబీల ద్వారా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో విపత్తు ప్రతిస్పందన దళాలు ఎంతో గొప్పగా సేవలు అందించాయని అన్నారు. ఎగువ ప్రాంతాల నుండి వరద పోటెత్తడంతో నిజామాబాద్ జిల్లాలోని మంజీరా పరీవాహక ప్రాంతాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయని గుర్తు చేశారు. ఇతర ప్రాంతాల నుండి రాకపోకలు తెగిపోయి వరద నీరు గ్రామాలలోకి వచ్చి చేరుతున్న క్రమంలో జిల్లా యంత్రాంగం తక్షణమే అప్రమత్తమై విపత్తు ప్రతిస్పందన దళాల సేవలను వినియోగించుకుందని కలెక్టర్ తెలిపారు. సమాచారం అందించిన వెంటనే విపత్తు ప్రతిస్పందన దళాలు వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకొని తక్షణ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయని అన్నారు. బోధన్ మండలం హంగర్గ గ్రామంలో వరదల్లో చిక్కుకున్న సుమారు 480 మందిని ఎన్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు రెస్క్యూ చేశాయని అన్నారు. అదేవిధంగా రెంజల్ మండలం కందకుర్తి వద్ద సీతారాం త్యాగి మహారాజ్ ఆశ్రమంలో వరదలలో చిక్కుకున్న 8 మందిని విపత్తు సహాయక బృందాలు ప్రాణాలకు తెగించి కాపాడారని, ఆశ్రమంలోని మూగ జీవాలకు కూడా అవసరమైన మేత, నీటి వసతిని సమకూర్చారని కలెక్టర్ వివరించారు. సాలూర మండలంలోని మందర్న, హున్సా, ఖాజాపూర్ గ్రామాలలో జలదిగ్బంధంలో చిక్కుకున్న 120 మందిని బోట్ల ద్వారా ఎస్.డీ.ఆర్.ఎఫ్, 7వ పోలీస్ బెటాలియన్ బృందాలు రక్షించాయని తెలిపారు. సుమారు 12 అడుగుల ఎత్తుతో కొనసాగిన



వరద ప్రవాహ ఉద్ధృతిని దాటుకుని ప్రజలను సురక్షిత ప్రదేశాలకు చేర్చారని అన్నారు. ముత్యాల చెరువు తెగడంతో దర్పల్లి మండలం వాడి గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టగా, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందం హుటాహుటిన చేరుకొని సహాయక చర్యలు కొనసాగించిందని తెలిపారు. ఇదే రీతిలో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో వరదలలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు చేరవేసేందుకు ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు సాహసోపేతమైన కృషిని కొనసాగించాయని కలెక్టర్ అభినందించారు.

# డాక్టర్ రాములు నాయక్ మృతి చాలా బాధాకరం

**డాక్టర్ రాములు నాయక్ మృతి దేవరకొండ నియోజకవర్గ ప్రజానీకానికి తీరనిలోటు.**

**డాక్టర్ రాములు నాయక్ పేద ప్రజలకు చేసిన సేవ చిరస్మనీయం**

**వైద్యవృత్తిలో ఎందరికో సేవలు అందించిన మహెూన్నత వ్యక్తి రాములు నాయక్**





**అక్షరవిజేత. దేవరకొండ :** డాక్టర్ రాములు నాయక్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో రాములు నాయక్ మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఎన్ రాములు నాయక్ మృతి దేవరకొండ నియోజకవర్గ ప్రజానీకానికి తీరనిలోటు అని అన్నారు.డాక్టర్ రాములు నాయక్ పేద ప్రజలకు చేసిన సేవ చిరస్మనీయం అని ఆయన కొనియాడారు.పవిత్రమైన వైద్య వృత్తినే దైవంగా భావించే మహెూన్నత వ్యక్తి డాక్టర్ రాములు నాయక్ అని అన్నారు.అందరితో స్నేహంగా ఉండి, సమాజంలో గౌరవమైన స్థానాన్ని సంపాదించుకున్న మహెూన్నతమైన వారు డాక్టర్ రాములు నాయక్ అని ఆయన తెలిపారు. డాక్టర్ రాములు నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వైద్యులు దేవుళ్ళతో సమానం అన్న పదానికి అర్థంలాంటి వారు డాక్టర్ రాములు నాయక్ అని అన్నారు.దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరిండెంట్ గా సుధీర్ఘ సేవలు అందించి పేద ప్రజల జీవితంలో ఆపద్బాంధవుడుగా నిలిచిన వ్యక్తి డాక్టర్ రాములు నాయక్ అని ఆయన అన్నారు.డాక్టర్ గా మీ ప్రస్థానం మొదలుకొని ఆసుపత్రిలో సూపరిండెంట్ గా సేవలు చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.అర్థ రాత్రి సమయాల్లో కూడా మీకు నేనున్నాను అంటూ వైద్య సేవలు అందించడంలో మీ కృషి అద్భుతం అని ఆయన కొనియాడారు.పవిత్రమైన వైద్య వృత్తినే దైవంగా భావించే మహెూన్నత వ్యక్తి,అందరితో స్నేహంగా ఉండి,సమాజంలో గౌరవమైన స్థానాన్ని సంపాదించుకున్న డాక్టర్ ఎన్ రాములు నాయక్ అని ఆయన అన్నారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** రాహుల్ గాంధీ ఘాట్ బంధన్ కార్యక్రమంలో ప్రధాని మోడీ తల్లి పై అవమానకర వ్యాఖ్యలు చేశారనిమల్యాల మండల కేంద్రంలోని కొత్తపేట ప్రాంతంలో మండల బీజేపీ శ్రేణులు శనివారం సాయంత్రం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకముందు స్థానిక అంగడి బజారులో దిష్టిబొమ్మ దహనాన్ని పోలీసులు అడ్డుకోవడంతో వెనుదిరిగిన బీజేపీ నాయకులు కొత్తపేట ప్రాంతంలో దహనం చేసి, నిరసనలు తెలియజేశారు.


# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు

**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** రాహుల్ గాంధీ ఘాట్ బంధన్ కార్యక్రమంలో ప్రధాని మోడీ తల్లి పై అవమానకర వ్యాఖ్యలు చేశారనిమల్యాల మండల కేంద్రంలోని కొత్తపేట ప్రాంతంలో మండల బీజేపీ శ్రేణులు శనివారం సాయంత్రం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకముందు స్థానిక అంగడి బజారులో దిష్టిబొమ్మ దహనాన్ని పోలీసులు అడ్డుకోవడంతో వెనుదిరిగిన బీజేపీ నాయకులు కొత్తపేట ప్రాంతంలో దహనం చేసి, నిరసనలు తెలియజేశారు.


# కాంగ్రెస్ ప్రభుత్వం శాసనమండలి సభ్యునిగా ప్రొఫెసర్ కోదండరాం



**అక్షర విజేత మహేశ్వరం :** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొ. కోదండరాంకు తిరిగి శాసనమండలి సభ్యునిగా గవర్నర్ కోటాకు మంత్రి వర్గం సిఫారస్ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కప్పాటి పాండురంగా రెడ్డి, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఒక సందర్భంలో కెసిఆర్ కంటే మిన్నగా సబ్బండ వర్గాల ఉద్యమ నాయకుడిగా అభిమానం పొందిన ప్రొ. కోదండరాం పై బిఆర్ఎస్ ఎన్నికుట్రలు,కుతంత్రాలు చేసిన న్యాయవాదులకు కోట్లరూపాయలు ఖర్చు చేసి సుప్రీం కోర్టు తీర్పుతో తాత్కాలిక పైచాసిక ఆనందం పొందినా కాంగ్రెస్ ప్రభుత్వం శాసనమండలి సభ్యునిగా ప్రొపెసర్ కోదండ రామ్ సార్ ని ప్రతిపాదిస్తూ తిరిగి గవర్నర్ ని కోరడం హర్షంచ దగ్గ విషయం అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ వర్గాలను, ముఖ్యంగా మేధావులకు నమ్మకాన్ని కలించే ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమ రేవంత్ రెడ్డి, నిర్ణయం తీసుకున్నారని పాండురంగా రెడ్డి అన్నారు.

# పిఆర్ టి యు ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో భారీ బైక్ ర్యాలీ



**అక్షర విజేత గజ్వేల్ :** పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పి ఆర్ టి యు రాష్ట్ర శాఖ హైదరాబాద్ ఇందిరాపార్కులో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహా ధర్నా సందర్భంగా శనివారం గజ్వేల్ పట్టణంలో పిఆర్ టీ యు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసు పల్లి శశిధర్ శర్మ, మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు కదిలి మహాధర్నానువిజయవంతం చేయాలని ఉద్యమాన్ని ఉధృతం చేస్తేనే సిపిఎస్ పథకం రద్దు అవుతుందని. సిపిఎస్ పథకం రద్దయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో పిఆర్ టీ యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఉడెం వేమారెడ్డి, సీనియర్ నాయకులు రామ కృష్ణారెడ్డి,గజ్వేల్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వంటేరు సత్యనారాయణ రెడ్డి తీగుళ్ల లింగం మర్కూక్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు తుమ్మ కుమార్ రాయపోల్ అధ్యక్షులు దుంబాల ఇంద్రసేనారెడ్డి,మహమ్మద్ బషీర్ అల్లూరి శివశంకర్ కొన్నే నరసింహులు,కనకరాములు మధుసూదన్ రెడ్డి, షాబుద్దీన్ శ్రీనివాస రావు,గుర్రం నాగరాజు, రాష్ట్ర నాయకులు,యు గణేష్ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ గజ్వేల్ నుండి ప్రజ్ఞాపూర్ వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.

# గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

**కందుకూరు / నేదునూరులో గణపతి మహారాజ్ కు పూజలు**







**అక్షర విజేత మహేశ్వరం :** రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, రైతులు పడుతున్న ఇబ్బందులు తొలగాలని మహా గణపతిని వేడుకున్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఇవాళ కందుకూరు మండలంలో పలు వినాయక మండపాలను దర్శించుకున్నారు. వరుణదేవుడు కరుణించాలని... రైతన్నలు, తెలుగు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. పూజక్రతువులో వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి... మండప నిర్వాహకులు కేఎల్ఆర్ ను ఘనంగా సన్మానించారు.

# బెల్లంపల్లి, దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ శిబిరం



**అక్షర విజేత బెల్లంపల్లి :** మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా దివ్యాంగ విద్యార్థులకు సహాయక ఉపకరణాల పంపిణీ కోసం ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు బెల్లంపల్లి మండల విద్యా అధికారి పోచయ్య తెలిపారు.ఈ శిబిరం వచ్చే నెల 1న బెల్లంపల్లి ప్రభుత్వ హైస్కూల్ ప్రాంగణంలో జరగనుంది. ఈ శిబిరానికి బెల్లంపల్లి, భీమిని, కన్నేపల్లి, నెన్నెల, తాండూర్, కాసిపేట, మండమ్రి మండలాలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన సూచించారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరుగనున్న ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలు అందజేయనున్నట్లు మండల విద్యా అధికారి పోచయ్య తెలిపారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పర్యవేక్షించిన పోలీసు అధికారులు



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలో గణేశ్ నవరాత్రుల సందర్భంగా నిర్వహించబోయే నిమజ్జనోత్సవాన్ని శాంతియుతంగా పూర్తి చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కమిషనర్ రమేష్, ఏసీపీ రవికుమార్, రూరల్ సీఐ హనూక్ పర్యటించి నిమజ్జన స్థలాలను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనోత్సవం సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ మరియు పోలీసు విభాగాలు సమన్వయంతో చర్యలు చేపడతాయని తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో లైటింగ్, తాగునీటి సదుపాయం, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించామని ఆయన వివరించారు. అలాగే, పోలీస్ అధికారులు మాట్లాడుతూ శాంతి భద్రతల కోసం అదనపు బలగాలను మోహరించడంతో పాటు ప్రతి చౌరస్తాలో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గణేశ్ నిమజ్జనోత్సవం శాంతియుతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తిగా సిద్ధంగా ఉంచినట్లు అధికారులు స్పష్టం చేశారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్



**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండల బిజెపి నాయకులు 4 గంటల సమయంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పైన చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రాహుల్ గాంధీ యొక్క దిష్టిబొమ్మను దహనం చేస్తారని సమాచారం మేరకు మండలం సంబంధించిన బిజెపి అధ్యక్షుడిని మరియు నాయకులను ప్రివెంటివ్ అరెస్టు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

# ఇ శ్రమ్ కార్డును సద్వినియోగం చేసుకోవాలి

**వనపర్తి జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్.**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ఇ-శ్రమ్ పోర్టల్‌ను ప్రారంభించిందని, అసంఘటిత కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్ అన్నారు. శనివారం అంబేద్కర్ చౌక్ లేబర్ అడ్డా లో ఇ ఆశ్రమ్ కార్డు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగానికి చెందిన కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకుంటే, వారికి రూ.2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుందన్నారు వాస్తవానికి, రిజిస్టర్డ్ కార్మికుడు ప్రమాదానికి గురైతే, మరణం లేదా అంగవైకల్యం సంభవించినట్లయితే, అతనికి రూ.2 లక్షలు బీమా సంస్థ చెల్లిస్తుందని,ఇది కాకుండా, కార్మికుడు పాక్షికంగా అంగవైకల్యం పొందితే, అప్పుడు అతనికి ఈ పథకం కింద లక్ష రూపాయలు లభిస్తుందన్నారు. అనంతరం పలువురికి ఇ శ్రమ్ కార్డులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రఫీ, మద్దిలేటి, నిశాంత్,సిఐటియు జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కట్టెకోలను సన్మానించిన ఇరువురు గురువులు

**సేవ పురస్కారాన్ని అందజేసిన ఆచార్యులు**

**తెలుగు భాషా ఉత్సవాలలో నరసయ్యకు అభినందనలు**





**అక్షర విజేత ఖమ్మం:-** సాహితీ లోకంలో ఉద్దండులైన ఇరువురు గురువులు ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కవి సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్యను ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరులోని టౌన్ హాలులో ఆగస్టు 29, 30, 31 తేదీలలో మూడు రోజులపాటు సేవ తెలుగు భాష, సాహితీ, సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో తెలుగు భాషా ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి హాజరైన కవులతో కవి సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల సమన్వయకర్తలు కరుణశ్రీ బోరభారతి దేవి, గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, కొణిదెల శోభ నేతృత్వంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో కట్టెకోల చిన నరసయ్య "సరిహద్దు సవాల్" శీర్షికన రాసిన కవితను ఆలపించారు. అనంతరం జరిగిన సన్మాన సభలో అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో నరసయ్యకు గురువులైన తిరుపతి విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్స్ లర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఆచార్య కొలకలూరి ఇనాక్, కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీత, ప్రముఖ కవి, రచయిత, సాహితీ విమర్శకులు ఆచార్యులు రాచపాలెం చంద్రశేఖరరెడ్డి ఇరువురు కట్టెకోలకు సేవ పురస్కార పత్రాన్ని, మెమెంటోను అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సేవ సంస్థ అధ్యక్షులు కంచర్ల సుబ్బానాయుడు తదితర ప్రముఖులు నరసయ్యను అభినందించారు.

# వినాయక నిమజ్జన ఊరేగింపుకి డీజేకి అనుమతులు లేవు

**చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు సీఐ వడ్డేపల్లి మురళీ హెచ్చరిక.**




**అక్షర విజేత ఖమ్మం:-** మండల కేంద్రమైన ముదిగొండ తో పాటు మండల పరిధిలోని గ్రామాలలో వినాయక నిమజ్జనానికి డిజేకి ఎటువంటి అనుమతులు లేవని ఎవరైనా చట్టాన్ని వ్యతిరేకించి డీజేను పెడితే చట్టం పరమైన చర్యలు తప్పవని మండల సీఐ వడ్డేపల్లి మురళీ హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకుని నిమజ్జన ఊరేగింపులో రాజకీయాలకు సంబంధించిన పాటలు గానీ, పెద్ద పెద్ద సౌండ్ బాక్సులతో ప్రజలకు ఇబ్బంది కలిగించిన, గొడవలు పెట్టుకున్న చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. నిమజ్జానికి కేటాయించిన సమయంలోనే మాత్రమే ఊరేగింపును ముగించుకొని నిమజ్జాన్ని ప్రశాంతంగా పూర్తి చేయాలని కోరారు. అత్యుత్సాహంతో అల్లర్లకు పాల్పడిన, బైకులతో రైసులు చేసిన, డీజేలను ఉపయోగించిన వెంటనే ఆ వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం ఊరేగింపు కొనసాగాలని మండలం మొత్తం పోలీస్ శాఖ పరిరక్షణలో ఉందని ప్రతి ఒక్కరు సహకరించాలని సిఐ మురళీ కొరారు.

# గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపాలు సందర్శించిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మహేశ్వరం మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం వినాయకుని దర్శించుకున్న కేఎల్ఆర్ , పలు వినాయక మండపాలను దర్శించుకున్నారు. వరుణదేవుడు కరుణించాలని... రైతన్నలు, తెలుగు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. పూజక్రతువులో వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి... మండప నిర్వాహకులు కేఎల్ఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేపా భాస్కర్ రెడ్డి, కిషన్ నాయక్, సిహెచ్ యాదయ్య, కాకి ఈశ్వర్ , అల్లే కుమార్, ఆవుల యాదయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారు గల లాజర్, ప్రేమలత,స్వర్ణకంటి ఆకాష్ , పి దేవేందర్, చందు, చెన్నయ్య, దర్శన్, కార్తీక్, సామయ్య, చంద్రయ్య, దానయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు,

# వరద నీటికి ధ్వంసమైన రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**అక్షర విజేత, రాయికల్:** ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు రాయికల్ మండలం మూటపెల్లి గ్రామంలోని మూట పెల్లి -ఇటిక్యాల్, భూపతిపూర్ ఎక్స్ రోడ్డు -మూట పెల్లి, మూట పెల్లి -కొత్తపేట్, మూట పెల్లి-ఒడ్డెర కాలనీ రోడ్డముల వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో రోడ్లు ధ్వంసం కాగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.గ్రామం కున్న మూడు వైపుల రహదారులు మూసుకుపోవడంతో అత్యవసర వైద్య అందాల్సివస్తే ఆదుకునేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. లోతట్టు ప్రాంత రోడ్డు కల్వర్టుల ఎత్తు, విస్తారం పెంచి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తీసుకువచ్చారు.రోడ్ డ్యాములు ధ్వంసం కావడంతో సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి మరమ్మత్తు పనులు తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,మాజీ సర్పంచ్ లు బెక్కం తిరుపతి,మండ జల రమేష్,నాయకులు చింతలపల్లి గంగారెడ్డి, కొయ్యేడి మహిపాల్ రెడ్డి, ఏలేటి రాజేందర్ రెడ్డి,తిరుపతి, సురేష్ ,లక్ష్మణ్,సాగర్ గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాలాపూర్ గణనాథుడి దర్శించుకున్న కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** ప్రసిద్ధి గాంచిన వరసిద్ధి వినాయకుడిని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, దర్శించుకున్నారు. బాలాపూర్ గణపయ్యకు ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్న కేఎల్ఆర్... తెలుగు ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యములతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు అన్నీ పేదలకు అందాలని... రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కిచ్చెన్నగారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దేపా భాస్కర్ రెడ్డి, చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు లీడర్లు తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారసులదే..!

**ఉమ్మడి కుటుంబ వ్యవస్థే వృద్ధులకు రక్షణ న్యాయ సాయం**

**న్యాయ సహాయం కోసం సేవా కేంద్రం ఏర్పాటు**

**సీనియర్ సివిల్ జడ్జ్ వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ**





**అక్షరవిజేత,రాయికల్ :** తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి వారసులే తీసుకోవాలని జగిత్యాల జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ అన్నారు. జగిత్యాల జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని నివేదిత వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధాశ్రమాల్లో వయోవృద్ధుల న్యాయ సేవా కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు.ప్రభుత్వ చట్టాలపై,వయోవృద్ధుల సంరక్షణ పథకాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.వృద్ధాశ్రమంలోని మౌలిక వసతులను పరిశీలించి సలహాలు అందించి వృద్ధుల సమస్యలను అడిగి తెలుసుకొని పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సివిల్ లా ప్రకారం నిరాశ్రయులైన మీకు ఆశ్రయం కల్పించేందుకు న్యాయ సలహాలు అందించేందుకు అనాధాశ్రమంలో వృద్ధుల న్యాయ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. వారానికి ఒకసారి లాయర్లు వృద్ధాశ్రమాన్ని సందర్శిస్తారని తమ సమస్యలు వివరిస్తే మీ తరఫున న్యాయపోరాటం చేస్తారని తెలిపారు. మీ సమస్యలకు వారధిగా అడ్వకేట్ ను కేటాయించమని సంబంధిత న్యాయవాదికి సమస్యలను తెలుపాలన్నారు.తల్లిదండ్రులను పోషించే బాధ్యత పిల్లలదే అని బాధ్యతను నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకోవడం పిల్లల యొక్క నైతిక,చట్టపరమైన బాధ్యత అని న్యాయస్థానాలు, ప్రభుత్వ అధికారులకు మీ సమస్యలను తెలుపాలన్నారు.తల్లిదండ్రులకు ఆస్తులున్నా లేకున్నా పిల్లలే వారిని పోషించాలని,ఆస్తులను పిల్లలకు రాయడం తప్పేనని పేర్కొన్నారు. తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు, అవసరమైతే జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని తెలిపారు.ఉమ్మడి కుటుంబ వ్యవస్థే వృద్ధులకు రక్షణ అని పెద్దలను వృద్ధాశ్రమాల్లో చేర్పించడం సరికాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వ వయోవృద్ధుల సంరక్షణ చట్టాలున్నాయని తల్లిదండ్రుల పేరట ఉన్న ఆస్తిని వారసులు తీసుకొని సంరక్షణలో నిర్లక్ష్యం చేస్తే స్థానిక తహసిల్దార్,ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తే సంరక్షణ ఖర్చులతో పాటు వారసుల వద్ద నుండి ఆస్తిని తిరిగి తీసుకునే హక్కు ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రెండో వ తరగతి న్యాయమూర్తులు గంప కరుణాకర్,ఏజిపి ఓం ప్రకాష్,లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ చంద్ర మోహన్,పి.సతీష్,విజయ్ కృష్ణ,ఏ పి పి బిట్ల నర్సయ్య,ప్యానల్ అడ్వకేట్ గోనె భూమేశ్వర్ పారిపెల్లి లక్ష్మీనారాయణ,పిఎల్ వి గంగరాజాం, తదితరులు పాల్గొన్నారు.

# దమ్మైగూడ మున్సిపాలిటీ పరిధిలో భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు

**అధికారాలు పట్టవా... ఆంక్షలు, నిబంధనలు ఎవరికీ.. సామాన్య ప్రజలకా...**

**ధనికులకు ఒకలెక్కా, సామాన్య జనానికి ఒకలెక్కా...**

**దమ్మాయిగూడ మున్సిపాలిటీ తీరు....**






**అక్షర విజేత,కీసర దమ్మైగూడ :** మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ లో ఒక్కో వర్గానికి ఒక్కో లెక్కా..కీసర మెయిన్ రోడ్డు లో వ్యాపార సముదాయంగా నిర్మాణాలు ఆర్థికంగా మున్సిపాలిటీ కి ఆదాయం చేకూరుతుంది. కానీ మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొట్టే విధంగా రేకుల షెడ్డు నిర్మాణం దమ్మాయిగూడ మున్సిపాలిటీకి ఆదాయనికి గండి పడుతుంది. మరియు దమ్మాయిగూడ మున్సిపాలిటీ దమ్మాయిగూడ మెయిన్ రోడ్డు కు భారీ షెడ్ల నిర్మాణలు జరుగుతున్నాయి. పలు పత్రికల్లో ఇలాంటి కథనాలు ప్రచురించినా దమ్మాయిగూడ మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్ రెడ్డి, టౌన్ ప్లాన్ విభాగం అధికారి మౌనం వహిస్తున్నారు.,ఎందుకు అని మున్సిపాలిటీ ప్రజలు వాపోతున్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో నీ బండ్లగుడ లో ఒక సామాన్య ,మధ్యతరగతి వ్యాపార సముదాయనికి ముందరా చిన్నపాటి సెడ్డూ వేస్తున్నా సమయం లో దమ్మాయిగూడ మున్సిపాలిటీ యంత్రాంగం కులదోసి, పని ఆపుచేశారు. మరియు సామాన్య,మధ్యతరగతి ప్రజల ఇంటి పన్ను చెల్లింపు లో ఆలస్యానికి నేల నేల వడ్డీ పై వడ్డీ వేస్తూ,మున్సిపాలిటీ ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారూ. అసలు అధికారాలు ఎవరికీ కోసం, ఆంక్షలు,నిబంధనలు లు ఎవరి కోసం అని ప్రశ్నిస్తున్నారు.ఆంక్షలు, నిబంధనాలు ధనికులకు ఒక రకంగా, సామాన్య మధ్యతరగతి ప్రజలకు మరొక రకంగా ఉంటాయన్నాట్టు దమ్మాయిగూడ మున్సిపాలిటీ వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు అందరికి ఒకే రకంగా నిబంధనలు ఉంటాయనీ తెలిసేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ నాయకులు సన్నాయి నొక్కులు

**మండ్ల దేవన్న నాయుడు. కాంగ్రెస్ పార్టీ నాయకులు.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** యూరియా కొరతపై మాజీ మంత్రి లు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు.. ఐదేళ్లు మంత్రిగా పనిచేసిన యూరియా ఎక్కడి నుంచి వస్తదో తెలియదా అని కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్ననాయుడు. శనివారం ఒక ప్రకటనలు పేర్కొన్నారు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న రోజులన్నీ యూరియా కొరత లేదా చెప్పండి. మీరు మంత్రిగా ఉన్న బంగారు తెలంగాణ పరిపాలనలోనే యూరియా కొరకు క్యూ లైన్ లో నిలబడి రైతు చనిపోయాడు. ఆ చనిపోయిన రైతును చూసి కూడా అహంకారంతో సినిమా టికెట్లు కొన్న ప్రేక్షకుడితో పోల్చి ఆ రైతును అవమానించావు అది గుర్తుకు తెచ్చుకోండి కేంద్రం అందించాల్సిన యూరియా తెలంగాణకు సరిపడా యూరియాను ఎందుకు అందించడం లేదో, బీజేపీని ఎందుకు నిలదీయడం లేదో చెప్పాలని బిఆర్ఎస్ నాయకులు తెలుపాలన్నారు. వనపర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో యూరియా అందుబాటులో ఉందని వనపర్తి బిఆర్ఎస్ సింగిల్ విండో అధ్యక్షుడు పెద్దగూడెంలో రెండు వందల యాభై బస్తాలు స్టాక్ ఉందని చెప్పాడు కదా. అని దేవన్న నాయుడు తెలి పారు .కేంద్రం తెలంగాణపైన కక్ష సాధింపు చర్యలుకు దిగుతుంటే బీఆర్ ఎస్ ఆనందాన్ని వ్యక్తం చేస్తుందన్నారు. ఇప్పటివరకు కేంద్రంపైన నోరు విప్ప డం లేదన్నారు సీఎం రేవంత్‌రెడ్డి గత నెల రోజులుగా కేంద్రాన్ని యూరియా సరిపడే యూరియా ఇవ్వాలని లేఖలు రాయడం జరిగింది రైతులు రైతులు ఆందోళన చెందవద్దని రైతులకు సరిపడా యూరియా సమకోస్తుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు

# తల్లిదండ్రులకు అపురూప గౌరవం..!

**పాదపూజ, తులాభారం చేసిన సంతానం**

**సంస్కృతికి గౌరవం తెచ్చిన ఆకుల కుటుంబం**

**శభాశీస్సులు తెలిపిన శ్రేయోభిలాషులు, బంధువులు**





**అక్షర విజేత, తాండూరు :** తల్లిదండ్రులను మించిన దైవం లేదని చాటి చెప్పారు ఆకుల కుటుంబ సభ్యులు. తాండూరు పట్టణానికి చెందిన ఆకుల సుదర్శన్ సులోచన దంపతులకు అపురూప గౌరవం దక్కింది. జన్మనిచ్చిన తల్లిదండ్రులైన సుదర్శన్ సులోచన కు వారి సంతానం పాదపూజ, తులాభారం నిర్వహించి సంస్కృతిని చాటుకున్నారు. కార్యక్రమానికి హాజరైన ఆకుల కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు బంధువులు వారి ఔనత్యానికి శుభాశీస్సులు అందించారు. తాండూరు పట్టణం సాయిపూర్ ప్రాంతానికి చెందిన మాజీ వీఆర్వో ఆకుల సుదర్శన్ ఆయన సతీమణి ఆకుల సులోచన కు ముగ్గురు సంతానం. వీరిలో కొడుకు శ్రీకాంత్- మౌనిక, పెద్ద కూతురు శ్రీవాణి - రాజేందర్,చిన్న కూతురు శ్రీలత -బాల మణికంఠలు ఉన్నారు. అయితే శనివారం ఆకుల సుదర్శన్ కు తాండూరు పట్టణం లోని శ్రీ కన్వెన్షన్ హాల్లో దంపతులు సుదర్శన్ సులోచనకు వారి సంతానం కుటుంబ సమేతంగా తల్లిదండ్రులకు వైభవంగా పాదపూజ. తులాభారం నిర్వహించారు. తల్లిదండ్రులను మించిన దైవం లేదని చాటి చెబుతున్న ధర్మశాస్త్రం మేరకు వారు తల్లిదండ్రులకు పూజలు, తులాభారం నిర్వహించడంతో సంస్కృతిపై గౌరవాన్ని పెంచింది. దీంతో కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరు ఆశీస్సులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉపాధ్యాయుడు సమాజ నిర్మాతు





**అక్షర విజేత ఖమ్మం :** ఉపాధ్యాయుడు సమాజ నిర్మాత అని మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ అన్నారు శనివారం ఆ పాఠశాలలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పంజాల ఐలయ్య ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. కృషి పట్టుదలతో విద్యాబోధన చేసిన వారికి ఎల్లవేళలా గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. అంకితభావం క్రమశిక్షణతో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు తమ వృత్తిలో రాణిస్తారని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఐలయ్య దంపతులను ఘనంగా సత్కరించి సన్మాన పత్రాన్ని మెమో అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి శ్రీదేవి బి శ్రీనివాస్ డివిఎన్ రెడ్డి, బి కిట్టు కూద్దూస్ లక్ష్మణరావు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి వినాయక మండపాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం బోయినపల్లి లో రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థించారు. మండపంలో జరుగుతున్న అలంకరణలు, భక్తుల సౌకర్యాలు పరిశీలించి యువసేన నిర్వహణను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాణా ప్రతాప్ యువసేన సభ్యులు, కంటోన్మెంట్ బోర్డ్ మాజీ సభ్యుడు జంపన ప్రతాప్, స్థానిక ప్రజలు భారీగా పాల్గొని గణనాధుని ఆశీస్సులు పొందారు.

# ముఖ్యమంత్రి పిఎ తండ్రి రామచంద్రారెడ్డి దశదినకర్మలో కొత్త కుర్మ శివకుమార్





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పర్సనల్ పిఎ జైపాల్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి ఇటీవల స్వర్గస్తులైనరు. శనివారం అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునూతల మండలం తిరుమలపూర్ గ్రామంలో వారి తండ్రి దశదినకర్మలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్త కురుమ శివకుమార్ లు పాల్గొనడం జరిగింది.

# లయన్స్ క్లబ్ నేత్రదాన కంటి పరీక్షలు

**మీలా వంశీ**







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పట్టణంలో 60 ఫీట్ రోడ్డు ఎల్ఐసి ఆఫీస్ త్రివేణి స్కూల్ నందు ఏర్పాటు చేసినందుకు 33 వ వార్డు ప్రజలందరూ కూడా ఈ ఉచిత క్యాంపు దగ్గరకు వచ్చి కంటి సమస్యల మీద పరీక్షలు చేయించుకొని డాక్టర్ స్వాతి రాచకొండ కమలాకర్ సంతోష్ ప్రిన్సిపల్ బి హరి మీలా వంశీ సూచనల మేరకు కొంతమందికి డ్రాప్స్ ఇవ్వడం కొంతమందికి గ్లాసెస్ ఇవ్వడం కొంతమందికి ఆఫీసు అని చెప్పడం ఆప్షన్స్ అని చెప్పడం ఆపరేషన్ అని చెప్పడం జరుగుతుంది మూడు గంటల వరకు ఈ క్యాంపు ఉంటాది అవసరం ఉన్నవారు ఈ క్యాంపుని సద్వినం చేసుకోవాలని కోరుకోవడం

# కళ్యాణ మండప నిర్మాణానికి ఎంపీ నిధులు విడుదల



**అక్షర,విజేత రాయికల్:** రాయికల్ మండలంరామాజీపేట గ్రామంలోనిశ్రీ రామాలయ గుడి కళ్యాణ మండప నిర్మాణానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ 3లక్షల రూపాయల నిధుల విడుదల చేశారు. ఆలయ చైర్మన్ కోల రాజుకి ప్రొసిడింగ్ కాపీని బిజెపి మండల అధ్యక్షుడు ఆకుల మహేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు అనుపురం సత్యం గౌడ్, బెజ్జంకి మోహన్, మాజీ ఉపసర్పంచ్ లు ఆర్మూరి నరేందర్, హరీష్ రావు, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని నరేందర్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు వట్టిమల్ల శ్రీనివాస్ ఆలయ కమిటీ మెంబర్లు ఐలేని గంగారెడ్డి, గుజ్జుల మోహన్ రెడ్డి,కోల శంకర్, శేఖర్ రెడ్డి, భీమ రెడ్డి, నాయకులు పెళ్ళికొండ రవి, గంగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు

## భాషితలో స్వాగతోత్సవ సంబరాలు

కెరీర్ టర్నింగ్ పాయింట్ ఇంటర్ విద్య

ప్రత్యేక శ్రద్ధతో చదివితే ఉజ్వల భవిష్యత్తు

పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగులయ్య

ఘనంగా భాషిత జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ మొగులయ్య

ఆటపాటలతో అలరించిన విద్యార్థిని విద్యార్థులు







**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్, కెరీర్ టర్నింగ్ పాయింట్ గా ఇంటర్మీడియట్ విద్య కీలకమైన దశ అని, ఈ దశలో విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో చదివితే ఉన్నతమైన ఉజ్వల భవిష్యత్తును కైవసం చేసుకోవడం జరుగుతుందని పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగులయ్య తెలిపారు. శనివారం ఐడిపిఎల్ క్రాజ్ రోడ్ కు చెందిన భాషిత జూనియర్ కళాశాలలో స్వాగతోత్సవం(ఫ్రెషర్స్ డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ కిన్నెర మొగులయ్య హాజరై ప్రసంగించారు. ఇంటర్ స్థాయిలో అత్యధిక శ్రద్ధ, కఠిన శ్రమతో మంచి ర్యాంకులు సాధించాలని, ఐఐటి, నీట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బీమ్లా నాయక్ పాట పాడి విద్యార్థులను ఆహుతులను సంతోషపరిచారు. ఈ వేడుకకు ప్రత్యేక అతిథులుగా జబర్దస్త్ ఫేమ్ ఆనంద్, అప్పారావు పాల్గొని హాస్యభరిత నాటికలతో అలరించారు. విద్యార్థిని విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక ఆటపాటలతో అలరించారు. నూతన విద్యార్థులకు సీనియర్లు ఆహ్వానం పలుకుతూ ఉపన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో భాషిత జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ డి సత్యనారాయణ, డైరెక్టర్ టి హేమలత, కరస్పాండెంట్ టి శైలజ, యాజమాన్య సభ్యులు టి శ్రీవిద్య , టి క్రిష్ణ పాల్గొని సహాయ సహకారాలు అందించిన కళాశాల సిబ్బంది,తల్లిదండ్రులకు యాజమాన్యం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు ప్రకారమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో వేగం పెంచాలి.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంటనే నిర్మాణం ప్రారంభించాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారమే లబ్ధి దారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శనివారం వెంకటాపూర్ మండలంలోని, లక్ష్మీదేవిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారమే నిర్మించు కుంటేనే 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంకు అర్హులు అవుతారని తెలిపారు. నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరి అయి నిర్మాణ పనులు ప్రారంభించనీ లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ వెంటనే నిర్మాణం ప్రారంభించాలనీ సూచించారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రోత్స హించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో జిల్లాను అగ్ర గామిగా ఉంచాలని కోరారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు తెలియ జేయా లన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం అడవి రంగ పూర్ ఎర్రకుంట చెరువు మత్తడి క్రింద నున్న రోడ్డు కాజువే భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహానికి తెగి పోయి నందున తాత్కాలిక మరమ్మతు లను కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, డి ఈ రవీందర్ రెడ్డి, ఎంపి డి ఓ రాజు, పంచాయితి కార్యదర్శులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు

గ్యారెంటీ అమలు ఏదీ.

బిజెపి పార్టీ చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య .



**అక్షర విజేత,చిన్నంబావి :** చిన్నంబావి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ అమలు ఏదీ అని ప్రశ్నించి బిజెపి పార్టీ చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో మండల యం ఆర్ ఓ కి వినతి పత్రం ఇచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి కూడా పూర్తి కాకపోవడంతో ప్రజలలో అసంపూర్తిని ఏర్పరిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచిన హామీలు రైతు భరోసా, బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, ఉర్దప్యా పింఛన్లు ఏవీ కూడా అమలుచేయకుండా ప్రభుత్వాని అమలుచేశారు. ఇపుడు వస్తున్న ఎన్నికల కోసం ఇందిరమ్మ ఇళ్ల ను ముందుకు వేసుకొని గెలుపొందళాన్ని అనుకున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న మల్లయ్య, జగ్గర్ శ్రీ రెడ్డి, గూడెం వెంకటరెడ్డి, దయపు శివ,ఉగ్ర నరసింహ,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## దమ్మైగూడ సాయి సిద్ధార్థ హై స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ సత్య కల్లూరి మరియు విద్యార్థులు తల్లిదండ్రులు..





**అక్షర విజేత,కీసర దమ్మైగూడ :** మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మైగూడ మున్సిపాలిటీ పరిధిలోని సాయి సిద్ధార్థ కాలనీలో గల సాయి సిద్ధార్థ హైస్కూల్ లో ఈరోజు అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ సత్య కల్లూరి మరియు స్కూల్ ఉపాధ్యాయులు స్టాఫ్ మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు కాలనీవాసులు అందరు కలిసి గణనాధుని సేవలో నిమగ్నమై ప్రసాదం స్వీకరించి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్కూల్ ప్రిన్సిపాల్ సత్య కల్లూరి మాట్లాడుతూ ఈ కార్యక్రమం అనేది మత సాంద్రస్యానికి పాఠశాలలో గల వాతావరణానికి అందరూ అలవాటు పడతారని ఇప్పటివరకు సమీపంలోని ఏ హై స్కూల్ లో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయలేదు. మరియు పాఠశాలలోని విద్యార్థులకు మంచి విద్యను అందించడమే కాకుండా మంచి ఆటపాటలు మంచి వాతావరణం నెలకొల్పులమే మా లక్ష్యమని ఇటీవల జరిగిన ఎస్ఎస్సి రిజల్ట్ లో కూడా స్కూల్ మంచి ఫలితాలు తీసుకొచ్చిందని ఇలాంటి వాతావరణ సృష్టిస్తున్న గాని పిల్లలకు భయం పోయి మంచి చదువు పొందుతారు. ప్రతి సంవత్సరం పిల్లలకు మంచి విజ్ఞానాన్ని అందించి మంచి చదువు చెప్పి రిజల్ట్ పెంచడమే మన లక్ష్యమని దీనికి తల్లి అంటే సహకారం కూడా చాలా అవసరమని వారి సహకారం ఉంటే ఇంకా మంచి ఫలితాలు తేనీకి మాకు ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు.

## వరుస లాభాలకు బ్రేక్.. భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. ఇటీవల వరుసగా ఏడు సెషన్లలో లాభాల్లో కొనసాగిన మార్కెట్లు గురువారం భారీగా పతనమయ్యాయి. యూఎస్ టారిఫ్ విధానాల్లో స్పష్టత లేకపోవడం.. చమురు ధరల పెరుగుదల.. ఇటీవల మార్కెట్‌లో ర్యాలీ కొనసాగుతుండడంతో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ ఉదయం ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికి సెన్సెక్స్ 78,167.87 గరిష్ఠానికి చేరుకుంది. ప్రారంభంలోనే 150.68 పాయింట్లు లాభపడింది. ఆ తర్వాత సెన్సెక్స్ అమ్మకాలతో ఒత్తిడికి గురైంది. దాంతో ఒక దశలో 822.97 పాయింట్లు పతనమైంది. ఇంట్రాడేలో 78,167.87 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 77,194.22 పాయింట్ల కనిష్ఠాన్ని తాకింది. చివరకు 728.69 పాయింట్లు తగ్గి.. 77,288.50 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 181.80 పాయింట్లు పతనమై.. 23,486.85కి చేరింది. నిఫ్టీలో ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్, హీరో మోటోకార్ప్, భారతీ ఎయిర్‌టెల్, గ్రాసిమ్, ఎంఅండ్‌ఎం, టైటాన్ కంపెనీ, బ్రిటానియా లాభపడ్డాయి. ఎన్టీపీసీ, టెక్ మహీంద్రా, సిప్లా, బజాజ్ ఫైనాన్స్, బీపీసీఎల్, యాక్సిస్ బ్యాంక్, అపోలో హాస్పిటల్, ఇన్ఫోసిస్, విప్రో నష్టపోయాయి. యూఎస్ వాణిజ్య విధానంపై అనిశ్చిత మధ్య పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల కొన్ని దేశాలకు టారిఫ్ నుంచి మినహాయింపులు ఉంటాయని ప్రకటించారు. అయితే, ఈ విషయంలో స్పష్టత కొరవడింది. ఈ అస్పష్టత కారణంగా భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను అస్థిరపరించింది. గతవారంలో దలాల్ స్ట్రీల్‌లో ర్యాలీ కొనసాగింది. ఈ క్రమంలో గురువారం పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్ ఒత్తిడికి గురైంది. ఫలితంగా సూచీలు పతనమయ్యాయి. మరో వైపు డాలర్ మారకంతో పోలిస్తే రూపాయి 6 పైసలు తగ్గి 85.78కి చేరింది. దీనికి తోడు వెనిజులా నుంచి చమురు, గ్యాస్ దిగుమతి చేసుకునే దేశాలపై సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో చమురు ధరలు బుధవారం భారీగా పెరిగాయి. భారత్ ముడి చమురును దిగుమతి చేసుకుంటున్న విషయం తెలిసిందే. ముడి చమురు ధరలు పెరిగే అవకాశం ఉండడంతో భారత స్టాక్స్‌పై ప్రత్యక్షంగా ప్రభావం పడే అవకాశం ఉన్నది.

## బీజేపీ అనాలోచిత నిర్ణయాలు 1948 నాటి కంటే దిగజారిన భారతీయ ఎగుమతులు










అచ్చేదిన్ తీసుకొస్తామంటూ పదకొండేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. తన అనాలోచిత నిర్ణయాలతో అన్ని రంగాలనూ అస్తవ్యస్తం చేసింది. రూపాయి పతనం కనిష్ఠ స్థాయికి చేరుకోగా, ఇప్పుడు ఎగుమతుల్లోనూ దేశం అట్టడుగునకు దిగజారింది. స్వాతంత్ర్య కాలం నాటికి అంతర్జాతీయ ఎగుమతుల్లో దేశ వాటా 2.2 శాతంగా ఉండగా, ప్రస్తుతం అంతకన్నా తక్కువ 1.6 శాతం నమోదైంది. ఏడున్నర దశాబ్దాల కిందటితో పోల్చిచూస్తే దేశీయ ఎగుమతులు దారుణంగా పతనమవడం గమనార్హం. మరి, 'మేకిన్ ఇండియా ' ఆడంబరం ఏమైనట్టు? 'విశ్వగురు భారత్' ఎందుకిట్ల మారినట్టు? (స్పెషల్ టాస్క్ బ్యూరో) హైదరాబాద్, మార్చి 25 (నమస్తే తెలంగాణ ) : ఎగుమతులు ఎక్కువగా ఉన్న దేశం ఆర్థికంగా పుష్టిగా ఉంటుందంటారు ఆర్థిక నిపుణులు. ఎగుమతుల విలువ పెరిగితే.. అంతర్జాతీయంగా ఆ దేశానికి పరపతి పెరుగుతుంది. దౌత్య సంబంధాలు బలపడటంతో పాటు విదేశీ కరెన్సీ నిల్వలు పెరుగుతాయి. దేశీయంగా కంపెనీల సంఖ్య పెరిగి ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయి. అయితే, ప్రధాని నరేంద్రమోదీ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి అంతర్జాతీయంగా వివిధ అంశాల్లో దేశ పరపతి పడిపోతూనే ఉన్నది. కేంద్రంలోని బీజేపీ సర్కారు అనాలోచిత నిర్ణయాలతో తాజాగా దేశీయ ఎగుమతుల విలువ చరిత్రలో చూడనటు వంటి స్థాయికి దిగజారింది.

ఎగుమతుల్లో క్షీణత 10.9 శాతం

కీలక రంగాల్లో ఎగుమతులు అంతకంతకూ పడిపోతున్నాయి. పెట్రోలియం, నేత వస్త్రాలు-దుస్తులు, సముద్ర ఉత్పత్తులు, ప్లాస్టిక్స్, రత్నాలు-ఆభరణాలు వంటి కార్మిక శక్తి అధికంగా ఉన్న రంగాలు తీవ్ర నైరాశ్యంలోకి కూరుకుపోయాయి. గత ఫిబ్రవరిలో ఆయా దేశాలకు భారత్ నుంచి జరిగిన ఎగుమతుల విలువ 36.9 బిలియన్ డాలర్లకు పడిపోయింది. నిరుడు ఇదే నెలతో పోలిస్తే ఎగుమతుల్లో క్షీణత 10.9 శాతంగా రికార్డయ్యింది. ఏడాది వ్యవధిలో దేశీయ వస్తు ఎగుమతుల విలువ 4.5 బిలియన్ డాలర్ల మేర క్షీణించినట్టు తెలుస్తోంది. 1948లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 2.2%గా నమోదవ్వగా.. 2025లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 1.6%గానే రికార్డయ్యింది. అంటే స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో దేశీయ ఎగుమతులతో పోలిస్తే.. బీజేపీ ప్రభుత్వ హయాంలో వస్తు ఎగుమతుల వాటా మరింతగా పతనమైంది.

### మేకిన్ ఇండియా.. జోకిన్ ఇండియా

దేశీయ కంపెనీలను, ఉత్పత్తులను ప్రోత్సహించడానికి తద్వారా ఎగుమతులను పెంచడానికంటూ 2014 సెప్టెంబర్ 25న 'మేకిన్ ఇండియా' పేరిట బీజేపీ సర్కారు ఓ ఆర్భాటపు కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. తయారీ రంగంలో ఏటా 12-14 శాతం వృద్ధిరేటును నమోదు చేస్తామని, 2022 నాటికి జీడీపీలో తయారీ రంగం వాటాను 25 శాతానికి పెంచి 10 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఊదరగొట్టింది. అయితే, పదేండ్ల అనంతరం 'మేకిన్ ఇండియా' 'జోకిన్ ఇండియా'గా మారినట్టు గణాంకాలను బట్టి అర్థమవుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 35,567 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) మూతబడినట్టు ఇటీవల ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్రం పార్లమెంట్ వేదికగా సమాధానమిచ్చింది. 2019 జూలై నాటికి దేశవ్యాప్తంగా 6.8 లక్షల కంపెనీలు మూతబడ్డట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆ ఏడాది పేర్కొనడం తెలిసిందే. దీన్ని బట్టి రోజుకు సగటున దేశవ్యాప్తంగా 300 కంపెనీలు మూతబడుతున్నట్టు కార్మిక హక్కుల కార్యకర్తలు చెప్తున్నారు. మొత్తంగా మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన మేకిన్ ఇండియా అట్టర్‌ఫ్లాప్‌గా మారిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### ఎగుమతుల వాటా ఇలా..

1947-48లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 2.2 శాతం

2024-25లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 1.6 శాతం

దేశీయ వస్తు ఎగుమతుల విలువ

2024 ఫిబ్రవరిలో 41.4 బిలియన్ డాలర్లు

2025 ఫిబ్రవరిలో 36.9 బిలియన్ డాలర్లు

ఏడాది వ్యవధిలో పతనం 4.5 బిలియన్ డాలర్లు

ఎగుమతులు పెరిగితే లాభమేంటి?

దేశ పరపతి పెరుగుతుంది.

అంతర్జాతీయంగా ప్రాతినిధ్యం దక్కుతుంది.

విదేశీ కరెన్సీ నిల్వలు పెరుగుతాయి.

దేశీయంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

దౌత్య సంబంధాలు బలపడతాయి.

చిన్న దేశాలే బెటర్

నేత వస్త్రాలకు సంబంధించి బంగ్లాదేశ్, వియత్నాం వంటి చిన్న దేశాలు ఎగుమతుల్లో ఏటా 6 శాతానికి పైగా వృద్ధి నమోదు చేస్తుంటే, మన దగ్గర వృద్ధిరేటు ఒక్క శాతం కూడా ఉండట్లేదు. వస్త్ర పరిశ్రమకు కేంద్రం ఆశించిన స్థాయిలో ప్రోత్సాహకాలు ఇవ్వట్లేదని వ్యాపారులు చెప్తున్నారు.

### ఒక్క శాతమూ దాటట్లేదు

పాదరక్షల రంగంలో ప్రపంచ వాణిజ్య విస్తరణ 5 శాతం దాకా ఉన్నది. అయితే, భారత్‌లో ఇది ఒక్క శాతం కూడా మించట్లేదు.

ఆర్థిక వ్యవస్థకు నష్టమే

కార్మిక శక్తి ఎక్కువగా ఉన్న రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించకపోతే, నిరుద్యోగం మరింతగా పెచ్చరిల్లవచ్చు. అదే జరిగితే, ఆర్థిక వ్యవస్థే అల్లకల్లోలమయ్యే ప్రమాదం ఉంది.

## కరెంటును స్టోర్ చేసుకుని క్యాష్ చేసుకోవచ్చు మార్కెట్లోకి కొత్త ప్రొడక్ట్.. ధర ఎంతంటే?




ఎలక్ట్రిక్ టూవీలర్స్ తయారీ సంస్థ ప్యూర్ సరికొత్త రంగంలోకి అడుగుపెట్టింది. ఇళ్లలో, వాణిజ్య ప్రదేశాలలో, గ్రిడ్ స్థాయిలో ఉపయోగించే ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్స్ 'ప్యూర్-పవర్' పేరుతో మార్కెట్‌లోకి తెచ్చింది. ఈ ఉత్పత్తులు విద్యుత్తును నిల్వ చేసి అవసరానికి తగినట్లు వాడుకోడానికి వీలు కల్పిస్తాయి. సాధారణ యూపీఎస్‌లలో ఉండే లెడ్ ఆక్సైడ్ బ్యాటరీలకు బదులుగా అత్యాధునిక లిథియం-అయాన్ బ్యాటరీలను ఉపయోగిస్తాయి. సౌర విద్యుత్తు వంటి సంప్రదాయేతర ఇంధన వనరుల నుంచి వచ్చే విద్యుత్తును అదనపు పరికరాలు లేకుండా నిల్వ చేయగలవు. ఉదాహరణకు, ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 'ప్యూర్-పవర్: హెూం'ను వాడితే, ఇంటికి కావలసిన విద్యుత్తును ఉత్పత్తి చేసుకోవడమే కాకుండా మిగిలిన విద్యుత్తును ప్రభుత్వానికి అమ్మవచ్చు. నీతీ ఆయోగ్ సభ్యుడు, డీఆర్‌డీవో మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వి.కె.సారస్వత్ మంగళవారం హైదరాబాద్‌లోని నోవోటెల్‌లో ఈ ఉత్పత్తులను లాంఛనంగా ప్రారంభించారు. ప్యూర్ సంస్థ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నిశాంత్ దొంగరి మాట్లాడుతూ, "దేశమంతటా రానున్న 18 నెలల్లో 300 మంది డీలర్ల ద్వారా 'ప్యూర్-పవర్' ఉత్పత్తులను మార్కెట్ చేయనున్నాము" అని తెలిపారు. ఈ ఉత్పత్తులు యూపీఎస్‌లతో పోలిస్తే ఎన్నో విధాలుగా ప్రత్యేకమైనవని, నానో పీసీఎం మెటీరియల్ ద్వారా భద్రతను పెంచామని చెప్పారు. ప్రస్తుతం రెండు రకాలను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నామని, గ్రిడ్ స్థాయిలో విద్యుత్తును నిల్వ చేసే 'ప్యూర్-పవర్: గ్రిడ్'ను వచ్చే ఏడాది లాంచ్ చేస్తామన్నారు. ఇళ్లలో, అపార్ట్‌మెంట్లలో వాడేందుకు 'ప్యూర్-పవర్: హెూం' 3 కిలోవోల్ట్ ఆంపియర్ (కేవీఏ), 5 కేవీఏ, 15 కేవీఏ సామర్థ్యాల్లో లభిస్తుందని, ధర రూ.74,999 నుంచి ప్రారంభమవుతుందని వివరించారు. దుకాణాలు, కార్యాలయాలు, టెలికాం టవర్స్ కోసం 25 కేవీఏ నుంచి 100 కేవీఏ సామర్థ్యం గల 'ప్యూర్-పవర్ కమర్షియల్'ను అందుబాటులోకి తెస్తున్నామని నిశాంత్ చెప్పారు. ఈ ఉత్పత్తులు డీజిల్ జనరేటర్ల అవసరాన్ని తగ్గిస్తాయని తెలిపారు. గ్రిడ్ స్థాయిలో విద్యుత్తును నిల్వ చేసే మూడో ఉత్పత్తి 'ప్యూర్-పవర్: గ్రిడ్' 20 అడుగుల పొడవైన కంటెయినర్‌లో ఇమడగలదని, దీనిలో నాలుగు మెగావాట్ల విద్యుత్తును నిల్వ చేయవచ్చని వివరించారు. సోలార్ పార్కుల్లో దీనిని ఏర్పాటు చేస్తే, విద్యుత్తు డిమాండ్ తక్కువగా ఉన్న సమయంలో ఉత్పత్తి చేసిన విద్యుత్తును ఎక్కువ డిమాండ్ ఉన్న సమయంలో సరఫరా చేయడానికి వీలవుతుందన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి ఈ ఉత్పత్తులను బుక్ చేసుకోవచ్చని, నెలాఖరు నుంచి డెలివరీ మొదలవుతుందని తెలిపారు.

### దేశ అభివృద్ధికి కీలకం

2070 నాటికి కర్బన్ ఉద్గారాలను సున్నాస్థాయికి తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాల్లో విద్యుత్తు వాహనాలతోపాటు 'ప్యూర్-పవర్' లాంటి ఉత్పత్తులు ఎంతగానో ఉపయోగపడతాయని నీతీ ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ స్పష్టం చేశారు. 2030 నాటికి వాహనాల్లో 40 శాతం విద్యుత్తుతో నడిచేలా చేయాలని ప్రభుత్వం తీర్మానించిందని, కోటి ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని సంకల్పించిందని వివరించారు. అయితే, ప్రస్తుతం దేశంలో విద్యుత్తు వాహనాల సంఖ్య ఇరవై లక్షలకు మించడం లేదని తెలిపారు. విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ కోసం గ్రిడ్‌ను వాడితే గ్రిడ్‌పై అధిక భారం పడుతుందని, ఈ సమస్యను పరిష్కరించడానికి 'ప్యూర్-పవర్' లాంటి ఉత్పత్తులకు ప్రాధాన్యత ఏర్పడుతోందని అన్నారు. బ్యాటరీల ధరలను తగ్గించేందుకు, మరింత సమర్థవంతమైన వాటిని తయారు చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఫలిస్తే మరింత ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్యూర్ సంస్థ సహ వ్యవస్థాపకుడు రోహిత్ వడేరా తదితరులు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com